A-000390

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Temporary Speaker | : | Sri P. Ranga Reddy |
| Assistant Secretaries | : | 1. Sri P. Satyanarayana Sastry |
| | : | 2. Sri P.V.K.L.N.V. Raghavasarma |
| | : | 3. Sri K.V.N. Appa Rao |
| | : | 4. Sri V.V. Subrahmanyam |
| | : | 5. Sri V.V. Bhaskara Rao |
| | : | 6. Sri S. Suryanarayana Murty |
| Chief Reporter | : | Smt. M.V.S. Jayalakshmi |

*****

Vol. I

Book No. 2

12th March, 1985,

Tuesday,

21 Phalgun, 1906 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | CONTENTS | PAGES |
|---|---|---|
| 1. | Election of Speaker. | 61 |
| 2. | Announcement : Re : Nomination of Members on Business Advisory Committee. | 89 |
| 3. | Oath or Affirmation. | 90 |
| 4. | Election of Deputy Speaker. | 90 |
| 5. | Condolence Motions : | |
| | Re : Demise of Smt. Indira Gandhi, the then Prime Minister of India. | 104 |
| | Re : Demise of Mr. Konstantin Chernenko, President of U. S. S. R. | 126 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF A. P.
AT JYOTHI PRINTERS, KANDUKUR - 523 105
1987.

## ANDHRA PRADESH LECISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker | : | Sri G Narayana Rao. |
| Deputy Speaker | : | Sri A. V. Suryanarayana Raju. |
| Secretary | : | Sri E. Sadasiva Reddy. |
| Deputy Secretaries | : | Sri C. Venkatesan. |
| | : | Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries | : | 1. Sri P. Satyanarayana Sastry. |
| | | 2. Sri P.V.K.L.N.V. Raghavasarma |
| | | 3. Sri K. V. N. Appa Rao. |
| | | 4. Sri V. V. Subrahmanyam. |
| | | 5. Sri V. V. Bhaskara Rao |
| | | 6. Sri S. Suryanarayana Murthy. |
| Chief Reporter | : | Smt M. V. S. Jayalakshmi |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES OFFICIAL REPORT

Second Day of the First Session of the Eighth
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday The 12th March, 1985

The House met at Nine of the Clock

(Temporary Speaker (Sri P. Ranga Reddy) in the Chair)

తాత్కాలిక సభాపతి :-

ఆంధ్రప్రదేశ్ విధాన సభ కార్య విధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ఏడవ నియమమును అనుసరించి సభాపతి పదవికి యథావిధిగా నేడు నిర్దేశము చేయబడిన సభ్యుల పేర్లను ప్రతిపాదకుల పేర్లను ముందుగా సభకు నేను చదివి వినిపించవలసియున్నది.

| క్రమ సంఖ్య | అభ్యర్థి పేరు | ప్రతిపాదకుని పేరు |
|---|---|---|
| 1. | శ్రీ జి. నారాయణరావు | శ్రీ పి. మహేంద్రనాథ్ |
| 2. | శ్రీ జి. నారాయణరావు | శ్రీ ఎన్. రాఘవరెడ్డి |
| 3. | శ్రీ జి. నారాయణరావు | శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు |
| 4. | శ్రీ జి. నారాయణరావు | శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు |
| 5. | శ్రీ జి. నారాయణరావు | శ్రీ ఎన్. నరసింహారెడ్డి |

యథావిధిగా నామ నిర్దేశము చేయబడిన అభ్యర్థి శ్రీ జి. నారాయణరావుగారు ఒక్కరే అయినందున సభాపతి పదవికి శ్రీ జి. నారాయణరావుగారు యథావిధిగా ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను. ఈ సభా కార్యకలాపాలను నిర్వహించడంలో హృదయపూర్వక సహకారాన్ని అందించినందుకు మీకు నా కృతజ్ఞతలు, ఇక మీదట మీరు జరిపే చర్చలు జయప్రదం కావలెనని కోరుచున్నాను. శ్రీ జి. నారాయణరావుగారికి నా హృదయపూర్వక అభినందనలు అందచేయుచూ సభాపతి స్థానాన్ని అలంకరించవలసిందిగా వారిని కోరుచున్నాను.

* An astarik before the Name indicates Conformation by the Member.

(Sri N. T. Ramarao, Sri M. Baga Reddy, Sri Ch. Rajeswara Rao Sri N. Raghava Reddy and Ch. Vidyasagara Rao led the newly elected Speaker Sri G. Narayana Rao to the Chair)

(Sri G. Narayana Rao occupied the chair)

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :- అధ్యక్షా, ఈ విధానసభకు అధ్యక్షులుగా నేడు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయి, గౌరవ సభ్యులందరి అభిమానముతో, ఆదరణతో, వాత్సల్యంతో ఈ పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు నా హృదయపూర్వక అభినందనలు అందచేస్తున్నాను. ఈ పదవికి మీరు ఎంతయినా అర్హులని నా విశ్వాసం. నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో మీరు ప్రముఖ పాత్ర వహించి, సంస్థాన విమోచన ఉద్యమంలో పాల్గొని ప్రజా ప్రతినిధులుగా మంచి పేరు గడించినారు. మీరు ప్రతిభావంతులైన న్యాయవాదులు. న్యాయంకోసం, ధర్మంకోసం అహర్నిశలూ కృషిచేస్తూ పేద ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, వారికి సేవ చేయడంలో మీరు చూపిన శ్రద్ధాసక్తులు అందరకూ తెలిసినవే. అటువంటి అర్హతలు వున్న వ్యక్తి అధ్యక్ష పదవిని అలంకరించడం సబబుగా వుంటుందని అనుకుంటున్నాను. తాము ఆ గౌరవస్థానంలో వుండి అందరకూ, అన్ని పక్షాల వారికీ సరైన న్యాయం, ధర్మం అందచేస్తూ ఆ స్థానానికి వున్న గౌరవాన్ని సంతరిస్తారని, ఈ శాసనసభను నిర్వహించడంలో, తమ బాధ్యతలను నెరవేర్చడంలో ఆదర్శవంతంగా ప్రవర్తించి అందరి మన్ననలను పొందగలరని ఆకాంక్షిస్తున్నాను ఈ పదవీ బాధ్యతను స్వీకరిస్తున్న తరుణంలో తమను అభినందిస్తూ ప్రభుత్వపరంగా తమకు అవసరమైన సహకారాన్ని నేను అందివ్వగలనని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇదే సమయంలో ప్రొటెమ్ స్పీకర్‌గా ఆ గౌరవస్థానంలో వున్న. ఆదర్శవంతంగా, సమర్థవంతంగా ఇక్కడ సభా కార్యక్రమాలను నిర్వహించిన గౌరవనీయులైన పిడతల రంగారెడ్డిగారిని కూడా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. సభా గౌరవాన్ని కాపాడటంలో, క్రమశిక్షణను పాటించడంలో వారు ఆదర్శవంతంగా నిర్వహించిన తీరు తెన్నులను ప్రశంసిస్తూ వారిని మరొకసారి అభినందిస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :- అధ్యక్షా, తాము సభాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మా పార్టీ తరఫున నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. మీరు చాలామంది గౌరవసభ్యులకు చిరపరిచితులు. శాసనసభకు కొత్త అయినప్పటికీ గత పదిహేను సంవత్సరాలుగా రాజకీయాలలో చురుకుగా పాల్గొంటున్న వ్యక్తులు. మీకు జ్యుడిషియరి నాలెడ్జి వున్నందువల్ల ఇక్కడ జరిగే ప్రొసీజర్‌లో ఇబ్బంది ఏమీ వుండదు. ఈ రోజు మీరు పూర్తిగా స్వతంత్రులు. మీకు ఏ పార్టీతోనూ సంబంధం లేదు యు ఆర్ ఎబౌ పార్టీ. యు ఆర్ జస్ట్ లైక్ హైకోర్టు జడ్జ్. మీరు

అన్ని పార్టీలకు, ముఖ్యంగా అపోజిషన్ పార్టీకి సంపూర్ణమైన న్యాయం కలుగచేస్తారని ఆశిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పటి నుండి పదవిని అలంకరించిన కాశీనాధరావు వైద్య, అయ్యదేవర కాళేశ్వరరావుగారు, బి. వి. సుబ్బారెడ్డిగారు, పిడతల రంగారెడ్డిగారు ఈ స్థానం ప్రతిష్టను పెంచారు. తమ హయాములో ఈ పదవి ప్రతిష్ట మరింత పెరగ గలదని ఆశిస్తున్నాను. ముఖ్యంగా ఈ పదవి నలంకరించిన వారికి రావలసినది పేషెన్స్ స్పీకర్ నెవర్ స్పీక్స్ అన్నమాట కూడా వుంది. తమకు వున్న ఓపికతో మీరు ఈ సభా కార్యక్రమాల నిర్వహణలో పూర్తిగా సక్సెస్ అవుతారని నమ్మకం నాకుంది. నేను 26 సంవత్సరాలు ఆవైపు కూర్చున్నాను. ఇంతకుముందు ఆ స్థానాన్ని అలంకరించిన అయ్యదేవర కాళేశ్వరరావుగారు. బి.వి. సుబ్బారెడ్డిగారు. పిడతల రంగారెడ్డిగారు ఎప్పుడూ అపోజిషన్‌వైపే చూస్తూ వుండేవారు. వారికి న్యాయం కలుగచేస్తూవుండేవారు. వారి బాధలూ, ఇబ్బందులు తీరుస్తూ వుండేవారు. అలాగే మీరుకూడా అపోజిషన్‌లో వున్న వారికి సంపూర్ణమైన న్యాయం కలుగచేస్తారనే నమ్మకం వుంది. మీకు మా పార్టీ తరఫున అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రికల్) :- అధ్యక్షా, తమరు ఏకగ్రీవంగా ఎన్నిక అయి నందుకు మా పార్టీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాను, ఇవాళ దేశములో ప్రజా స్వామ్య విలువ, శాసనసభ యొక్క విలువను,సాంప్రదాయాలను ఏ విధంగా నిర్వహిస్తూ న్నారని ప్రజలు నిశితంగా గమనిస్తున్న రోజులు. దాని కొరకు మీరు నిలబడుతారని, సభయొక్క సాంప్రదాయాలను ప్రజాస్వామ్య విలువలను యింకా మహోన్నతంగా పెంచ డానికి కృషిచేస్తారని ఆశిస్తున్నాను. దానితోబాటు బాగారెడ్డిగారు చెప్పినట్లు ప్రతిపక్షాలకు వున్నటువంటి అభిప్రాయాలను కూడ దృష్టిలో పెట్టుకొని వ్యవహరించవలసి వుంటుంది. ప్రభుత్వ పక్షానికి అధికారం వుంటుంది ఏదైనాఅమలు చేయడానికి. కాని అది చేసే తప్పులను చూపించడానికి దానిని సక్రమంగా నడిపించడానికే ప్రతిపక్షాలు వున్నాయి. గాబట్టి దాని కనుగుణంగా వాటికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను. తమరు న్యాయవాదిగా పర్స నల్‌గా నాకు తెలుసు. ఈ స్థానానికి తగినంత విలువ చేకూరుస్తారని ఆశిస్తున్నాను. కాని ఇది ముళ్ళ కిరీటం, అంత సులభమైనటువంటిది కాదు. నియమిత సమయములో అంద రినీ సంతృప్తిపరచవలసి వుంటుంది. కొన్ని యిబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి రావచ్చు వాటి నన్నింటిని అధిగమించి - గతములో కాశీనాధ్ వైద్యగారు అయ్యదేవర కాళేశ్వర రావుగారు పాటించిన సాంప్రదాయాల గురించి తమకు తెలుసుగాబట్టి - యీ సభకు మరింత గౌరవాన్ని చేకూరుస్తూ, మీ స్థానానికి విలువ చేకూరుస్తారని ఆశిస్తూ మరొకసారి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, తమరు యీ 8వ శాసనసభకు ఏకగ్రీవంగా సభాధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు నేను భారత కమ్యూనిస్టు పార్టీ తర ఫున హృదయపూర్వకమైనటువంటి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మీయొక్క దీక్ష, దక్షత గురించి తెలిసిన నేను యీ సమయములో ఒకటి రెండు మాటలు చెప్పడం అవసరమని భావిస్తున్నాను. విద్యార్థి దశ నుండి సామ్రాజ్యవాద విధానానికి ఫ్యూడల్ విధానానికి వ్యతిరేక దృక్పథముతో అత్యంత ఉత్సాహముతో ప్రజాస్వామ్య ఉద్యమాలలో ఉరకలు పరుగులతో చాలా సందర్భాలలో కార్యరంగములోకి దిగడం చూశాను. అది చూచి నేను సంతోషపడేవాడిని. అనేక సందర్భాలలో రాజకీయాలలో చొరవతో పాల్గొనాలనే వుద్దేశములో మీరు అనుసరించిన విధానాలు - మీ కార్యక్రమాలతో మీ పార్టీలో దగ్గర లేకపోయినా - మీ పాత్రను చూచి ఉత్సాహవంతుడైన యువకుడు పైకి వస్తున్నాడని సంతోషించేవాడిని. ఈనాడు మీరు శాసనసభాధ్యక్షుడిగా ఎన్నిక కావడముతో మీపైన వున్న గురుతర బాధ్యతల గురించి చెప్పనవసరంలేదు. బ్రిటిష్ పార్లమెంటరీ సాంప్రదాయం. ఈనాడు అనుసరిస్తున్న రాజ్యాంగ విధానం, శాసనసభ విధానం దృష్ట్యా మీకు పవిత్రమైనటువంటి బాధ్యత వుంది. ప్రజల్లో చైతన్యాన్ని అభివృద్ధి చేయడములో ప్రజాస్వామ్య పక్షాలతో రాజకీయ పార్టీలను అభివృద్ధి చేయడములో తద్వారా ప్రజల చిరకాల వాంఛలు నెరవేరడానికి ప్రజల సమస్యలను అర్థం చేయించడానికి వుపయోగపడే యంత్రాంగముగా దీనిని మీరు మలచవలసిన సమయం వచ్చింది. శాసనసభ కీలకమైనటువంటి పాత్రవహిస్తుందని చెప్పవలసిన అవసరం లేదు, శాసనసభలో ప్రతిపక్షాల పాత్ర ఎక్కువగా వుంటుంది. మిత్రపక్షాలు అనండి, ప్రతిపక్షాలు అనండి, యీ పక్షాలు అన్నీ కూడ యీ శాసనసభలో తమ విద్యుక్తధర్మాన్ని నిర్వహించవలసి వుంటుంది. మిగతా పార్టీల విషయంగాకుండా మా పార్టీనుగురించి చెప్పదలచుకున్నాను. మా పార్టీ మిత్రపక్షముగా వున్నప్పటికీ యీ సభలో బాధ్యతగల ప్రతిపక్షముగా వ్యవహరిస్తూ అధికార పక్షముతో చర్చిస్తూ, నిర్మాణాత్మకమైనటువంటి విమర్శలు చేస్తూ మా కర్తవ్యాన్ని నిర్వహిస్తాము. అంతమాత్రముచేత మైత్రి తొలగదు, స్నేహం పోదు అపవిత్రమైన పక్షాలు వుంటే తప్ప అన్నీ కూడ పవిత్రమైన మిత్రపక్షాలే, ప్రతిపక్షము అయినా మిత్రపక్షముగానే భావించాలి. ఈ సందర్భములో తమకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ కాశేశ్వరరావుగారు, సుబ్బారెడ్డిగారు, రంగారెడ్డిగారు ఆ స్థానములో వుండి దిద్దిన పరవడిని నేను చూశాను. కాబట్టి దానికి సాటిగా సత్సాంప్రదాయాలను కొనసాగించి శక్తివంతంగా ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నాను. మా పార్టీ తరపున మా విద్యుక్తధర్మాన్ని నిర్వహిస్తూ, సహకరిస్తూ, యీ శాసనసభ గౌరవాన్ని ఇనుమడింపజేయడానికి యీ శాసనసభ ద్వారా ప్రజాసేవ చేయడానికి సాంప్రదాయసిద్ధమైన అవకాశాలను వుపయోగించడానికి తోడ్పడుతామని హామీ యిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్‌రావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, తమరు యీ సభకు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మా భారతీయ జనతాపార్టీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సభ హుందాతనానికి గౌరవానికి భంగం వాటిల్ల

కుండా మేము జాగ్రత్తగా మెదులుకుంటామని హామి యిస్తున్నాను. గత కొన్నిసంవత్స రాలుగా శాసనసభ సమావేశాల కాలము చాలా తగ్గిపోవడంవల్ల, తరచుగా సమావేశం కాకపోవడంవల్ల ప్రజా సమస్యలను చర్చించి వాటికి పరిష్కార మార్గము కనుగొనలేక పోతున్నామనేది తమకు తెలుసు. మన రాష్ట్రములో అయ్యదేవర కాళేశ్వరరావుగారు, మాడపాటి హనుమంతరావుగారు, గొట్టిపాటి బ్రహ్మయ్యగారు యీ పదవికి కీర్తిప్రతిష్టలు తెచ్చారు. అదే విధంగా మీరు కూడ తెస్తారని మేము ఆశిస్తున్నాము. ప్రజాస్వామ్యములో ప్రజలయొక్క సమస్యలు కేవలం ప్రజాస్వామిక వ్యవస్థ ద్వారానే పరిష్కారం అవుతాయనే నమ్మకం ప్రజలలో కల్పించవలసిన అవసరం మనందరి మీద వుంది, మీరుకూడ మాకు పూర్తి అవకాశం యిచ్చి ప్రజా సమస్యలు పరిష్కరించడానికి తోడ్పడుతారని భావిస్తున్నాను.

This House sould reflect the true spirit of the motto "Satyameva Jayathe" which is just displayed above your seat. As a Speaker, you will have to translate it into the action. Thank you.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :- అధ్యక్షా, మీరు స్పీకరుపదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడినటువంటి యీ శుభ సమయములో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు కార్యభారం మీమీద వుంది. ప్రధానంగా యీ శాసనసభలో వ్యవసాయ కార్మికుల, పేద రైతుల, పరిశ్రమలలో పనిచేసే కార్మికుల, మధ్యతరగతి వుద్యోగులకు, కష్టజీవులకు సంబంధించిన సమస్యలమీద అలాగే రాష్ట్ర యావత్తు అభివృద్ధికి సంబంధించిన ప్రధాన సమస్యల మీద సగైన చర్చ జరపడానికి వీలుగా మీయొక్క దృష్టిని కేంద్రీకరించవలసిందిగా మనవి చేస్తున్నాను,

వీటికి ప్రాధాన్యత నిర్ణయించి ప్రజాస్వామ్యానికి వీలుగా ఉండే సమస్యలు చర్చించడానికి యెక్కువ అవకాశం యివ్వవలసిన అవసరం ఉంటుంది. మిత్రపక్షాలుగా ఉన్నటువంటి మేము నిజమైన ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా నిజమైన కష్టజీవుల సమస్యలను పరిష్కరించడం లేదని మనవి చేస్తున్నాను. ఏది ఉన్నా ప్రతిపక్షంగా ఉన్న మాకు చర్చించడానికి సరియైన టైము యివ్వాలని కోరుతున్నాను. సభ్యులు స్పీకర్‌ను యేకగ్రీవంగా యెన్నిక చేసినందుకు స్పీకరుగారు కేవలం రూల్సుకు పరిమితం కాకుండా స్వంత అభిప్రాయాన్ని ఉపయోగించి రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన సమస్యలను, కష్టజీవుల యొక్క సమస్యలను, వివిధ సమస్యలను శాంతి పరిరక్షణకు సంబంధించి సమస్యలను చర్చించడానికి సరియైన అవకాశం కల్గించాలని కోరుతున్నాను. నాది ఆల్ ఇండియా పార్టీ అయినప్పటికీ సంఖ్యలో నేను ఒక్కడినే ఉన్నాను. కనుక మా అభిప్రాయం చెప్పుకోడానికి

అవకాశం యిస్తారని ఆశిస్తూ తమరు ఏకగ్రీవంగా యెన్నిక అయినందుకు అభినందిస్తున్నాను. నేను 1972 లో సభ్యునిగా వచ్చినప్పుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు స్పీకర్‌గా ఆ తర్వాత శ్రీ దశరథరామిరెడ్డిగారు స్పీకరుగా చాలా ఆదర్శప్రాయంగా వ్యవహరించినారు. అదేవిధంగా తమరు కూడా వ్యవహరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (ముషీరాబాద్) : ఈనాడు తెలుగుదేశం పార్టీ శాసనసభ అధ్యక్ష స్థానానికి ఒక సరియైన వ్యక్తిని నిర్ణయించినందుకు ధన్యవాదాలు తెలుపుతుంటున్నాను. శ్రీ జి. నారాయణరావుగారు న్యాయవాద వృత్తిలో పనిచేస్తూ వచ్చినారు. ఇక్కడ కూడా న్యాయం చేస్తారని పూర్తిగా విశ్వాసం ఉంది. న్యాయవాదిని ప్రజల మనిషిగా రాజకీయంగా అనుభవం కల్గిన వ్యక్తిని సభాపతిగా యెన్నుకోవడం సంతోష కరమైన విషయం. తమకు జనతా పార్టీ నుంచి పూర్తి సహకారం యిస్తామని మనవి చేస్తున్నాను. పెద్దలు చెప్పినట్లుగా యీ సభలో ప్రజలు సమస్యలను చర్చించడానికి సరియైన అవకాశం యిస్తారని ఆశిస్తూ యేకగ్రీవంగా యెన్నిక అయినందుకు సరియైన వ్యక్తిని నిర్ణయించినందుకు ధన్యవాదాలు తెలుపుతుంటున్నాను.

شری محمد مکرم الدین - جناب اسپیکر صاحب ہمیں اس بات کی خوشی ہے
کہ حکومت نے ایک اسی اردو دوستی کا ثبوت دیا ہے آپکو اسپیکر بنا کر۔
کیونکہ آپ نہ صرف تلگو جانتے ہیں بلکہ انگلش اور اردو سے بھی بخوبی
واقف ہیں یہ ہمارے لیئے ایک بہت بڑی خوشی کی بات ہے۔ میں آپکو
مبارکباد دیتا ہوں آپکو اس عہدہ پر فائز کیا گیا ہے وہ دن بھی مجھے یاد ہے
جب آپ ہمارے ساتھ تھے جب پولیس نے ہم لوگوں پر لاٹھی چارج کی تھی۔
میں پھر آپکو مبارکباد دیتا ہوں۔

శ్రీ పిడతల రంగారెడ్డి (గిద్దలూరు) :- అధ్యక్షా తమరు ఏకగ్రీవంగా యెన్నిక కావడంతో యీ సభలోని సభ్యులందరి సంపూర్ణ సహకారం తమకు లభిస్తుంది. సందేహం లేదు. ఈ సభా గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత తమపైన ఉంది. సభ్యులు ప్రజా సమస్యలను సరియైన సమయంలో చర్చించడానికి అవకాశం కల్గించినప్పుడు, తమరు వారి సహకారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. ఏమైనప్పటికి యిప్పుడు యిది సరియైన సందర్భం అవునో కాదో, కాని నేను యీ సభలో లేనప్పుడు నా మనస్సుకు కలత కలిగించిన సందర్భం ఉంది. నేను యీ సభలో సభ్యునిగా ఉండేటటువంటి అవకాశం లభించింది. కాని గత శాసనసభ ఆఖరులో జరిగినటువంటి సంఘటనలు బహుశః యీ సభ యొక్క కీర్తి ప్రతిష్టలకు యెన్నడూ కల్గించని ముప్పు కల్గించింది అనుకుంటాను. ఇప్పుడు ఆ విషయాలలోనికి పోవడానికి యిది సమయం కాదు. ఏమైనప్పటికి యితర శాసన సభలతో పోల్చి చూచినప్పుడు యీ శాసనసభ యొక్క క్రమశిక్షణ యిక్కడ జరుగుతున్నటువంటి విధానం గురించి పలు రాష్ట్రాల ప్రిసైడింగు ఆఫీసర్స్

మీటింగులో కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా గత యీ శాసనసభలో ఆఖరు చర్యగా జరిగిన సంఘటనలు మరొకసారి జరగకుండా చూడాలని అన్ని పక్షాల శాసన సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే తమరు కూడా సభ్యులు రాష్ట్ర సమస్యలకు సంబంధించినంతవరకు చర్చించడానికి కేవలం రూల్సుకు పరిమితం కాకుండా అవసరం అయిన సందర్భాలలో తగిన అవకాశం కల్పించి సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. తమరు యిప్పుడు పార్టీ సభ్యులుగా ఉంటారో లేక పార్టీ సభ్యత్వం నుంచి బయటకు వస్తారో ఆ నిర్ణయం మీరే తీసుకోవలసి ఉంటుంది. కాని ఒక విషయం చెప్పవలసి ఉంది, సభాపతిగా ఉన్నవారిని యెవరినైనా అభ్యర్థిగా నిర్ణయం చేసిన సందర్భం వస్తే రాష్ట్రానికి సంబంధించి ఏ పార్టీవారయినా కాని వారిమీద పోటీ పెట్టకుండా ఏకగ్రీవంగా యెన్నిక అయ్యే పద్ధతికి దోహదం చేస్తే బాగుంటుంది.

అటువంటి సభాపతి ఎవరయినప్పటికీ, నిష్పక్షపాతంగా, ధైర్యంగా నిర్వహించి, 9-30 a.m సభాగౌరవ మర్యాదలను పెంచుతారని అనుకుంటున్నాను. ఒకటి రెండు పర్యాయాలు ఈ విషయం ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో కూడా చర్చకు వచ్చింది. అక్కడ కూడా సదభిప్రాయానికి వచ్చినారు. అయితే అమలులోకి వచ్చేసరికి, బహుశ. ఎక్కడయినా జరిగిందేమోగాని, నాకు తెలిసినంతవరకు అది సత్సాంప్రదాయంగా పాటించడం లేదనేది మనకందరకు తెలిసిన విషయమేనని అనుకొంటున్నాను. ఇక్కడ ప్రత్యేకంగా మిత్రపక్షాలు ప్రతిపక్షాలు వుండడం ఏమైనప్పటికీ వీరి మంచిచెడులలోకి పోకుండా, నేను చెప్పిన విషయాన్ని సరియైనదిగా సభ్యులందరు గమనిస్తే, తత్ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఆదర్శప్రాయంగా ముందుకు వచ్చిందంటే, అమితంగా సంతోషించేదివాళ్ళలో నేనొకడినని మనవి చేస్తున్నాను. నాకు ఎక్కువగా తమరితో పరిచయం లేకపోయినప్పటికీ, తమరు విద్యార్థి దశనుండే రాజకీయాలలో పాల్గొనడం, రాజకీయాలలోనే ఎక్కువగా మీ జీవితాన్ని గడిపినట్లుగా తెలుస్తున్నది. తమరు. ధర్మంగా, న్యాయంగా, ప్రజలు ఏవిధంగా ఇక్కడి సమస్యలను గమనిస్తున్నారనేది దృష్టిలో పెట్టుకొని, ఇక్కడ చర్చలను సాగించాలని మనవిచేస్తూ, ప్రోటెం స్పీకర్‌గా నేను కొన్ని గంటలు వున్నప్పటికీ, ఇక్కడ లీడర్ ఆఫ్ ది హౌస్ నన్ను ప్రశంసించినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను

హోమ్ మరియు శాసనసభా వ్యవహారాల శాఖలమంత్రి (శ్రీ వసంత నాగేశ్వర రావు) :- అధ్యక్షా, తమరు, ఈ సభ తీసుకొన్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వము తుచా తప్పకుండా అమలుపరుస్తుందని శాసనసభా వ్యవహారాల మంత్రిగా, ఈ సభయొక్క హుందాతనాన్ని కాపాడటానికి ఈ ప్రభుత్వము తీవ్రంగా కృషిచేస్తుందని, అదేరకంగా తమరు, మిత్రపక్షాలు, ప్రతిపక్ష నాయకులు ఇతర సభ్యులు చేసే సూచనలను గమనిస్తూ, ఈ సభా గౌరవాన్ని పెంచుతారని విశ్వసిస్తున్నాను. సభాపతిగా తమరి స్థానము అత్యంత గౌరవప్రదమైనది. ప్రజాస్వామ్య విలువలను కాపాడేటటువంటి అత్యున్నతమైన స్థానమది.

అరు కోట్ల ప్రజల సంక్షేమ విధానాలను చూడటానికి తమరి ఆధ్వర్యములో సభ తీసుకొనే సూచనలను, సంక్షేమ కార్యక్రమాలను తమరు దృష్టిలో పెట్టుకొని, ప్రజల జీవన విధానాలను అభివృద్ధి పరచడంలో, తమరు ఈ సభను హుందాగా నడిపించగలరని ఆశిస్తూ, అందుకు రాష్ట్ర ప్రభుత్వము సహకరిస్తుందని ఈ సభ తీసుకొనే సూచనలనుగాని, తీర్మానాలను గాని అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వము ముందుండి సహకరిస్తుందని శాసన సభా వ్యవహారాల మంత్రిగా తమరికి హామీ ఇస్తున్నాను. తమరి సుదీర్ఘమైన రాజకీయ చరిత్రలో నిస్వార్థమైన సేవలో దేశ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలని అచంచలమైన దీక్షతో ఎన్నో త్యాగాలుచేసి వచ్చిన తమరు ఈరోజు అత్యున్నతమైన స్థానాన్ని అలంకరించినందుకు, ఆ స్థానానికి ఈ శాసన సభ పూర్తి సహకారము అందిస్తుందని, అదేరకంగా, ఈ శాసన సభ యొక్క గౌరవాన్ని పెంచడంలో తమరు తప్పకుండా కృతకృత్యులవుతారని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను. జై హింద్ - జై తెలుగు-నాడు.

శ్రీ వడ్డి రంగారావు (బందరు) :- అధ్యక్షా, సభాపతిగా తమరు ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను, తమరు ఈ సభా కార్యక్రమాలను చాలా ఓర్పుతో నిర్వహిస్తారని ఆశిస్తున్నాను, మిత్రపక్షాలుగాని ప్రతిపక్షాలుగాని సభా కార్యక్రమాలకు పూర్తి సహకారము అందజేయాలని వారిని కోరుచున్నాను. దేశములో వస్తున్న మార్పులను, పార్టీలలో వస్తున్న మార్పులను గుర్తించాలి. సభా గౌరవానికి సభ్యులందరూ పూర్తి సహకారము అందిస్తారని ఆశిస్తూ, తమరు ఏకగ్రీవంగా, దిగ్విజయంగా సభాపతిగా ఎన్నికైనందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :- అధ్యక్షా, ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయము. అదే పరిస్థితిలో 8వ రాష్ట్ర విధాన సభకు అన్ని పక్షాల నుండి చాలా మంది యువకులు ఎన్నికై వచ్చారు. ప్రజా సమస్యలు ఈ వేదికగుండా పరిష్కారము కొరకు వచ్చును వస్తాయి. అలాంటప్పుడు వారు ఏ పక్షము వారైనాగాని, యువకులను కాస్త ప్రోత్సాహమిచ్చి, ఉత్సాహము యిచ్చి, సభను నడిపించగలరనే దృఢనమ్మకము మాకుంది. గడచిన కొద్ది మాసాల క్రిందట ఈ రాష్ట్ర శాసన సభలో జరిగినటువంటి విధానము. మరి రాజ్యాంగానికి జరిగినటువంటి అపచారము, ప్రజాస్వామ్యానికి వచ్చినటువంటి ముప్పు వీటన్నిటిపై ఆంధ్ర ప్రజలే కాకుండా, యావత్ భారతదేశము దృష్టిని కేంద్రీకరించినపుడు, అప్పుడు ఆ పవిత్ర స్థానములో సభాధ్యక్షులుగా వున్న నాటి కొందరు వ్యక్తులు అనుసరించిన తీరు, దానివల్ల రాజ్యాంగానికి వచ్చిన కళంకం అందరికీ తెలుసు. ఆ స్థానములో వున్న తమరు ఈనాడు ఆ పవిత్రమైన స్థానానికి మంచి పేరు ప్రతిష్టలు తెస్తారని ఒకవేళ యువకులెవరయినా ఆవేశములో ఏదయినా తప్పుగా మాట్లాడితే, అటువంటి వాడిని మందలించి, వారిని ముందుకు తీసుకొని వెళతారని, రాజ్యాంగములో పొందుపరచిన

సూత్రాలేవైనప్పటికి, అత్యున్నతమైన స్థానంలో గౌరవిస్తారని, అందుకు మా సంపూర్ణ సహకారం వుంటుందని హామీ ఇస్తూ, ఈ సందర్భంగా తమరికి నా శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగిరి) : అధ్యక్షా, యీ శాసన సభకు మీరు ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నిక అయినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. మీ మొదటి నిముషంలోనే మీరు కూర్చున్నటువంటి స్థానాన్ని మీరు ఎంతో హుందాతనంతో నిర్వహించడం చూసినపుడు నేను ఎంతో సంతోషించాను. అదే హుందాతనంతో, అనుభవాన్ని గడించి అన్ని వర్గాలకు, అన్ని పార్టీలవారికి సముచితమైన విధంగా న్యాయం కలుగజేస్తారనే నమ్మకం నాకు ఉంది. అంతే కాకుండా యీ సభలో యింతకుముందే శ్రీ పిడతల రంగారెడ్డిగారు-యింతకు ముందు శాసన సభకు వారు స్పీకరుగా ఉన్నప్పటి అనుభవాన్ని పురస్కరించుకొని చెప్పినట్లు మీరు న్యాయంగా, ధర్మంగా యీ శాసనసభా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ యిందులో ఎదురయ్యే సమస్యలమీద సరైన నిర్ణయాలు తీసుకుంటారనే నమ్మకం నాకు ఉంది. మన సభా నాయకులుగారు స్పీకరుగా తమరు ఎన్నిక అయినందుకు అభినందించారు. అది సముచితంగానే ఉంది. అదే విధంగా ఇంతకు ముందు కొద్దికాలంపాటు స్పీకరుగా పనిచేసిన శ్రీ పి. రంగారెడ్డిగారిని కూడా అభినందించారు. కాని మా నాయకులైన శ్రీ ఎం. బాగారెడ్డిగారిని మా నాయకులుగా ఎన్నికైనందుకు అభినందించకపోవడం మాత్రం నాకు చాలా విచారకరంగా ఉంది. తమరు హుందాతనంతో, న్యాయంగా, ధర్మంగా, నిష్కల్మషహృదయంతో యీ శాసనసభా కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రామిరెడ్డి (తిరుపతి) :- అధ్యక్షా, యీ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన తమకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాను. తమరు యింతవరకూ న్యాయవాదవృత్తిలో విశేష అనుభవం గడించి ఉన్నారు. ఇపుడు మన సభా నాయకులు శలవు యిచ్చినట్లు న్యాయవాద అనుభవంతో తమరు యీ 6 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి స్పీకరుగా తమ పదవీ బాధ్యతలు నిర్వహించడంలో న్యాయం చేకూర్చగలిగితే మేమెంతో సంతోషిస్తాము. ముఖ్యంగా ఇంతకుముందు కొంతసేపు స్పీకరుగా పనిచేసిన, యింతకుముందు విధానసభలో చాలాకాలం అనుభవంతో స్పీకరుగా పనిచేసిన శ్రీ పిడతల రంగారెడ్డిగారు చెప్పినట్లు యిప్పటికైనా యీ సభా నాయకులు కాంగ్రెసు పార్టీ శాసనసభ పార్టీ నాయకులుగా ఎన్నికైన శ్రీ బాగారెడ్డిగారిని అభినందిస్తారని ఆశిస్తున్నాను. తమరు స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుకుంటూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :- అధ్యక్షా, యీ శాసన సభకు ఏకగ్రీవంగా తమరు స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా అభినందనలు తెలుపు

కుంటున్నాను. తమరు 20 సంవత్సరాల నుంచి యీ హైదరాబాదులో జరిగిన పోరాటాలలో పాల్గొంటూ ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దానితోపాటు తమకు ఉండే న్యాయవాద వృత్తి అనుభవంలో ప్రజలకు చాలా సేవ చేసారు. ఇపుడు ముఖ్యంగా ఈ సభా కార్యక్రమాలను నిర్వహించడంలో స్పీకరుగా ఉండేవారు తెలుసుకోవలసిన మొదటి విషయం ఏమిటంటే - అనవసరంగా సభ్యులలో వాగ్వివాదాలు చేయకుండా కార్యక్రమాలు నడిపించాలి. ఈ సభలో చాలామంది యువకులు ఎన్నిక అయి వచ్చిన వారు ఉన్నారు. వారిని స్పీకరుగా ఉండేవారు ఓపికతో కంట్రోలు చేసి నిర్వహించవలసిన అవసరం ఉంది. ఇపుడు తమరు స్పీకరుగా ముందు గ్రహించవలసిన విషయం ఏమిటంటే తమరు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీని కాన్ఫిడెన్సులోనికి తీసుకుంటే మంచిది. అట్లాగ బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీని కాన్ఫిడెన్సులోనికి తీసుకోకుండా ఇక్కడ సభా కార్యక్రమాలు నిర్వహిస్తే కాలము వృధా కావడమే కాకుండా సభ్యులు అవసరమైన విషయాలు మాట్లాడడానికి సమయం సరిపోదు. ఇదివరకు మన శాసన సభలో స్పీకర్లుగా ఉన్నవారు యీ సభను చాలా హుందాతనంలో నిర్వహించారన్న పేరు తెచ్చుకున్నారు. మంచి వాతావరణంలో యీ సభా కార్యక్రమాలు జరిగేవి. ఏ చర్చలలో అయినా ప్రతిపక్షాలలో ఉన్నవారికి ఎక్కువ టైము కేటాయించే విధంగా తమరు చూడాలి. ఎందుకంటే అధికారపక్ష సభ్యులు చాలామంది ఉన్నారు. కాని వారికి ఎక్కువ సమయం సభ్యుల సమయం సభ్యుల దామాషాన కేటాయిస్తే ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు మాట్లాడడానికి అవకాశం దొరకదు. స్పీకరు స్థానంలో ఉన్నవారు సభ్యులను ఒక నిముషం మాట్లాడమని, రెండు నిముషాలు మాట్లాడమని అంటూ ఖంగారుపెడితేవారు చర్చలను న్యాయం చేయలేరు. కాబట్టి సభాకాలాన్ని పార్టీలవారీగా తగు రీతిగా న్యాయంగా ఎలాటు చేసి కనీసం 5 నిముషాలకుతక్కువ కాకుండా ప్రతి సభ్యునికి మాట్లాడడానికి అవకాశం యిస్తే బాగుంటుంది. బిజినెస్ఎడ్వయిజరీ కమిటీని కాన్ఫిడెన్సులోనికి తీసుకుంటే ఏమైనా సభలో సమస్యలు వస్తేబిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ ముందే ఉంచి స్పీకరుగారు సభాకార్యక్రమాలను హుందాతనంతో నిర్వహిస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) : అధ్యక్షా, తమరు యీ ఉన్నతమైనటువంటి సభకు న్యాయస్థానాన్ని అధిరోహించి స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు తమరిని అభినందిస్తున్నాను. నేను యావత్తు భారతదేశం తిరిగి ఎన్నో శాసనసభా కార్యక్రమాలను చూసాను. కాని మన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నిర్వహింపబడినట్లు ఏ యితర రాష్ట్రాల శాసనసభలలోనూ కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహింపబడలేదు. ఎన్నోసార్లు యిక్కడ ఎన్నో హీటెడ్ డిబేట్స్ జరిగినపుడు హుందాతనంతో, ఓపికతో యీ సభా కార్యక్రమాలను నిర్వహించబడినవి. ఇక్కడ యిదివరకు శ్రీ బి. వి. సుబ్బారెడ్డిగారు, శ్రీ పిడతల రంగారెడ్డిగారు హుందాతనంగా శాసనసభా కార్యక్రమాలను నిర్వహించారు. ఆనాడు ఆంధ్రా తెలంగాణా ఏజిటేషన్స్‌లో, యితర ఏజిటేషన్స్‌తో గాని

యీ సభలో ఎంతో గందరగోళాలు జరిగినపుడు అపుడు స్పీకర్‌గా ఉన్న సుబ్బారెడ్డిగారు చూపెంచిన నేర్పరితనం, హుందాతనం ఎంతో ప్రశంసనీయమైనది. అట్లాగే శ్రీ పి. రంగారెడ్డిగారు స్పీకరుగా వున్నపుడు నేను యీ సభలో సభ్యునిగా వున్నాను. అపుడు రంగారెడ్డిగారు ఎంతో డిగ్నిఫైడ్‌గా ఈ హౌస్‌ను నిర్వహించారు. పెద్దలు రంగారెడ్డిగారు చెప్పినట్లు ఈ సభలో ఉండే స్పీకర్‌గారు గాని, డిప్యూటీ స్పీకరుగారు గానీ రూలు మైండెడ్‌గా ఉండకూడదు. సభ్యులకు తగు టైము యిచ్చి మాట్లాడే అవకాశం యిస్తే బాగా మాట్లాడగలరు. వారు కొత్తగా ఎన్నికై వచ్చినవారు కాబట్టి వారికి ఖంగారుపడకుండా కొంచెం టైము యిస్తే వారు వారి అనుభవాలను, ప్రజల కష్టసుఖాలను ఈ విధాన సభకు చెప్పుకోగలుగుతారు. ఇక్కడ అన్ని పార్టీల అన్ని వర్గాల సభ్యులకు మాట్లాడడానికి సమానంగా అవకాశం యిస్తారని ఆశిస్తూ భగవంతుడు తమకు ఆయురారోగ్య ఐశ్వర్యములు కలుగజేయాలని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, ఒక చిన్న అభ్యర్థన. ఈ శాసన సభా వ్యవహారాలు మన రూల్ 331 ప్రకారంగా ఇంగ్లీషులోనే వుండాలని వుంది. ఇది ఆంధ్రప్రదేశ్‌కు అవమానము. మిమ్మలిని నేను కోరేదేమంటే సభా వ్యవహారాలు తెలుగులోనే జరిగేలా రూల్ అమెండ్ చేయాలని. ఇక్కడ ఏముందంటే "విధాన సభా కార్యక్రమాలు ఇంగ్లీషులో నిర్వహింపబడవలెను."

మిస్టర్ స్పీకర్ :- ఈ విషయం గురించి తరువాత తప్పకుండా ఆలోచిద్దాము.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :- అధ్యక్షా, తమరు ఈ రోజు ఈ ఎనిమిదవ శాసన సభకు ఏకగ్రీవంగా ఈ ఉన్నత స్థానానికి ఎన్నిక అయినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున, నా తరఫున హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. పాలక పక్షమైన తెలుగుదేశం పార్టీ అత్యధికమైన మెజారిటీతో ప్రభుత్వానికి వచ్చింది. ప్రజాస్వామ్యంతో ప్రజల సమస్యలను, అవసరాలను తీర్చే విషయంలో ప్రతిపక్షాల బాధ్యత చాలా ఎక్కువ, ఆ బాధ్యత హుందాగా వుండాలి. నిర్దిష్ట సమయాలలోనూ, ఉద్రేకపూరితమైన చర్చల సమయంలోనూ ఏదైనా క్లిష్టపరిస్థితి ఏర్పడితే నిర్భీతితో ఈ సభా వ్యవహారాలు నిర్వహించాలని కోరుతున్నాను. మన ఆంధ్రప్రదేశ్‌లో స్పీకర్ పదవి ఎంతో వున్నతమైనది. గతంలో అనేకమంది మహానుభావులు సభావ్యవహారాలను ఎంతో వున్నతంగా నిర్వహించి, చరిత్రలో ఆ యా రూలింగ్స్ ప్రతిబింబించే విధంగా వ్యవహరించిన తీరు తమరు గుర్తుచేసుకోవాలని కోరుతున్నాను. ప్రతిపక్ష పార్టీలు తమ బాధ్యతను నెరవేర్చడంలో పూర్తి రక్షణ ఇవ్వాలి. శాసన సభ్యుడిగానూ, అధ్యక్షుడిగానూ ఎన్నిక అయిన మీ రాజకీయ జీవితం ఉన్నతమైనది. ముఖ్యంగా పేదల న్యాయంకోసం పోరాడిన రాజకీయవాదిగా పేరుపొందారు. ఈ ఉన్నతమైన న్యాయస్థానంలో ఆరుకోట్ల ఆంధ్రులకేకాక, 70 కోట్ల భారతీయుల హుందాతనాన్ని, గౌరవాన్ని పెంచాలి. అందుకు మా పార్టీ తమతో

సహకరిస్తుంది. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించవలసిన బాధ్యత నిర్వహించే విధంగా మాకు రక్షణ ఇవ్వవలసిందిగా కోరుతూ, హృదయపూర్వకంగా మిమ్మలిని అభినందిస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్) :- అధ్యక్షా, ఈ 8వ శాసన సభకు తమరు అధ్యక్ష పదవిని అలంకరించడం పట్ల మా పార్టీ తరఫున అభినందనలు తెలియచేస్తున్నాను. మీరు నిబ్బరం కలిగిన, ఓపిక కలిగిన మహా వ్యక్తులు. ఏమైనా విధి బలీయమైనది. విధి వక్రించి, మీ అంత పెరిగిన మీ కొడుకుని స్వార్థంతో కొందరు దుండగులు దొంగిలించుకు పోయి, బలితీసుకున్నా, చలించకుండా నిబ్బరంతో, ప్రజా సమస్యలను తీర్చడంలో విలీన మైపోయారు. ఈ విషయం గుర్తుచేసి తమరిని బాధపెట్టినందుకు క్షమించాలి. ఈ విషయం మీ మనో నిబ్బరానికి ప్రతీకగా మాత్రమే చెప్పాను. హైదరాబాద్ చరిత్రలో ఘనతకెక్కిన వ్యక్తులు. అనేక ప్రజా ఉద్యమాలలో ప్రముఖంగా పాల్గొని హైదరాబాద్ ప్రజల గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తులు మీరు. అదేవిధంగా శాసన సభ గౌరవాన్ని కూడా నిలబెట్టగలరని ఆశిస్తున్నాను, గతసారి శాసనసభలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. దేశంలో మన రాష్ట్రానికి ఒక మంచి స్థానం ఇచ్చి, గౌరవ మర్యాదలను కాపాడాలి. ఏ విధంగా హైదరాబాద్ ప్రజల హృదయాలలో నిలిచారో అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల హృదయాలలో కూడా నిలవాలి. ప్రతిపక్షాలకు అవసరాన్ని బట్టి, సంఖ్యను బట్టి తగు సమయాన్ని ఇవ్వడం ద్వారా, ప్రజా సంక్షేమం కోసం ఉపయోగపడతారని ఆశిస్తూ, మీ ఎన్నిక సందర్భంగా పునఃఅభినందనలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి (మందినేపల్లి) :- అధ్యక్షా, మీరు ఈ గౌరవమైన పదవికి ఎన్నిక అయినందుకు మహిళల తరఫున మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఏడవ శాసన సభలో మహిళలు ప్రవర్తించిన తీరు, విధానము చాలా శోచనీయము. అది మహిళలకే తీరని కళంకము తెచ్చినదనుకుంటున్నాను. ముందు ముందు అటువంటి పరిస్థితులు ఏర్పడవని, మా మహిళల తరఫున పూర్తి సహకారం అందించగలమని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ప్రతిపక్షాల వారు కూడా మాకు సహకరించగలరని ఆశిస్తున్నాను. విమర్శ చేయడమనేది దేనికైనా ఆరోగ్యప్రదమే. కాని సభా గౌరవం రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం శోచనీయం, కనుక అందరూ కూడ పూర్తి సహకారం అందచేయాలని సభా కార్యక్రమాలను జయప్రదం చేయాలని మనవిచేస్తున్నాను. అదే విధంగా మా అందరినీ సరైన మార్గంలో నడిపి, ఈ ఎనిమిదవ శాసన సభను జయప్రదం చేయగల రని ఆశిస్తున్నాను. మా తరఫున పూర్తి సహకారం అందచేయగలమని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా, తమరు సభాపతిగా ఏకగ్రీవంగా

ఎన్నిక అయినందుకు నా శుభాకాంక్షలు. ఈ సభలో వివిధ పక్షాలకు చెందిన సభ్యు లున్నారు. ప్రతిపక్షాలతోపాటు మాకు కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తగిన సహకారం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షానికే ఎక్కువ సమయం ఇచ్చే బదులు అధికార పక్షంలో వుండే యువకులకు కూడా తగిన సమయం ఇస్తే, మేము కూడా ప్రభుత్వంతోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యగలము. మీ రాజకీయ చరిత్ర అందరకూ తెలిసినదే అందరికీ తగిన న్యాయం చెయ్యగలరని ఆశిస్తున్నాను. గత శాసనసభలో జరిగిన సంఘటనలు తమకు తెలుసు. ఆ దురదృష్టకరమైన మచ్చగా మిగిలిన అటువంటి సంఘటనలు, ఆ విధానాన్ని రూపుమాపి ఆ మచ్చను పూర్తిగా తుడిచివేయడంలో ప్రతిపక్షాల సహకారంతో మీరు కృతకృత్యులై, ఈ సభను తీర్చి దిద్దగలరని ఆశిస్తున్నాను.

డా. ఎస్. చంద్రమౌళి (చీరాల) :- అధ్యక్షా, మీరు ఈ శాసన సభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మా అందరి అదృష్టము, సముచితమైన ఈ స్థానాన్ని మీకు ఇచ్చిన ముఖ్యమంత్రి రామారావుగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అంతేకాకుండా మా చీరాల ప్రజల తరఫున, వెనుకబడిన వర్గాలవారి తరఫున శుభా కాంక్షలు తెలియచేస్తున్నాను. ప్రజాస్వామ్యం మూడు విధాల నడుస్తుంది. ప్రభుత్వమూ, ప్రభుత్వ యంత్రాంగమూ, లెజిస్లేచర్, న్యాయవ్యవస్థ - ఈ మూడూ సమ స్థాయిలో నడిస్తేనే కాని ప్రజాస్వామ్యం నిలబడదు. గత చరిత్రలో ప్రజాస్వామ్యం ఏ విధంగా ఖూనీ చేయబడిందో తెలిసిన విషయమే. అటువంటి సమయంలో ముఖ్యమంత్రిగారు అనేక సముచితమైన నిర్ణయాలు తీసుకొని, ఈ చరిత్రాత్మకమైన విధాన సభను ఏర్పాటు చేయగలిగారు, ఈ పరిస్థితిలో వెనుకబడిన వర్గాల వారి సమస్యలను, కూలీ నాలీ చేసు కునే వారి, రైతుల సమస్యలను, చేతి వృత్తులు చేనేత పరిశ్రమలలో పనిచేసే వారి సమ స్యలనూ, బడుగు వర్గాల ప్రజల సమస్యలనూ, అన్యాయానికీ, అత్యాచారాలకు గురైన మహిళల సమస్యలను పరిష్కరించడంలో, శాసనసభ ద్వారా ఆయా వర్గాలకు న్యాయం జరగాలంటే, మీ స్థానాన్ని మీరు ఎంతో హుందాగా, జాగ్రత్తగా నిర్వహించాలనీ, అన్ని వర్గాలకు సముచితమైన న్యాయం చేయాలని కోరుతూ ఇందుకు అన్ని పక్షాల సహకారం పొందవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

సాంప్రదాయం ప్రకారంగా ప్రతిపక్షాల వారికి ఎక్కువ సమయం కేటాయించ 10-00a.m.
వలసివుంది. సాంఘిక సంక్షేమాలకు, ఇంకా అనేక కార్యక్రమాలకు ఈ ప్రభుత్వం అంకితమయిన పద్ధతిగా ఉంది కనుక ఈ తెలుగుదేశం పార్టీ సభ్యులకు కూడా సరయిన సమయం కేటాయించవలసినదిగా కోరుకుంటున్నాను. ఒక చారిత్రాత్మక విధానసభగా దీనిని నిర్వహించవలసినదిగా కోరుకుంటున్నాను. అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు గారు ఇంకా తదితరులు ఏ విధమయిన గౌరవ ప్రతిపత్తులతో ఈ సభను నడిపించారో అదేవిధంగా ఇప్పుడు కూడా ఈ సభను నడిపించే గొప్ప బుద్ధిని కలిగి ఉండి చరిత్రను సృష్టించడానికి మా అందరి సహకారాన్ని, తీసుకుని వాత్సల్యాన్ని మీకు పంచి పెట్టే

దానికిగానూ, భగవంతుడు మీకు అనేక విధాలుగా తోడ్పడుతూ ఈ కార్యక్రమాన్ని జయం చేసేదానికి కూడా మీకు ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ (సుజాత్‌నగర్) :- అధ్యక్షా, 8వ విధానసభకు మీరు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నిక అయినందుకు మా పార్టీ నాయకులు అయినటువంటి రాజేశ్వరరావు గారు అనేక విషయాలు వివరిస్తూ మిమ్ములను అభినందించడం జరిగింది. వాస్తవంగా మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నియమాలను పాటించడంలో ఒక ఔన్నత్యాన్ని, సంప్రదాయాలను కలిగి ఉండి పాటించడం జరిగింది. పూజ్యులు రంగారెడ్డి గారు తెలవిచ్చినట్లుగా ఇటీవలి కాలంలో గత శాసనసభలో జరిగినటువంటి దృశ్యాలు మా కళ్ళకు కట్టినట్లుగా ఇప్పటికి కూడా మనసులో తిరుగుతూ వున్నాయి. గత 20 సంవత్స రాలుగా శాసనసభ ఫీల్డులో వుండి గడించిన అనుభవాలన్నీ కూడా తల్లక్రిందులయ్యాయి. లోపల ఈ సంగ్రామాన్ని ఎదుర్కొంటూ బయట మీలాంటి వారు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడానికై సాగించిన పోరాటాల సంగతి కూడా మాకు తెలుసు. అక్కడ ఆ పోరాటాలను. ఇందులో ఇక్కడ ఈ పోరాటాలను అధిగమించడంలో, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్ర ప్రజల తీర్పు చాలా గొప్పదిగా వున్నది అనే విషయం మనవి చేయదలచుకున్నాను. అయితే ఇక్కడ అనేక ఆర్థిక, రాజకీయ, సాంఘిక విషయాలను చర్చించడంకోసం ఒక పెద్ద వేదికగా వున్నటువంటి ఈ విధానసభ విధానాలకు, హుందా తనం కాపాడడంలోనూ, సమస్యలను పరిష్కరించడంలోనూ నేను మీకు ఏగో హితవు చెప్పడం కాదు కానీ మీ నుంచీ కూడా సహకారం వుండాలి. ఆ రకంగా వుండకపోతే మీరు మేము పరస్పర సహకారంతో వుండకపోతే ఈ హుందాతనం కాపాడవోదు. అనేది అర్థం అయింది. నాకు ఒక చిన్న విషయం జ్ఞాపకం వస్తున్నది. ఇక్కడ రంగారెడ్డిగారు కూడా వున్నారు. వారు ఒక దశలో మీ స్థానంలో కూర్చుని వున్నారు. అప్పుడు పోలీస్ అట్రాసిటీస్ గూర్చి, భూస్వాముల యొక్క దౌర్జన్యం గూర్చి ఒక సమస్య వచ్చింది. దానికి ఒక ప్రొసీజర్ వున్నది పరిష్కారం చేసుకోవడానికి అన్నందుకు. నా ఆవేశాన్ని నట్టలేక వాకౌట్ చేసాను. దానికి వారు ఎంతగానో బాధపడ్డారు. తరువాత తమ ఛాంబ ర్‌లో కూర్చోబెట్టుకుని, మా సభా నాయకులయిన శ్రీ వేములపల్లి శ్రీకృష్ణగారు మొద లయిన వారి సమక్షంలో విషయాన్ని సంగ్రహంగా వినడానికి వారు చూపెట్టిన ఓర్పు నేను ఇప్పటికి మర్చిపోలేను. అదే విధంగా సభా గౌరవాన్ని కాపాడాలనీ, సమస్యలను పరిష్కరించడంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించి త్వరితముగా నిర్ణయాలు తీసుకోవడంలో ధైర్యాన్ని పాటిస్తారని ఆశిస్తున్నాను. మీరు ఏకగ్రీవంగా ఎన్నికయి నందుకు మీ పదవికి. మీకూ వర్సనలుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. జయరాం బాబు (గుంటూరు) : గౌరవనీయులయినటువంటి అధ్యక్షా, ఈ 8వ శాసనసభకు మీరు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఏన్నిక అయినందుకు మిమ్ములను

హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.కాంగ్రెసు పార్టీ తరపున కానీ, బి.జె.పి.తరపునకానీ తెలుగుదేశం పార్టీ తరపున కానీ, ఇతర పార్టీల నుంచీ కూడా కొత్తవారు ఎన్నికయ్యారు. ఇంతకు ముందు 20 సంవత్సరాలుగా రాజకీయాల్లో వున్నటువంటి వారు వున్నారు. అందరికీ కూడా సరయిన సమయాన్ని కేటాయించి న్యాయాన్ని చేకూర్చాలని కోరుతున్నాను.

Sri P. Chandrasekhar (Mahaboobnagar) :- Sir, let me congratulate you on your assuming charge as Speaker, unanimously being elected by the Members. This House is supposed to be the reflection of the promises to the people as well as the State, but unfortunately we have experienced some of the incidents of worst behaviour by some of the Members. They have themselves exposed in the House and reflected their personal grudges in the House. I feel this time, the Members in the House will behave properly and hold the promises to the people. In this connection, let me suggest something here. Last time we have experienced that the time allotted for Questions was meagre and thousands of questions are yet to be answered by the concerned departments. The people who will be waiting outside expect that their representatives would be trying to solve their problems in this House, but instead, we are simply sitting in the House crossing our legs.

I beliefe, that you will allot sufficient time for the questions to solve the problems of the people. There is another thing, i.e., usually we are alloting some time for Non-Official Bills on Fridays and we discuss them. Unfortunately there are so many Non-Official Bills Coming up and the time allotted is taken over by Official Business. A decision was not taken over this yet. So, this time, I feel the Hon'ble Speaker will look into the matter and do justice to Non-Official Business. I pray God to strengthen your hands in discharging your duties and from my side, I assure you that I will try to keep up the dignity of the House in discharging my duties. Thank you.

డాక్టర్ కోడాలి వీరయ్య (వేమూరు) :- అధ్యక్ష మహాశయా, మీరు ఈనాడు ఈ సభకు అధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. అంతే కాదు మిమ్ములను అధ్యక్షులుగా ఎన్నిక చేసినందుకు అన్నగారికి పరిపూర్ణ

హృదయంతో అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంతరాలో మీరు మేము కలసి పని చేసాము. మీ నాయకత్వంలో ఈ ఆసెంబ్లీ హుందాగా జరుగు తుందనీ, దేశ చరిత్ర లోనే ఒక గొప్ప పేరు తెచ్చుకుంటుందని పరిపూర్ణ విశ్వాసంతో ఉన్నాము. తెలుగుదేశం పార్టీ సభ్యులమయిన మేము మా నాయకులు రాష్ట్ర ప్రజల సేవకు అంకితమై ఉన్నాము. మా నుంచి ఎప్పుడు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చర్చించడం కానీ, ప్రజల మంచి చెడులను చూసే కార్యక్రమాలను చర్చకు తెచ్చే సమయంలో కానీ మీరు మాకు మంచి సహకారాన్ని అందచేస్తారని అందరిని సమ దృష్టితో చూస్తారనీ, ఈ అసెంబ్లీ యొక్క పేరు ప్రతిష్ఠలను పెంచుతారనీ కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంకయ్య (అలూరు) :- గౌరవనీయులైన అధ్యక్షా, మహోదయా యీ శాసన సభకు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మిమ్ములను మనస్ఫూర్తిగా అభి నందిస్తున్నాను. మీరు మాట్లాడేవారు. మాట్లాడించేవారు కాబట్టి ఈ రెండు హక్కులను సద్వినియోగపరచగలరని నేను విశ్వశిస్తున్నాను. మేము ప్రజల తరపున మాట్లాడేదానికి, మా బాధ్యతలు నిర్వహించడానికి అవకాశం యిచ్చి తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ఆరుకోట్ల ప్రజానీకానికి ఆదర్శప్రాయంగా వుంటారని అందుకు మేము కూడా సహకరిస్తామని మనవిచేస్తూ మిమ్ములను మరొకసారి మనస్ఫూర్తిగా అభినందిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, ఈశాసనసభకు శాసన సభాపతిగా మీరుఏకగ్రీవంగా ఎన్నికఅయినందులకు హృదయపూర్వక ధన్యవాదాలుతెలియ జేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో వుండే ఆరుకోట్ల ప్రజానీకం ఒక క్రొత్త ప్రభుత్వానికి తీర్పు ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రజలకు సంబంధించి అనేక మౌలిక సమస్యల గురించి ప్రతిపక్ష సభ్యులకే కాకుండా అధికార సభ్యులకు కూడా బాధ్యత వుంది. మేము కూడా మా నియోజక వర్గం నుంచి ఎన్నిక అయి వచ్చాము కాబట్టి స్థానిక సమస్యలను శాసన సభా దృష్టికి తెచ్చి ప్రభుత్వం ద్వారా పరిష్కరింపచేయవలసిన గురుతర బాధ్యత సభ్యులపైన వుంది. దానికి మీరు కూడా చేయూతనిచ్చి సహకరిస్తారని ఆశిస్తూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆళ్ళగడ్డ) :- అధ్యక్షా, మొట్టమొదటిగా ఈ 8వ శాసన సభకు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను. ముఖ్యంగా సీనియర్ మోస్ట్ సభ్యులయినటువంటి అనాటి ప్రతిపక్ష పార్టీలు, ఈ నాటి మిత్రపక్ష పార్టీలోని అనేకమంది పెద్దలు ఆ కాలంలో వుండే అయ్యదేవర కాళేశ్వరరావు గారి నాటి నుంచి బి. వి సుబ్బారెడ్డి గారి పిడతల రంగారెడ్డి గారల కాలములో కూడా ఈ సభ ఎంతో హుందాతనంతో వ్యవహరించ బడెనని అన్నారు. ఆ నాడు కాంగ్రెస్ పార్టి అధికారంలో వున్న కాలం గనుక ఆ పార్టీ హుందాతనంతో వ్యవహరించింది. అదే

విధంగా నేడు ఎంతోబలంగావున్న తెలుగుదేశం పార్టీ కూడా అదే హుందాతనంతో సభా కార్యక్రమాలను నిర్వహించగలరని ఆశిస్తున్నాను. సభా కార్యక్రమాలకు మా పార్టీ సంపూర్ణంగా మద్దతునిస్తుంది. ఏడవ శాసనసభా కాలంలో జరిగి నటువంటి కొన్ని సంఘటనలు, మహిళల గురించి సీతాదేవిగారు మాట్లాడారు. ఆ నాడు జరిగిన వ్యవహారాలకు మా పార్టీ ఏ మాత్రం బాధ్యత కాదని మనవిచేస్తున్నాను. మా ఇందిరా కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణంగా మీకు మద్దతు వుంటుందని హామి యిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

జై హింద్

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :- అధ్యక్షా, ఈ ఎనిమిదవ శాసనసభకు తమరు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నికయినందుకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మొత్తం భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రత్యేకత వుంది. ఆంధ్రప్రదేశ్ యొక్క రాజకీయాల, శాసనసభా సమావేశాలవైపు మొత్తం భారతదేశం లోని ప్రజల దృష్టి కేంద్రీకరించబడింది. ఇక్కడవున్న ప్రభుత్వం, కేంద్రంలోవున్న ప్రభుత్వం వేరు వేరు అయినందువల్ల ఏ రకంగా ప్రభుత్వాన్ని నడిపిస్తారనేది ప్రజలు గమనిస్తున్నారు. అందరికీ ఈ శాసనసభ ఆదర్శప్రాయంగా వుండాలంటే దాని బాధ్యత మీమీద వుంది. ఆరకంగా మీరు కృషి చేస్తారని ఆశిస్తున్నాను. శాసనసభ్యులు ఏదయినా విషయం చెబుతున్నారంటే ప్రజలలో వుండే బాధను వారు ఇక్కడ చెప్పుకోలేరు కాబట్టి ఆ బాధను ఇక్కడ వున్న శాసనసభ్యులు అవేదనా రూపంలో మీకు చెప్పుకుంటారు. దానిని మీరు సహృదయంతో తీసుకుని మీ గత జీవితంలో ఒక క్రిమినల్ లాయర్‌గా ఏ రకంగా పేరు తెచ్చుకున్నారో, వున్నటువంటి కేసులు, వచ్చినటువంటి క్లైయింట్స్‌ను ఏ రకంగా సరైన పద్ధతిలో అర్థం చేసుకుని వాదించేవారో అదే రకంగా ఇక్కడ కూడా మా బాధను, మా వెనుకవున్న ప్రజల బాధను అర్థం చేసుకుని న్యాయం చేకూరుస్తారని ఆశిస్తూ మీరు ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మరొకసారి శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. హనుమంతరావు (నూజివీడు) :- అధ్యక్ష మహాశయా, 8వ శాసనసభకు తమరిని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషించదగిన విషయం. మద్దతు తెలిపిన తెలుగుదేశం పార్టీవారిని, ప్రతిపక్షాల వారిని నేను బుద్ధిపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇప్పుడు చాలా మంది సభ్యులు అన్ని విషయాలు ప్రస్తావించారు. గతంలో శాసనసభా కాలంలో ప్రశ్న వేస్తే జవాబురాని సంఘటనలు అనేకం వున్నాయి. ఒకవేళ జవాబు యిచ్చినా చాలా శాంతంగా చెప్పి తప్పించుకోవడం జరిగింది. అందువల్ల పబ్లిక్ ఇంపార్టెన్స్ వున్న ప్రశ్నలను అలవ్ చేయాలని కోరుతున్నాను.

ప్రతిపక్షాలవారికి ఎక్కువ సమయం కేటాయించాలని చాలామంది పెద్దలు మనవి చేశారు. ప్రభుత్వ పక్షానికి తక్కువ సమయం కేటాయించినా ఫరవాలేదన్నారు అది సక్రమంకాదని నేను అనుకుంటున్నాను. మనం అంతా ప్రజలచేత ఎన్నుకోబడినవారము, అనేక సమస్యలు మనముందు వున్నాయి, వాటినన్నింటిని చర్చించవలసిన అవసరం మనకు వుంది కనుక ప్రజలందరికి సంబంధించిన ముఖ్య సమస్యలను చర్చించడానికి అవకాశం అందరికీ యివ్వాలని నేను మనవిచేస్తున్నాను. సభ్యులు కొంతమంది ఒక ప్రశ్నను వేసినప్పుడు, దానికి అనుబంధంగా కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమైనప్పుడు అందరూ మూకుమ్మడిగా లేచి కాలహరణం చేశారు తప్ప ఎవరూ కాలాన్ని సద్వినియోగం చేసుకో లేదు. ఇకముందు అలాంటి సందర్భములు వచ్చినప్పుడు ప్రతిపక్ష నాయకులందరా ప్రశ్నలకు సంబంధం వున్నవారు తప్ప మిగిలావారు లేవకుండా వుండేలాగాను, ఒకవేళ వారు లేచినప్పటికీ, వారిని సముదాయించి కూర్చోపెట్టాలని, అమూల్యమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రస్తుతం గతంలో జరిగిన వివాద సంఘటనల గురించి ముచ్చటించడం సమంజసం కాదనుకుంటాను. ఎవరైనాసరే ప్రజాస్వామ్య విరుద్ధంగా శాసనసభలో ప్రవర్తించినట్లయితే వారిపై తక్షణం చట్టరీత్యా చర్యతీసుకోవాలని, తద్వారా శాసనసభ యొక్క గౌరవప్రతిష్టలను హుందాతనాన్ని కాపాడగలరని ఆశిస్తూ ఈ ఎన్నికకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ పి. వెంకటేశ్వరరావు (హనుమకొండ):- అధ్యక్షా, ఈ రోజు శాసనసభకు మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయిన ఈ తరుణంలో మీకు నా తరఫున, మా హనుమకొండ నియోజక వర్గ ప్రజల తరఫున హార్దిక శుభాభినందనలను తెలియజేస్తున్నాను. ఎందరో మహానుభావులు మీ గురించి ఎన్నెన్నో విషయాలు చెప్పారు. అవన్నీ విన్న తరువాత మీ గురించి ఏమి చెప్పడానికి పదజాలం దొరకడంలేదు. నేను ఒకమాట చెప్పదలచుకున్నాను. అన్నగారి కీర్తిగురించి విన్న తరువాత, వారి సిద్ధాంతాలు తెలుసుకున్న తరువాత, వారి పిలుపునను సరించి, యువకులమైన మేము వెనుకా ముందు ఆలోచించకుండా ప్రజల సేవ చేద్దామనే వుద్దేశ్యంతో ఈ పార్టీలో (తెలుగుదేశం) చేరినాము. ఎన్నిక అయినాము. ఈ తరుణంలో మీరు ఎలా ప్రవర్తించాలో చెప్పగలిగిన స్థితిలో మేము లేము. పేరుగాంచిన స్పీకర్సు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు, శ్రీ పి. రంగారెడ్డిగారు, శ్రీ వి. బి. సుబ్బారెడ్డిగార్ల గురించి గౌరవనీయ సభ్యులు కొందరు చెప్పారు. కాని వారి గురించి మాకు తెలీదు. చాలామంది యువకులం మొదటిసారిగా అసెంబ్లీలో ప్రవేశించాము. మేము మీకు చెప్పదలచుకొన్నది ఒకటే- రానున్న తరుణంలో కొత్త స్పీకర్ ఎన్నిక అయినప్పుడు శ్రీ జి. నారాయణరావుగారి మాదిరిగా మేము కూడా ప్రవర్తించాలి- అనే విధంగా మీ ప్రవర్తన వుండాలని మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యమ్. కాశిరెడ్డి (కనిగిరి):-అధ్యక్షా, మీరు ఈ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయం. గౌరవనీయ సభ్యులు చాలా విషయాలు చర్చిం

చారు. గత శాసనసభ అనుభవాలను దృష్టిలో వుంచుకుంటే, మా హృదయాలను కలచి వేసిన సంఘటనలను గురించి జ్ఞాపకం చేసుకుంటే, హృదయాలు జలదరిస్తున్నాయి. అలాంటి అనుభవాలు, సంఘటనలు పునరావృతం కాకుండా మీరు హుందాగా సభా వ్యవహారాలను నడిపించాలని కోరుతున్నాను. గత శాసనసభలో కొత్తవారం, యువకులము అయిన మేము ఉత్సాహంతో ఉరకలువేస్తూ శాసనసభలో ప్రవేశించాము. అప్పటి శాసన సభా స్పీకర్ వ్యవహరించినతీరు మాకు చాలా అసంతృప్తిని కలిగించింది. ఆనాటి జుగుప్సాకర సంఘటనలు పునరావృతం కాకుండా, ఈ శాసనసభలో హుందాగా సమయ స్ఫూర్తితో, ధైర్య స్థైర్యాలతో వ్యవహరించాలని కోరుకుంటూ, ప్రముఖులు అలంకరించిన ఈ స్థానంలో వారి సరసన మీరు ఎదగాలని కోరుకుంటూ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి సరోజ వరద (పెక్కూరి) :- గౌరవనీయ అధ్యక్షా, తమరు ఈ ఎనిమిదవ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, అన్నగారు నందమూరి తారక రామారావుగారు స్పీకర్‌గా మీ పేరును ప్రతిపాదించడం, మీరు అధ్యక్ష పదవిని అలంకరించడం, మాకు ఎంతో గర్వకారణంగా, ఆనందంగా వుంది. మీ గురించి ఇప్పటివరకూ చాలామంది పెద్దలు చెప్పారు. మీరు ఈ శాసనసభా హుందాతనాన్ని పాటిస్తూ, న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి మన శాసనసభ పేరు ప్రఖ్యాతులను భారతదేశం అంతటికీ వ్యాపింపజేస్తారని, ముఖ్యంగా స్త్రీల హక్కులు, సమస్యలు గురించి చర్చ వచ్చినప్పుడు మీరు వాటికి ప్రాధాన్యం యిస్తారని, అట్టడుగు వర్గాలవారికి, గ్రామీణ ప్రజలకు, పేదవారికి తగిన ప్రాధాన్యం యిస్తారని, సకలపక్ష సభ్యులకు సమానావకాశాలు కల్పిస్తారని, తద్వారా మనం అనేక సమస్యలను పరిష్కరించుకొనగలిగిన మన ఆంధ్రదేశాన్ని ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్లే అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ, మీకు మా పార్టీ తరఫున ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎంతోకాలం మీరు ఆరోగ్యంగా ఉండి సమస్యలను న్యాయంగా నిష్పక్షపాతంగా పరిష్కరించాలని కోరుకుంటూ మరొకసారి మిమ్ములను, మన నాయకులైన శ్రీ నందమూరి తారకరామారావుగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇంతటితో శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి):- అధ్యక్షా, మీరు 8వ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికకావడం చాలా సంతోషం. మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఎన్నో ఆశలతో, ఆశయాలతో ప్రజలు మిమ్మల్ని ఎన్నుకొని ఈ శాసనసభకు పంపించారు. వారి సమస్యలనుగురించి, సంక్షేమం గురించి, కష్టసుఖాలను గురించి మీ ముందు చెప్పుకునే అవకాశం ఎక్కువగా మీరు కల్పించాలి. మేము ఈ శాసనసభకు కొత్తగా ఎన్నికయినవాళ్ళం, ఎక్కువ అనుభవంలేని వాళ్ళం. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీకన్నా ప్రతిపక్షాలకు ప్రాముఖ్యత ఎక్కువగా ఇవ్వాలి, కనుక మీరు మాకు ప్రభుత్వ

చర్చలగురించి సద్విమర్శలుచేసే అవకాశం యివ్వాలని కోరుతున్నాము. మీరు ఈ అధ్యక్ష స్థానంలో రాష్ట్ర చరిత్రలోనే ఒక సముచితమైన స్థానం లభించాలని భగవంతుని కోరు కుంటూ, ఈ సభకు న్యాయం చేయాలనికోరుకుంటూ నాకు ఈ అవకాశం లభించినందుకు సంతోషిస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి (ఖైరతాబాదు) : అధ్యక్షా, మీరు 8వ శాసనసభకు స్పీకర్‌గా ఎన్నుకోబడినందుకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. మీరు హైద రాబాదు పట్టణానికి ఏంతో సేవ చేశారు. విద్యార్థి దశలో, ముఖ్యంగా ప్రత్యేకంగా తెలం గాణా రాష్ట్రం రావాలని పోరాడి జైలుకు వెళ్ళినవారు. నేను మనవి చేసేది ఏమనగా 7వ శాసనసభ ఒకటిన్నర సంవత్సరాలలో రద్దయిన విధంగా కాకుండా ఈ శాసన సభకు మళ్ళీ సంవత్సరానికే తిరిగి ఎన్నికలు రాకుండా, ప్రజల సమస్యలు తీర్చే విధంగా ప్రభుత్వ పక్ష సభ్యులకు సలహాలు యివ్వగలరని. ఇంతకు ముందు సోదరీమణిగారు మాట్లాడుతూ, ఇంతకు ముందు 7వ శాసనసభలో మహిళల ప్రవర్తన సరిగా లేదని అది మహిళలకు నల్లమచ్చ అని అన్నారో దానిని గురించి చెబుతాను. ఆ సోదరిమణులే అసెంబ్లీనడచి నప్పుడు ఎంతో పొగడినారు. కొబ్బరికాయ కొట్టి తలమీద నీళ్ళు చల్లుతున్నారు. వారే అసెంబ్లీ హాలులో గాజులు విసరిన సంగతిని కూడా పేపర్‌లో చదివినారు.

10-30a.m అటువంటిది ఈ సోదరీమణులు చేయకుండా వుంటారని ఆశిస్తున్నాను. ప్రజాసమస్య లను, కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి తగిన సమయాన్ని యివ్వాలి. పాత పట్టణంలో జరిగే అల్లర్లగురించి చర్చించడానికి తగిన అవకాశాన్ని ఇవ్వాలి ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ప్రమాణ స్వీకారంచేసినా పాతపట్టణంలో అల్లర్లు జరుగుతూ వుంటే ఇక్కడ ప్రమాణస్వీకార ఉత్సవాలను అతి వైభవంగా జరుపుకోవడం చాల శోచనీయం. అది అంత బాగా అన్పించదు. ప్రజాసమస్యలను చర్చించ డానికి తగిన సమయాన్ని కేటాయించగలరని ఆశిస్తూ భగవంతుడు మీకు ఆయురారో గ్యాలు ప్రసాదించాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

SRI MOHD. BASHEER BABUKHAN (Bodhan) :- Mr. Speaker, Sir, I take this opportunity to congratulate you on your election as the Speaker of this august House unanimously. I feel that you are the most suitable person to occupy this high Chair. May God give you the wisdom and patience to conduct the proceedings of this House in the most exemplary manner.

Sir, like myself there are many new-comers to this august House. I hope we would be given a fair opportunity to participate in the debates of the House so that we may learn the procedures with your guidance and cooperation. We shall also

give our whole-hearted cooperation to you in the conduct of the business of the House in the most dignified manner it deserves. Thank you.

శ్రీ పి. శివా రెడ్డి (జమ్మలమడుగు) : అధ్యక్షా, తమరు ఏనిమిదవ శాసనసభకు శాసనసభా పతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు సంతోషిస్తున్నాను. మిమ్ములను మన సారా అభినందిస్తున్నాను. నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. తమ రాజకీయానుభవము తమరు హైదరాబాదు నగరానికి చేసిన సేవల గురించి సోదర సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. గత శాసనసభ కాలములో జరిగిన విషయాలను చెబుతూ శాసనసభాపతిగా తమ పైన గురుతరమైన బాధ్యత వుందని గుర్తు చేయడం సమంజసముగా ఉండదు. సభాకార్య క్రమాలలో పాల్గొనడానికి వారికి తగినంతసమయం కావలసినదన్నారు. వారే కాకుండా మేము కూడా శాసనసభ్యులుగా ఎన్నికయినా వారమే. మా నియోజకవర్గాల ప్రజల సమ స్యలను కూడా ప్రభుత్వదృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంటుంది దానికి మాకు కూడా తగిన అవకాశాన్ని కలుగచేయాలని కోరుతూ దానికి మాకు కూడా తగిన సమయాన్ని కేటాయిస్తారని ఆశిస్తున్నాను.

గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ 7వ శాసనసభా కాలములో జరిగిన దుర దృష్టకర సంఘటనలకు పాలకపక్షముయొక్క బాధ్యత అని, వారికేలాంటి బాధ్యత లేదని చెప్పారు. ఆ దురదృష్టకర సంఘటనల వెనుక ఎవరి హస్తం ఉందనేది కేవలం 6 కోట్ల ఆంధ్రప్రజలకే కాక యావత్తు భారతదేశ ప్రజలకు తెలిసిన విషయమే. ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున కూడా అల్లర్లు చెలరేగినవని గౌరవసభ్యులు చెప్పారు. ఇంతకుముందు ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేసిన రోజున కూడా అల్లర్లు చెలరేగిన సంగతి వారు గుర్తుచేసుకోవాలి. సభాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడానికి మీకు భగవంతుడు దైర్యస్థయిర్యాలు ప్రసాదించాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు 1) : అధ్యక్షా, తమరు శాసన సభా సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మైనారిటీ ప్రజల తరఫున ఎన్నికయిన నేను మా శుభా కాంక్షలు తెలియచేస్తున్నాను, మైనారిటీ వర్గాల సమస్యలను ఈ సభాముఖముగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే మా ప్రయత్నములో మాకు తగినంత అవకాశాన్ని, సమయాన్ని కేటాయించగలరని ఆశిస్తున్నాను. పెద్దలు ఓంకార్‌గారు చెప్పినట్లుకాకుండా సంకల్పము వుంటే ఏ పక్షానికి చెందిన సభ్యులైనప్పటికి అట్టడుగు ప్రజానీకం, మైనారిటీ వర్గాల వారి సమస్యల పరిష్కారములో తమ పూర్తి సహకారం అందించగలరని ఆశిస్తున్నాను. మీరు మమ్ములను ఆశీర్వదించి సహకారం అందచేస్తే సక్రమంగా అట్టడుగు ప్రజానీకపు సమస్య లను ప్రభుత్వదృష్టికి తేవడానికి ప్రయత్నం చేస్తాము. ఈ విషయంలో మాకు మీ సహ

కారము కావాలని కోరుతూ మీరు ఏకగ్రీవంగా సభాపతిగా ఎన్నికైనందుకు మరొకసారి నా అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, ఈరోజున మీరు 8వ శాసన సభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మాపార్టీ నాయకులు విద్యాసాగరరావుగారు తమకు అభినందనలు తెలియచేశారు. నేను నా నియోజకవర్గం వర్ధన్నపేట ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. కొంతమంది పాలపక్ష మిత్రులు మాట్లాడుతూ ప్రతిపక్షాలు, మిత్రపక్షాలలో సమానంగా వారికి కూడా సమయాన్ని కేటాయించాలని చెప్పడం జరిగింది. పాలసీ మేటర్స్‌ని చర్చించి, నిర్ణయించే సందర్భంలో పాలకపక్షంవారికి ఎక్కువ అవకాశం దొరుకుతూ వుంటుంది. ప్రభుత్వం చేసే పాలసీమేటర్స్‌కి సంబంధించినమంచిచెడ్డలను ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి ప్రతి పక్షాలకు, మిత్రపక్షాల సభులకు ఎక్కువ అవకాశాన్ని కలుగచేయడానికి వీలుగా రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లు ప్రతిపక్షాలకు, మిత్రపక్షాలవారికి 90 శాతం అవకాశం యివ్వడం సబబుగా వుంటుంది. పాలకపక్షంవారికి అసలు సమయం ఇవ్వవద్దనికాదు. మిగతా 10 శాతం సమయాన్ని వారికి యివ్వవచ్చు. ఈ విషయంలో మీరు మీ బాధ్యతను నిర్వర్తించి న్యాయాన్ని చేకూరుస్తారని ఆశిస్తున్నాను. బయట ప్రజలకుజరిగే అన్యాయాలకు సంబంధించి వివిధ ఫోరమ్స్‌లో న్యాయం దొరకని పరిస్థితులలో ప్రజలు అతివాదం వైపు మొగ్గు చూపే పరిస్థితి కలుగుతోంది. ప్రజా సమస్యలను సభాముఖముగా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే సందర్భంలో ప్రతిపక్షాలవారికీ, మిత్ర పక్షాలవారికీ, మిత్ర పక్షాల వారికి ఎక్కువ సమయాన్ని కేటాయించి సమస్యలను పరిష్కరించడంద్వారా ప్రజలలో అతివాద ధోరణిని తగ్గించే ఆలోచనకు వీలుగా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

ప్రజాస్వామిక విలువలపై నమ్మకం పోయే ఈ నాటి పరిస్థితులలో న్యాయం జరగడం లేదు. ఈవిషయాన్ని దృష్టిలోపెట్టుకొని రాము అందరికూన్యాయం కలుగచేస్తారనే నమ్మకం మాకుంది. బార్ కౌన్సిల్‌కు మీరు నిలబడ్డప్పుడు వరంగల్ నుండి తమకు మేము సహకరించిన సంగతి మేము మరచిపోలేము. తెలంగాణా ఉద్యమములో తాము జరిపిన పోరాటం, న్యాయవాదిగా తమ సమర్ధత మేము మరచిపోలేము. ఈ నాడు మీరు ఈ సభకు అధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు మా వర్ధన్నపేట ప్రజల తరపున తమకు నా అభినందనలు తెలుపు కొంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్హాపూర్) :- అధ్యక్షా, మీరు ఈ నూతన శాసన సభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు నా హార్దికమైన అభినందనలు తెలియచేస్తున్నాను. వ్యక్తిగతంగా మీతో నాకు చిరకాలంగా పరిచయం వుంది. విద్యార్థి దశలోనే మీరు అనేక ఉద్యమాలలో చాలా చురుకుగా పాల్గొని పోరాటం సలిపిన వ్యక్తులు. ప్రజల దైనందిన సమస్యల పట్ల, భవిష్యత్తు గూర్చి తాము కన్న కలలూ విద్యార్థిదశలో

తమతోగల సంబంధం వల్ల నాకు తెలుసు. చరిత్ర గమనం శరవేగంతో సాగిపోతున్నది. జీవితాలలో చాలా ఒడుదుడుకులు వచ్చాయి. మీరు ఆశించిన ఆశయాలు ఇంకా నెరవేర లేదు. మీరు తలపెట్టిన కార్యక్రమాలు ఇంకా పూర్తికావలసినవి వున్నాయి. అదృష్ట వశాత్తూ మీకు వున్న శక్తిసామర్థ్యాలు ప్రదర్శించటానికి, మీలోగల మేధా సంపత్తులను ఉపయోగించటానికి ఈనాడు మీకు అవకాశం లభించింది. అందుకు నాకు చాలా సంతో షంగా వుంది. ఈనాడు మీరు చాలా గురుతరమైన బాధ్యతను నిర్వర్తించవలసివుంది. ఎన్నో పర్యాయాలు సభాపతిగా ఈ శాసనసభలో అగ్ని పరీక్షకు గురికావలసివస్తుంది. మీలో ఆవేశం పుట్టకతో వచ్చింది. ఆ ఆవేశాన్ని ఉరకలు వేయనీయకుండా, దానిని అదుపులో పెట్టుకొని వ్యవహరించవలసిన సంఘటనలు ఏర్పడుతూవుంటాయి. ఈ శాసనసభలో ఒకసారి హేతువాదంతోకూడిన విమర్శలు, ఒకసారి హేతువాద విరుద్ధమైన విమర్శలు వస్తూవుంటాయి. బాధ్యత గల నాయకులు తమ ఉనికిని మరిచి ప్రవర్తించిన దురదృష్టకరమైన సంఘటనలు ఇక్కడనేను చూశాను. మీ సహనాన్ని పరీక్షించే సంఘ టనలు అనేకం రావచ్చు. తాము సహనం కోల్పోయి ఆవేశానికి గురి అయితే బహుశా సభాకార్యక్రమాలకు భంగం కూడా కలుగవచ్చు. అందువల్ల మీలో సహజంగా వున్న ఆవేశ దావాగ్నిని అదుపులో పెట్టుకోవలసిన సమయం ఆసన్నం కావచ్చును. అందుప న్యాయవాదిగా గతంలో తమకు వున్న అనుభవం తోడ్పడవచ్చు. ఈనాడు అధికార పక్షంవారితో మిత్రపక్షంవారు కలసి మాకు శత్రుపక్షంగా మార్చి ఇక్కడ మమ్మల్ని బాధపెట్టే అవకాశం వుంది. అప్పుడు మీరు మాకు రక్షకులు కావాలి. వారు మమ్మల్ని భక్షించకుండా మమ్ములను రక్షించే బాధ్యతను తాము తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధికారపక్షం, మిత్రపక్షం కలసి వారిని భక్షించే సమస్యలేదు. ఆ సమస్య ఉద్భవించనే ఉద్భవించదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :- రాజేశ్వరరావుగారు పెద్దలు, అనుభవజ్ఞులు, కాకలు తీరిన రాజకీయ సమర యోధులు. వారిచ్చిన హామీకి నా కృతజ్ఞతలు తెలుపు తున్నాను. అయినా మా పార్టీలో కూడా చాలా అనుభవం గడించిన కార్యకర్తలు వున్నారు. విధేయులైన, క్రమశిక్షణ గల కాంగ్రెసువాదులు వున్నారు. ఈనాడు అధి కార పక్షంవారు తీసుకువచ్చే ఏ సంస్కరణగాని, ఏ ప్రయోగంగాని విమర్శనా దృష్టితో, నిర్మాణాత్మక దృష్టితో పరిశీలించి, పరిశోధించి మా సంపూర్ణ సహకారం ఇవ్వటానికి మేము సర్వసిద్ధంగా వుంటామని హామీ ఇస్తూ మీకు మిత్రుడుగా, కాంగ్రెసుపార్టీ సభ్యునిగా మీకు మరొకసారి నా అభినందనలు అందచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి (వాయల్పాడు) : అధ్యక్షమహాశయా, తమరు ఏకగ్రీవ ముగా ఎన్నిక అయినందుకు నా తరపున మా పార్టీ తరపున ప్రత్యేకంగా అభినందిస్తు న్నాను. తమరు అధికారపార్టీ తరపున ప్రతిపాదించబడినప్పటికి కూడ , యీ నాడు ఏకగ్రీవంగా ఎన్నిక అయిన తరువాత మొత్తం శాసనసభకు సంబంధం

చిన వ్యక్తి. మొత్తం శాసనసభకు తమరు అధ్యక్షులు. ప్రతిపక్షం స్వపక్షం అనే భావం లేకుండా మీరు హుందాతనంగా ప్రవర్తిస్తారనే నమ్మకం మాకు వుంది. అన్నిపార్టీలను కలుపుకొని- అన్నిప్రతిపక్షాలను, స్వపక్షాన్ని కలుపుకొని-సక్రమంగాతీసుకుని పోతేనే ఈ శాసనసభ సక్రమంగా జరుగుతుందని మీకు తెలుసు. అందుకని ఎన్నో ప్రజాసంబంధ మైనటువంటి విషయాలలో ముఖ్యంగా ప్రతిపక్షాలకు ఎక్కువ అవకాశం యిచ్చి ఎక్కడయినా ప్రభుత్వ పక్షములో పొరపాట్లు జరిగితే మందలించవలసిన బాధ్యత శక్తి గల ఆ సీటు మీది. అందుకే స్పీకరుగా మీరు హుందాతనంగా ప్రవర్తిస్తారని, కేవలం ఒక పార్టీ వ్యక్తిగా గాకుండా యీ సభలో అందరికి సంబంధించిన వ్యక్తిగా ప్రవర్తిస్తారనే నమ్మకం మాకు వుంది, మీరు హుందాతనంగా యీ సభను నడపడానికి మేము సహకరిస్తామని చెబుతూ మీరు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ హెచ్. బి. నర్సెగౌడ్ (మడకసిర) : అధ్యక్షా, తమరు యీ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ప్రతి శాసనసభ్యుడు గర్వించదగ్గ విషయం. తమరు యీ సభాపూర్వకంగా చెప్పడంగాని నేర్పడం గాని అవసరం లేదు. ఎందుకంటే గత సెప్టెంబర్ లోని అనుభవం ఒక పాఠం. అప్పుడు మీరు శాసనసభ్యులు కాకపోయినా అప్పటి ప్రోటెం స్పీకర్స్ నేర్పిన పాఠమే విద్యాభ్యాసంగా పరిణమిస్తుంది. ఎందుకంటే మూడు రోజులలో ముగ్గురు ప్రోటెం స్పీకర్‌ను చేసుకోవలసి వచ్చింది. వారు చేసిన మహాకార్యాలు ప్రతి ఒక్కరికి తెలుసు. మైకులు విరుస్తున్నా కూడ స్పీకరు గారు కండ్లు మూసుకొని వున్నారు దుర్భాషలాడినప్పటికి స్పీకరుగారు నోరు మూసుకొని వున్నారు. చట్టం వున్నా, హుందాతనం చూపించబడకుండా ఆనాటి ప్రోటెం స్పీకర్సు ఒక పాఠం నేర్పించి వున్నారు అటువంటి పాఠాన్ని ముందు చేయకుండా చూడాలి. ఎందుకంటే యీనాడు యిక్కడ నూటికి 95 మంది యువకులు వున్నారు. యువకులు ముందుకు రావాలంటే మంచి గుణగణాలు నేర్చుకోవాలి. అటువంటి యువకులను ప్రోత్సహిస్తూ ఇదివరలో జరిగినటువంటి సంఘటనలు జరగాకుండా చూడాలి. అందరితో సహకరించి సత్సాంప్రదాయాలను నెలకొల్పాలని మనవిచేస్తున్నాను. పోతే ఎప్పుడైనా తుఫానులు, కరువులు లాంటి కెలామిటీస్ ఏర్పడినపుడు ఒక గంట డిస్కషన్ అనిగాకుండా కాలపరిమితి చేయకుండా రెండు మూడురోజులు అయినా కూర్చుండి ప్రతి పాయింటును చర్చించి తగిన చర్యలు తీసుకునేట్లు చూడాలి. రాత్రి 12 గంటలు అయినా సభ్యులు కూర్చుంటారు. సమయంలేదని సభ్యులను మాట్లాడనివ్వని పరిస్థితి వుండకూడదు. ఎన్ని ప్రశ్నలు వచ్చినా సభముందు వుంచి తగు చర్య తీసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. తమకు ఎడ్వోకేటుగానే గాకుండా రాజకీయ వేత్తగా భాగ్యనగరములో భాగ్యవంతుడిగా పేరువుంది. ఆ పేరు నిలబెట్టుకోడానికి యీ సభను హుందాతనంగా నడపడానికి మీకు ఆ వేంకటేశ్వరుడు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తూ మరొకసారి మీకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

شری محمد ابراہیم بن عبداللہ مسقطی - عالی جناب معزز اسپیکر صاحب
میں اور میری پارٹی کی جانب سے دلی مبارکباد دیتا ہوں کیونکہ آپ اس تعلق
سے بہت دلچسپی رکھتے ہیں جب کبھی بھی اولڈ سٹی میں فرقہ وارانہ فسادات
ہوتے ہیں تو آپ ہمیشہ اولڈ سٹی کا دورہ کرتے ہیں - یہ بڑی خوشی کی بات
ہے کہ آپکو اس عہدہ پر فائز کیا گیا ہے - اور اب ططا اولڈ سٹی کے علاقہ کو
کرفیو سے نجات ملی ہے - معزز چیف منسٹر جب کبھی بھی حلف لیتے ہیں
یہاں کے لوگوں کو اس جلسہ میں شریک ہونے کا موقع نہیں ملتا - ہمیں بھی
خوشی تھی کہ اس حلف برداری کے جلسہ میں شریک ہوتے - لیکن اولڈ
سٹی میں کرفیو ہونے کی وجہ سے یہاں کی عوام شریک نہیں ہوسکے - آپ
اسپیکر بنتے ہی اولڈ سٹی میں سکون ہوگیا ہے - اور دوسری بات یہ ہے کہ
آپ اولڈ سٹی کے تعلق سے دلچسپی لیں اور یہاں کے فرقہ پرست پولیس آفیسرس
کو تبدیل کردیں تاکہ اولڈ سٹی میں سکون ہوسکے - یہ سب اولڈ سٹی کی
عوام کی جانب سے گذارش ہے کہ ان فرقہ پرست پولیس سے نجات دلائیں - تاکہ
ہم لوگ بھی آپ کے برابر شریک ہوسکیں - اور میں اس سے زیادہ وقت لینا نہیں
چاہتا - اللہ تعالی نے آپکو یہ کرسی نوازی ہے جب کبھی اقلیتوں کے تعلق سے
جو کچھ بھی مسائل اٹھائے جاتے ہیں آپ ہمیں وقت دیں - میں اور میری
پارٹی کی جانب سے پھر ایک بار دلی مبارکباد دیتا ہوں - ہم سب آپکے
ساتھ تعاون کرینگے -

SRI K. VIDYADHARA RAO (Chintalapudi) ;- Hon. Speaker, Sir, I take this opportunity to congratulate you on your unanimous election to the august post of the Hon. Speaker by all sections of this VIII Assembly. I need not highlight your qualities, Sir. It is a praise come from all sections of the Legislators and this itself is a proof of their unanimous choice and their unanimous support on your election. As it has already been brought to the notice that the question-hour provided in this Assembly is not sufficient to highlight the injustices done to various cross-sections of the people or injustices in regard to development of various parts of the State, it need to be brought to your notice now. Only if proper opportunity is given during the question-hour the august House could be informed and the issues could be discussed-the various injustices done or the backwardness of the various parts of the State.

2—7

Moreoever, as it has been high-lighted in the speeches of various Members with regard ro the unfortunate incidents that took place in the previous Assembly, I would like to bring to the notice of the various opposition parties and the friendly parties that the behaviour of the Members of the previous House itself was an eye-opener in the Election that took place in the March.

11-00a.m

The people of Andhra Pradesh have clearly stated that they wanted to represent their views and problems but not to waste their valuable time in thts House because there are various problems for the development and progress of the State. They do not want to waste their valuable time here by unnecessarily spoiling the image of the House. I would like to bring to your notice and advise you that you should not allow unnecessary incidents to be dragged, so that the decorum of the House is maintained and vicious, mischievous activities are nipped in the bud, so that the respect of the House is nct questioned or challenged.

I thank you for giving me this opportunity and I once again congratulate you for being elected unanimously as Hon'ble Speaker. Thank you.

శ్రీ పి. జనార్ధనరెడ్డి : పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఈ తెలుగుదేశం పార్టీ సభ్యులుయీ సభలో బ్యాడ్జీలు పెట్టుకొని రావచ్చునా?

మిష్టర్ స్పీకర్ : ఆ విషయం తర్వాత చూద్దాము.

శ్రీ పి, జనార్ధనరెడ్డి : చూద్దామంటే కాదు. ఇంతకుముందు యెప్పుడు అ విధంగా ఎలాచేయలేదు. ఇప్పుడు తమరు ఎలాచేస్తున్నారు.

మిష్టర్ స్పీకర్ : ఎలా చేయడంకాదు....

గౌరవ సభ్యుడు : మా యిష్టం వచ్చినట్లు పెట్టుకుంటాము. బ్యాడ్జీలు పెట్టుకుంటాం చొక్కాలు తొడుక్కుంటాము యేమైనా పెట్టుకోవడానికి మాకు అధికారం ఉంది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు : సభలో బ్యాడ్జీలు పెట్టుకొని రావచ్చునా? లేదా అనేది తమరు రూలింగు యివ్వాలి.

మిస్టర్ స్పీకర్ : తక్కువ సమయం ఉంది. వేరే బిజినెస్ ట్రాన్సాక్ట్ చేయాలి. డిప్యూటీ స్పీకర్ ఎలక్షన్ కూడా ఉంది. చాలా మంది మాట్లాడవలసి ఉంది. తర్వాత తీర్పు యిస్తాను. సభకు అంతరాయం కల్గించకుండా ఉంటే బాగుంటుందని మనివి చేస్తున్నాను.

శ్రీ రచ్చా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల): అధ్యక్షా సభ్యులందరియొక్కటంలో తమరుసభాపతిగా యేకగ్రీవంగా యెన్నిక అయినందుకు హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. తమరు న్యాయవాదిగా ఒక పక్షానికి సంబంధించి వాదించడం జరిగింది. కాని యీస్థానానికి రావడం వల్ల ఒక పక్షంతో సంబంధం లేకుండా అందరికి న్యాయం జరిగేటట్లు నిష్పక్షపాతంగా వ్యవహరించవలసిన అవసరం ఉందని తమకు చెప్పవలసిన అవసరం లేదు ఈ సభా కార్యక్రమాలలో ప్రజా బాహుళ్యానికి ఉపయోగపడే విషయాలు వచ్చినప్పుడు వీటిని గురించి సభ్యులు చర్చించడానికి యెక్కువ సమయం యివ్వాలి. నేను కీర్తిశేషులు బి. వి. సుబ్బారెడ్డిగారి గ్రామం నుంచి యెన్నికయి వచ్చినాను. కనుక వారితో నాకు సంబంధం ఉంది వారు స్పీకరుగా హుందాతనంగా వ్యవహరించినారు. తమరు కూడా వీరి ఆదర్శాన్ని పాటించి మంచి పేరు తెచ్చుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంకయ్య :- అధ్యక్షా, తమరు యీ సభకు సభాపతిగా యేకగ్రీవంగా యెన్నికయినందుకు నా ధన్యవాదాలు తెలుపుతూ యీ సభలో జరిగే కార్యక్రమాలకు సరియైన న్యాయం కలిగించి మాకు ధైర్య సాహసాలు చేకూరుస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్) :- అధ్యక్షా, తమరు యీ ఉన్నతమైన స్థానానికి యేకగ్రీవంగా యెన్నిక కావడం యిది ఒక విశిష్టతతో కూడిన విషయం ఈ విషయం గురించి మా పార్టీ నాయకులు శ్రీ రాజేశ్వరరావుగారు క్షుణ్ణంగా చెప్పడం జరిగింది. ఈనాడు మన రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించవలసిన అవసరం యెంతో ఉంది. ఈనాడు చాలామంది సభ్యులు క్రొత్తవారు వచ్చినారు. ఏ వివాదకరమైన సమస్య వచ్చినా సభ్యులు యీ సభలో చర్చించడానికి అవకాశం కల్పించి దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి తోడ్పడాలని కోరుతున్నాను. అంతేకాకుండా రైతులు సమస్యలు కాని, యే సమస్యలు అయినాకాని సభ్యులు యీ సభలో చర్చించడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అవకాశం కల్పిస్తారనే విశ్వాసం మాకు ఉంది. మిత్రపక్షాలుగా ఉన్న మేము కనస్ట్రక్టివ్ అపోజిషన్‌గా పనిచేసి మన 6 కోట్ల ఆంధ్ర ప్రజానీకం సమస్యలను తమ దృష్టికి తీసుకవచ్చి చర్చించడానికి అవకాశం కల్పిస్తారనే సంపూర్ణమైన విశ్వాసం ఉందని తెలియచేస్తూ తమ యేకగ్రీవ యెన్నికకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ (మాడుగుల) :- అధ్యక్షా, తమరు యీ సభకు సభాపతిగా యేకగ్రీవంగా యెన్నికయినందుకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు అందచేస్తున్నాను. తమ గుణగణాలు గురించి చాలామంది గౌరవ సభ్యులు చెప్పినారు. 7వ శాసనసభ చివరలో జరిగిన దుస్సంఘటనలు గురించి ఆలోచించాలి. ఆ తర్వాత యెన్నికలు జరిగినాయి. ఆ

యెన్నికలలో ఆ తెరముందు అటువంటి సంఘటనలకు కారకులయిన వారినందరిని తెర వెనుకకు పంపించిన సంగతి మనకు తెలిసినదే. ఆ తెర వెనుక ఉండి యెవరయితే ఆడించి నారో వారికి యెన్నికలలో తగిన గుణపాఠం చెప్పిన విషయం మనకు తెలిసినదే. తెలుగు దేశం పార్టీ వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ కీర్తి భారతదేశంలోనే రాకుండా ప్రపంచ మంతా వ్యాపింప చేయాలనే ఆలోచన ఉంది. మరియు మన ఆంధ్రరాష్ట్రంనుంచి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు స్పీకరుగా ఉండి ఉన్నతస్థానాన్ని అలంకరించి కీర్తి ప్రతిష్టలు సంపా దించినారు. అటువంటి స్థానాన్ని అలంకరించిన తమరు కూడా కీర్తి ప్రతిష్టలు పొందు తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :- అధ్యక్షా, తమరిని 8వ శాసనసభకు సభా పతిగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఎన్నుకొన్న విషయం అభినందించదగినదని మనవి చేస్తూ, అందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత ఏడు శాసనసభ సమావేశాలలో చాలామంది పెద్దలు చాలా విషయాలు చర్చించారు. వాటిల్లో మంచివాటిని అనుభవంలోకి తీసుకొన్నాము. ఎనిమిదవ శాసనసభ దీనియొక్క పవిత్రత, దీనియొక్క మాయని గురు తరమైన బాధ్యత ఆరుకోట్ల ప్రజానీకానికి ప్రాతినిధ్యము వహించే శాసనసభ్యులపై వుం టుంది. ఏ పార్టీకి చెందిన సమస్యలైనప్పటికీ, వాటిని క్షుణ్ణంగా పరిష్కరించి, రాష్ట్రాంగా నికి తోడ్పడవలసిన అవసరము ఎంతయినా వుందని మనవి చేస్తున్నాను. కూడు, గుడ్డ, వుండటానికి నీడలేక 52 శాతం దారిద్ర్య రేఖకు దిగువన వున్నారు. వీరి సమస్యను ముందు పరిష్కరించాలి. ఇప్పటికి వీళ్ళకు సరియైన పద్ధతిలో స్వాతంత్ర్యముద్వారా సాధించిన ఫలితాలను అందించడంలో విఫలం అయినారని అనడంలో అతిశయోక్తిలేదు. వీరి పురోభి వృద్ధికై వేయుచున్న ప్రశ్నల విషయంలోగాని, తీర్మానాల విషయంలోగాని కొన్ని యిబ్బం దులు ఎదుర్కొంటున్నాము. ప్రశ్నలువేసి పంపిస్తే సంతకము లేదనియో, పొమ్ము లేదనియో త్రిప్పిపంపుతున్నారు. అలా త్రిప్పి వాపసు పంపకుండా తమరు బహు బాగా ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను. రైతులను వారు పండించే ధాన్యానికి గిట్టుబాటు ధర లేకపోవడంవల్ల, వారి పరిస్థితి అమ్మబోతే అడవి, కొనబోతే కొరవిలాగా తయారైంది. దీన్ని బాగుచేయటానికి గురుతరమైన బాధ్యతలు మీమీద వున్నాయి. 20 శాతం ప్రజలు మాత్రమే ఆరోగ్యంగా వున్నారు. మిగిలినవారందరూ అనారోగ్యముతో బాధపడుతున్నారు. మేము యిచ్చిన ప్రశ్నలుగాని, నోటీసులుగాని, మా పక్షము, మీపక్షమని లేకుండా, ఈ సమస్యలను పరిష్కరించే విషయంలో ఎంతయినా అవకాశము కలిగించడానికి న్యాయమైన సమయాన్ని కేటాయించాలని తమరినికోరుతూ తమరికి హృదయపూర్వకంగా అభినంద నలు మరొకసారి తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :- సమయం చాలా తక్కువగా వుంది. ఇంకనూ కొందరు సభ్యు లున్నారు. సమయంలేదు డిప్యూటీ స్పీకర్ ఎన్నికకూడా వుంది. కాబట్టి నేను మాట్లాడు

తున్నాను. నేను ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నాకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రతిపక్ష సభ్యులు, ఇతర సభ్యులందరు నన్ను ఎంతయో ప్రశంశించారు, కొందరు కొన్ని సూచనలు కూడా చేశారు. వారందరికి నా కృతజ్ఞతలు తెలియజేస్తూ, సభా సాంప్రదాయాలను తప్పకుండా దృష్టిలో ఉంచుకొని చూడవలసిన అవసరం బాధ్యత నామీద వుంది. మీరందరితో నేను గుర్తుచేయవలసింది ఏమిటంటే ఆగస్టు, సెప్టెంబరులో జరిగిన సంఘటన ఒక పీడకలగా హరించిపోవలెను, అటువంటిది ఇకమీదట జరగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నాను. సభ్యులకు సరియైన సమయం దొరకకపోవడం అసెంబ్లీలో వుంది, పార్లమెంటులోనూ వుంది. మీరు పబ్లిక్ రెప్రజెంటెటివ్స్, మీ పర్ఫామెన్స్ ఆరుకోట్ల ప్రజానీకము చూస్తూ వుంటుంది. ప్రజా శ్రేయస్సుకొరకు, ప్రజలకు మంచి జరిగే విషయంలో దానికి మనము ఎక్కువ టైం తీసుకొని చర్చను తీసుకొని వస్తాము. అయితే గౌరవ సభ్యులందరి కోపరేషన్ ఎంతయినా అవసరము. సభయొక్క డిగ్నిటీ, డెకారమ్ దిగజారకుండా చూడడం సభ్యులందరి ప్రథమ కర్తవ్యం. మీ అందరితో మనవి చేసేది ఏమిటంటే సభాకార్యక్రమం, సక్రమంగా వుండాలి, చట్టబద్ధంగా వుండాలి. టైం మాత్రం ప్రతి సభ్యుడికి దొరుకుతుంది. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :- తమరి ఎన్నికసందర్భములోనే ఇంకనూ కొందరి సభ్యులకు సమయం దొరకలేదు. ఇంకనూ కొంచెము టైం యిచ్చివుంటే బాగుండేది.

మిష్టర్ స్పీకర్ :- సమయంలేదు. ఇపుడు 11-30 గంటలు కాబోతున్నది.

## ANNOUNCEMENT :

### Re - Nomination of Members on Business Advisory Committee.

Mr. SPEAKER :- Under Rule 231 of the Business of the Andhra Pradesh State Legislative Assembly, I nominate the following Members on the Business Advisory Committee.

| | |
|---|---|
| MR. SPEAKER | CHAIRMAN |

MEMBERS

| | |
|---|---|
| Sri N. T. Rama Rao | — Chief Minister. |
| Sri Nallapareddy Srinivasul Reddy | — Minister for Revenue |
| Sri P. Mahendranath | — Minister for Finance |
| Sri V. Nageswara Rao | — Minister for Home |
| Sri K. V. Narayana Rao | — Govt. Chief Whip. |

Sri G. Madhusudhana Reddy
Sri M. Baga Reddy
Sri K. Prabhakara Rao
Sri Ch. Rajeswara Rao
Sri N. Raghava Reddy.

SPECIAL INVITEES

Sri K. Vidyadhara Rao
Sri N. N arasimha Reddy
Sri Mohd. Mukarramuddin
Sri M. Omkar

The Business Advisory Committee will meet at 12-00 noon in my chambers. I requcst all the Members to attend the meeting.

The House now stands adjourned to mect again at 11-30 a. m.,

11-18a. m (The House then adjourned to meet again at 11-30 a,m.)

(Mr. THE HOUSE RE - ASSEMBLED AT 11-30 A.M. SPEAKER IN THE CHAIR.)

OATH OR AFFIRMATION

| Name of the Member | Name of the Constituency |
|---|---|
| శ్రీ ఎస్. విజయరామరాజు | (నాగూరు) |

ELECTION OF DEPUTY SPEAKER

MR. SPEAKER : According to Rule 8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I first read out to the House the names of Members who have been duly nominated to the office of Deputy Speaker together with the names of proposers :

1. Sri Alluri Venkatasuryanarayana Raju—Proposed by Sri Nallapureddi Srinivasul Reddy;

2. Sri Alluri Venkatasuryanarayana Raju — Proposed by Sri Mohd. Rajab Ali;

3. Sri Alluri Venkatasuryanarayana Raju — Proposed by Sri N. Indrasen Reddy;

4t Sri Alluri Venkatasuryanarayana Raju— Proposed by Sri V, Sambaiah

5. Sri Alluri Venkatasuryanarayana Raju—Proposed by Sri D. Venkatapathi.

As Sri Alluri Venkatasuryanarayana Raju is the only candidate duly nominated, I declare Sri Alluri Venkatasuryanarayana Raju to have been duly elected to the office of Deputy Speaker.

(APPLAUSE)

శ్రీ ఎన్. టి. రామారావు : అధ్యక్షా, శ్రీ అల్లూరి వెంకటసూర్యనారాయణరాజు గారు యీ రోజున యీ విధాన సభకు ఉప సభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషించదగిన విషయం. అందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. కేవలం 6 కోట్ల ప్రజానీకానికి బాధ్యత వహిస్తున్న. యీ విధాన సభకు శ్రీ రాజుగారు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో బాధ్యత నిర్వహించవలసిన, బాధ్యతతో కూడిన పని అని నా అభిప్రాయాన్ని వ్యక్తము చేస్తున్నాను. ఈ రోజు ప్రజలందరూ కూడా యీ శాసనసభ కార్యక్రమాలు ఏ విధంగా నిర్వహింపబడతాయని ఎదురు చూస్తున్నారు. యువకులంతా కూడా ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు, ఎంతో ఆశతో ఎదురు చూసే వారి ఆశలను యీ శాసన సభ కార్యక్రమాల ద్వారా ఉపసభాపతిగా వారి ఆశలను నెరవేర్చగలరని నేను అనుకుంటున్నాను. శ్రీ సూర్యనారాయణరాజుగారు యిది వరకు చింతలపల్లి సర్‌పంచ్‌గా ప్రజలకు సేవచేశారు. అదే విధంగా యిపుడు యీ ఉప సభాపతి పదవి చేపట్టి మొత్తం రాష్ట్ర ప్రజలకు సేవ చేయగలరనే నేను ఆశిస్తున్నాను. ఇపుడు యీ ఉప సభాపతి పదవిని అలంకరించిన శ్రీ సూర్యనారాయణగారు వారి శక్తి వంచన లేకుండా ఆ పదవిలో కూర్చొని స్పీకరుగారితో సహకరిస్తూ యీ సభా కార్యక్రమాల నిర్వహణలో బాధ్యతతో యీ ప్రజాస్వామ్య విలువలను కాపాడగలరని కూడా నేను ఆశిస్తున్నాను. అటువంటి శక్తి ఆయురారోగ్యములు శ్రీ సూర్యనారాయణరాజుగారికి కలిగించాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకుంటున్నాను. వారిని ఏకగ్రీవముగా ఎన్నిక చేయడానికిగాను తోడ్పడిన అన్ని పక్షాల వారికి నా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. భగవంతుడు వారికి ఆయురారోగ్య ఐశ్వర్యములు యివ్వాలని మరొకసారి కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం బాగారెడ్డి : అధ్యక్షా, అల్లూరు సూర్యనారాయణరాజుగారు యీ రోజు ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నిక కావడం చాలా సంతోషం. వారికి మా కాంగ్రెస్ పార్టీ తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. వారు యువకులు, సెకండు జనరేషన్‌లో ఉన్న యువకులు ముఖ్యంగా వారు సర్‌పంచ్‌గా పనిచేసి సేవలు చేయడంలో ట్రయినింగు పొంది, అనుభవాన్ని పొంది ఉన్నారు. కాబట్టి వారికి యీ ఉపసభాపతి పదవి ద్వారా యింకా ఎక్కువ సేవలు చేయడానికి అవకాశము వచ్చింది. అందుకు మేము సంతోషిస్తున్నాము, వారు మంచి కుటుంబంలోనించి వచ్చిన వారు కాబట్టి మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వారు మన హవుస్ డిగ్నిటీని కాపాడగలరని ఆశిస్తూ వారికి అభినందనలు తెలుపుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, యిపుడు శ్రీ సూర్యనారాయణ రాజు గారు ఉప సభా పతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా అభినందనలు తెలుపుతున్నాను. కాని యీ సందర్భంలో యీ సభా నాయకులకు ఒక ముఖ్యవిషయాన్ని వారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ప్రతిపక్షాలవారు అందరూ కలిసి లోక్ సభలో డిప్యూటీ స్పీకరు పదవిని ప్రతిపక్షాలవారికి యివ్వాలని చెప్పడం జరిగింది. అక్కడ ఆ విధంగా ఒక సత్ సాంప్రదాయాన్ని ఏర్పరిచారు. ఇక్కడ కూడా అటు వంటి సత్ సాంప్రదాయాన్ని ఏర్పరిస్తే బాగుండేదని సభా నాయకులకు మనవి చేస్తున్నాను. అయినా ఇకముందు యిటువంటి అవకాశాలు వచ్చినపుడు యీ విషయాన్ని వారు గుర్తు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఆ విధంగా ప్రజాసామ్య విలువలను యీ సభా నాయకులు కాపాడాలని కోరుతున్నాను. అలా చేసినపుడే ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చిన వారము అవుతాము. ఇపుడు ఉప సభాపతిగా ఎన్నిక అయిన శ్రీ సూర్యనారాయణరాజు గారు గత శాసనసభలో కూడా సభ్యులు కాబట్టి వారు నాకు తెలుసు. వారు యీ ఉపసభాపతి పదవిని చిత్త శుద్ధితో నిర్వహించి ఆ పదవికి న్యాయం చేకూరుస్తారనే విశ్వాసం నాకు ఉంది. మా పార్టీ తరపున ఆయనకు నా ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను. వారు యీ సభా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తారని ఆశిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, మిత్రులు శ్రీ సూర్యనారాయణ రాజు గారు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషం. మా పార్టీ తరపున వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుకుంటున్నాను. యువకులైన వారు ఉత్సాహముతో, ప్రోత్సాహముతో సేవలు చేసి సర్‌పంచ్‌గా వారు మంచిపేరు తెచ్చుకున్నారని మన ముఖ్యమంత్రిగారు అన్నారు. ఇపుడు జాతి యావత్తు అనేక ఆశలతో కోర్కెలతో పేద ప్రజానీకం యీ సాంఘిక జీవనంలో అనేక బాధలుపడుతూ

ఉన్న యీ తరుణంలో యువకులు ముందుకు వచ్చి వారి ఆశలు నెరవేరుస్తారని ఆశలో ఉన్న సమయంలో సూర్యనారాయణరాజు గారి లాంటి యువకులకు అవకాశం రావడం చాలా సంతోషం. వారు చిత్త శుద్ధితో యీ సభ ద్వారా ప్రజలకు సేవచేయగలరని ఆశిస్తూ శలవు తీసుకుంటు నా వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అధ్యక్షా, సూర్యనారాయణ రాజు గారు ఉప సభాపతిగా ఎన్నిక కావడం పట్ల మా భారతీయ జనతా పార్టీ తరపున వారికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, వాస్తవానికి డెప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి ఇవ్వవలసి ఉండేది. అది జరిగి ఉంటే తెలుగుదేశం పార్టీకి ఎంతో గౌరవ మర్యాదలు పెరిగి ఉండేవి. కేంద్రములో కాంగ్రెస్. ఐ వారు అటువంటి న్యాయమైన కోరిక తీర్చనందుకు, ఇక్కడ ప్రతిపక్షానికి ఇచ్చి ఉంటే చాలా పెద్ద మార్పు దేశ ప్రజలలో వచ్చి ఉండేది. ఏమైనా సమయం గడిచిపోయింది. ఇప్పుడు సూర్యనారాయణ రాజు గారు ఏకగ్రీవంగా డెప్యూటీ స్పీకర్ పదవికి ఎన్నిక కాబడినారు. వారికి మా ఎం. సి. పి. ఐ తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. వారు తమ విధి నిర్వహణలో సఫలం కావాలని కోరుతున్నాను. మంచిరికార్డు సృష్టించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, శ్రీ సూర్యనారాయణరాజు గారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జనతా పార్టీ తరపున శుభాభినందనలు. వారు యువకులు. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ఈనాడు యువకులకు ప్రాతినిధ్యం ఎక్కువ అవసరము. వారు కూడా యువకులకు శాసన సభలో మంచిఅవకాశం ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకురావడానికి కృషిచేస్తారని, ఇక్కడున్న సత్సంప్రదాయాలను ప్రతి, పక్షాలనూ, మిత్రపక్షాలనూ, అధికార పక్షాన్ని కలుపుకుని విధి నిర్వహణ చేస్తారని ఆశిస్తూ మా పార్టీ తరపున మరొకసారి అభినందిస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :- ఇప్పుడు సభాపతిగాఎన్నికైన సూర్యనారాయణరాజు గారికి నా హృదయపూర్వక అభినందనలు; శుభాకాంక్షలు. ఆయన కుటుంబమూ మా కుటుంబమూ, వారి తాతగారి కాలం నుండి కూడా స్నేహంగా ఉంటూ వచ్చాము వారు పరిపూర్ణంగా తెలుసు. వారి తాతగారి కుటుంబం అంటే మాకోనసీమ ప్రాంతంలో ఎంతో ప్రఖ్యాతమైనది. రైతాంగానికి బాంధవ్యంగా ఉంటే కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి వారు. వారు బి. కాం. చదివి, పంచాయతీ సర్పంచ్‌గా ఉండి, ఆ వ్యవస్థకే మంచి పేరు తెచ్చి, ఉత్తమ పంచాయతీ సర్పం గా పేరు తెచ్చుకున్నారు. అంతే కాక

గత రెండు సంవత్సరాలుగా శాసన సభలో సభ్యుడిగా ఉండి, ఆ ప్రాంత ప్రజల హృదయాలలో ఒక చెరగని ముద్ర వేసిన యువ నాయకుడు ఆయన. అంతే కాకుండా ఆయన గత రెండు సంవత్సరాలుగా ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గానూ, పబ్లిక్ అకౌంట్స్ కమిటి మెంబర్‌గానూ ఉంది. స్వల్పకాలంలోనే మంచి అనుభవం సంపాదించారు. సత్శీలురు. నిజం చెప్పాలంటే నేను వారిని "మిస్టర్ క్లీన్" అంటాను. వారికి నా సంపూర్ణ సహకారం ఉంటుందని మనవి చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :- అధ్యక్షా, డెప్యూటి స్పీకర్ గారి పేరును ప్రతిపాదించారు కానీ వారిని సభముందు చూసే అవకాశం సభ్యులకు లేకపోవడం సంప్రదాయం అవునో కాదో తెలియదు. ఆయనను సభ్యులు తెలుసుకునేందుకు అవకాశం ఇవ్వగలరని ఆశిస్తున్నాను. ప్రభుత్వ పక్షం వారు విధిగా ఇతర పక్షాలకు ఇచ్చేటటువంటి సదుపాయాలతో పాటు చర్చలలోకూడా తగినసమయం కేటాయించాలి. ఈనాడు రాష్ట్రం అన్నిప్రాంతాలలోని అనేక సమస్యల మీద సావకాశంగా చర్చించుకోడానికీ, తగు నిర్ణయాలు తీసుకోవడానికి తగిన సమయం శాసన సభాసమావేశాలలో దొరకడం లేదనే ఒక విమర్శ ఇటీవల కాలంలో ప్రజానీకంలో వ్యక్తం అవుతోంది. అందువల్ల శాసన సభను అవసరమైనంత కాలం సమావేశపరచి, ఆయా ప్రాంతాల ప్రతినిధుల అభిప్రాయాలను వ్యక్త పరచడానికి, తగు నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కల్పించాలి. ఉదాహరణకు గవర్నర్ ప్రసంగంపైనా, ఓట్ ఆన్ అకౌంట్ పైనా కనీసం అవసరమైనంత కాలమైనా సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను. ఉప సభాపతిగా ఎన్నిక అయిన వారు వారి బాధ్యతను నిర్వర్తించడానికి బహుశా స్పీకర్‌గారు అవకాశం ఇవ్వవలసి ఉంటుంది. వారు అవకాశం ఇచ్చిన మేరకే ఉపసభాపతి తమ బాధ్యత నిర్వహించవలసి ఉంటుంది. ఇది నేను బైట నుంచి పరిశీలించిన విషయము. అందువల్ల సమిష్టిగా ఈ శాసన సభా కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతున్నాను. చాలా మంది అలవాటు లేని సీటులో కూర్చోవడం వల్ల కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారని, ఈ విషయాన్ని సభాపతి, ఉపసభాపతి దృష్టిలో ఉంచుకుని వ్యవహరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు. కృష్ణారావు (నాగారం) :- అధ్యక్షా, సూర్యనారాయణరాజు గారు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. వారి కుటుంబ చరిత్ర అనన్యసామాన్యము. వారి తాతగారు ప్రభుత్వం కూడా చేపట్టలేని కార్యక్రమాలెన్నో చేపట్టారు. వారు అతి చిన్న వయస్సులోనే ఎంతో అనుభవం సంపాదించి ఉన్నత స్థాయికి పోవడం ఎంతో సంతోషదాయకమైనది. ఈ సందర్భంగా వారికి మరొకసారి నా శుభాభినందనలు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, ఉపసభాపతిగా ఎన్నికైన మిత్రులు సూర్యనారాయణరాజు గారికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత మూడు సంవత్సరాలుగా ఉన్న రాజకీయ సహచర్యముతో వారి చరిత్ర మనందరకూ తెలిసినదే నీతిగా, నిజాయితీగా, నాయకుని ఎడల, పార్టీ ఎడల ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను ఎన్నో చేపట్టిన సంగతి తెలిసినదే. తాను చేపట్టిన ప్రతిదీ ప్రజలకు అందుబాటులో ఉండాలని చూచి, చేసేఆయన కృషి ఎంతో మంచిది. తూర్పు గోదావరి జిల్లా అభివృద్ధి పట్ల వారు చేసిన కృషి అందరకూ తెలిసినదే. అది ఎంతో ఆనందదాయకము. తూర్పుగోదావరి జిల్లా ప్రజల తరఫున, మా అందరికీ అందుబాటులో ఉన్న వ్యక్తికి ఈ అవకాశం వచ్చినందుకు ఆనందిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ :- ఉపసభాపతిగారిని అధ్యక్ష స్థానం అలంకరించ వలసిందిగా ఆహ్వానిస్తున్నాను.

" అనంతరం ఉపసభాపతి శ్రీ ఎ. సూర్యనారాయణరాజు గారు అధ్యక్ష స్థానమును అలంకరించారు. "

శ్రీ ఎం. గోపాలకృష్ణ (కాకినాడ) :- అధ్యక్షా, ఈనాడు ఈ 8వ శాసనసభకు ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు, మిత్రుడిగా, తోటి శాసన సభ్యుడిగా నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా అభినందనలను తెలియజేస్తున్నాను. గత రెండు సంవత్సరాలుగా జరిగిన రాజకీయ సంఘటనలవల్ల, ప్రజలలో కలిగిన చైతన్యంవల్ల, మన శాసనసభ కార్యక్రమాలపైన, శాసనసభ్యులపైన ఒక నిర్దిష్టమయిన అభిప్రాయం కలిగిందనేది మన అందరికీ తెలుసు. శాసనసభయొక్క కార్యక్రమాలను అభివృద్ధి చేయడంలోకానీ, నూతన విధానాన్ని స్థాపించడంలోకానీ సభాధ్యక్షులుంతోబాటు మీరుకూడా కృషిచేయగలరని ఆశిస్తూ మీకు అభినందనలు తెలియబరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు (కృష్ణా) :- ఈ 8వ శాసనసభకు మిమ్ములను ఉపసభాపతిగా అన్ని పక్షాలవారు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషం అయిన విషయం. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలందరి అభిప్రాయాలకు, ఆశయాలకు బాధ్యత కలిగిన స్థానం అయినటువంటి ఈ అధ్యక్ష స్థానానికి, ఉపాధ్యక్ష స్థానానికి ఈ రోజు సమైక్యంగా ఉండి ఇక్కడ ఉన్నటువంటి శాసనసభ్యులందరూ ఏవిధంగా ఏకాభిప్రాయాన్ని సాధించారో, అలాగే మనయొక్క ప్రజల ఔన్నత్యానికి, అభివృద్ధికి ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు ఏకాభిప్రాయంతో ఉండే సదవకాశాన్ని కలుగజేస్తారని, ఈనాడు సభా కార్యక్రమాలు జరిగిన విధంగానే ఎల్లప్పుడూ జరగాలని, గతంలో జరిగిన ఔన్నత్యాన్ని పునః ప్రతిష్ఠించాలని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాదు) :- అధ్యక్షా, డిప్యూటీ స్పీకర్‌గా మీరు ఆంధ్ర

ప్రదేశ్ విధానసభకు ఎన్నికయిన సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీపై పునుంచీ హృదయపూర్వకంగా నా శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మాతో మీరు శాసనసభ్యులుగా కొంతకాలం పనిచేసారు. పూర్వాశ్రమంలో పడినపాట్లు మీకు తెలుసు. గతంలో ఉన్న డెప్యూటీ స్పీకర్ పదవిని ఆశించి పడినపాట్లవల్ల ఈ రోజు తల ఎత్తుకుని తిరగలేకఉన్నారు. ప్రజలు మనపైన ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారు. సగానికి యాభై మంది కడు పేద స్థితిలో ఉండి దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారు. వారి సమస్యలను పరిష్కరించడంలో శాసనసభ ఒక నూతన వరవడిలోకిపోతూ భారతదేశానికి వన్నె తేవాలి. ప్రతిపక్షాలకు, మిత్రపక్షాలకు అందరికీ సముచితమయిన కాలం కేటాయించి మాట్లాడేవానికి అవకాశం కలుగచేసి, బాధ్యతాయుతమయిన వ్యక్తిగా మీ గౌరవ ప్రతిష్ఠలను పెంచుకుంటూ, రాష్ట్ర విధానసభ గౌరవ ప్రతిష్ఠలనుకూడా పెంచాలని కోరుతూ మీకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) :- అధ్యక్షా, 8వ శాసనసభకు మీరు ఉపాధ్యక్షులుగా ఎన్నిక అయినందుకు మా తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఏకగ్రీవంగా ఎన్నికచేసిన నందమూరి తారక రామారావుగారికికూడా అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంతకుముందు ఉన్న స్పీకర్, డెప్యూటీ స్పీకర్ ప్రవర్తించిన తీరులో జాతీయ కాంగ్రెస్ హస్తం ఉన్నదనే విషయం ఇక్కడఉన్న కాంగ్రెసు పెద్దలకు, మిగిలిన శాసన సభ్యులకూ కూడా తెలుసు. ఇదివరకటి డెప్యూటీ స్పీకర్ ఆ నియోజకవర్గానికే తీరని మచ్చ తెచ్చాడు. ఆ మచ్చను రూపుమాపి మంచిపేరును తెస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఉపాధ్యక్షులుగా తమరు ఏకగ్రీవంగా ఎన్నికఅయినందుకు భారతీయ జనతాపార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీరు మాతో అరణ్యవాసంలో ఉన్నప్పుడు నెలరోజులూ కూడా ఎంతో ఓపికతోటి మిగతా సోదర ఎం. ఎల్. ఏ లను అందరినీ ఉత్సాహపరుస్తూ, ఉత్తేజపరుస్తూ అందరినీ కలిపి తీసుకువెళుతూ ఏ రకంగా మీరు మీ సహనాన్ని ప్రదర్శించారో అదేరకంగా ఇక్కడ కూడా అంతకంటే ఎక్కువ ఓపికతో- ఎందుకంటే అక్కడ కేవలం ఒక పక్షంవారే ఉండేవారు- ఇక్కడ అన్ని పక్షాలవారు ఉన్నారు కాబట్టి అందరి మెప్పు పొందుతూ ఈ సభకు హుందాతనాన్ని కలిగించేటట్లుగా మీరు ప్రవర్తిస్తారని నేను ఆశిస్తున్నాను. ఆ రకంగా మీరు ఈ సభా గౌరవాన్ని కాపాడాలని కోరుతూ మరొకసారి మీరు యునానిమస్‌గా ఎలెక్టు అయినందుకు మరీ మరీ మీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ) :- అధ్యక్షా, స్పీకర్‌గారిని కూడా నేను మొదట అభినందిస్తూ మాట్లాడుదామనుకున్నాను. కాని చాలా మంది ఉన్నారని సమయం

చాలదనీ అనడంవల్ల అభినందించలేకపోయాను. స్పీకరుగారి డెప్యూటీ స్పీకర్‌గారిని అన్నగారు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు మేము ఎంతో అభినందిస్తున్నాము. మా ప్రక్క జిల్లా అయినటువంటి, మా తమ్ముడితో సమానమయిన రాజుగారు నీతి నిజాయితీగా ఉండి అన్ని కార్యక్రమాలను నిర్వహించడంతో అన్నగారికి పేరు తెచ్చినందుకు అభినందిస్తున్నాను. మన ప్రజలందరూ కూడా మనలను ఎం. ఎల్. ఏలుగా పంపించారు. అందువల్ల ఎక్కువ యక్ష ప్రశ్నలకు తావు ఇవ్వకుండా మంచి మార్గాన నడిపిస్తారని కోరుకుంటున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజు (తాడికొండ) :- 8వ శాసనసభకు మీరు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడడం చాలా సంతోషించదగిన విషయం. పోతే 7వ శాసనసభలో మీతోటి మేముకూడా సభ్యులుగా ఉండి గత ఆగస్టు, సెప్టెంబరులో జరిగినటువంటి సంఘటనలో మీతోబాటు మేము కూడా పాలు పంచుకోవడం జరిగింది. గత శాసనసభలో స్పీకర్‌గా డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నటువంటి వ్యక్తులు ప్రవర్తించినటువంటి తీరు ముఖ్యంగా ఆనాటి డెప్యూటీ స్పీకర్ వ్యవహరించిన తీరు ఈ శాసనసభకే అగౌరవాన్ని తెచ్చిపెట్టే విధంగా ప్రవర్తించారు.

Sri S. VIJAYARAMA RAJU (Naguru) :- Sir, I strongly object to this. The subject for discussion is to feliciatate the Speaker and the Deputy Speaker. If he wants he might compliment. That is all. Why all these things repeatedly?

(Interruptions)

శ్రీ జె. ఆర్. పుష్పరాజు :- అధ్యక్షా, గతంలో జరిగినటువంటి మంచిగా వ్యవహరించినటువంటి వ్యక్తులను సభాపతి, ఉపసభాపతులను ఉదాహరణగా తీసుకుని వారికిలాగే ప్రవర్తించమని చెప్పినట్లుగానే ఉదాహరణకు చెడిపోయిన వారిలాగా వ్యవహరించవద్దు అని నేను చెబుతున్నాను. ఇక్కడ ఉన్నటువంటి శాసన సభ్యులు తమ తమ నియోజకవర్గాలలో ఉన్నటువంటి సమస్యలను తెచ్చి చర్చిస్తారు. అలాంటి సందర్భాలలో వారికి సమస్యలను పరిష్కరించడానికి ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారని ఆశిస్తున్నాను. అధికారంలో వున్న శాసన సభ్యులు తమ తమ విధులను సక్రమంగా పాటించే విధంగా చర్చించి శాసనాలు చేయడంవరకు పరిమితం కాకుండా ఇతర విషయాలలో కూడా అధికారులుచేసే పనులలో శాసన సభ్యులు జోక్యం చేసుకోవడం, అధికారులు ఎక్కువగా పాత్ర వహించడం జరుగుతూ వుందనే అభిప్రాయం ప్రజలలో వుంది. నానిని తొలగించవలసిన అవసరం ఎంతయినా వుంది. ప్రతిపక్ష సభ్యుల బిజినెస్‌లో ముఖ్యంగా అనధికార బిల్లులు, అనధికార తీర్మానాలు రెండూ చోటు చేసుకుంటాయి. వాటిని ఇక్కడ చర్చించడానికి ఎక్కువ సమయం కేటాయిస్తారని ఆ తీర్మానాలకు తమ పలుకుబడి వుంటుందని ఆశిస్తూ నా ప్రసంగాన్ని ఇంతటితో ముగిస్తున్నాను.

12-00 Noon శ్రీ కె. పి. కొండారెడ్డి (మార్కాపూర్) : అధ్యక్షా, తమరు అధికారపక్షము, మిత్రపక్షాలు, అపోజిషన్ పార్టీలన్నిటి తరపున ఈ 8వ శాసన సభకు డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషదాయకమైన విషయం. కానీ ప్రతిసారి అధికార పక్షం వారు సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో జరిగినది ఎందుకు గుర్తు చేస్తున్నారో అది మంచిది కాదని నా భావన. బహుశః తమరు ఆ రోజు ఎం. ఎల్. ఏ. గా వుండి వుంటారు. ఆప్పుడు శాసన సభలో బాధ్యతాయుతమైన కాంగ్రెస్‌పార్టీ వారు చేసిన రభస కాదని నేను క్రితం శాసన సభ్యునిగా అధికార పక్షం వారికి గుర్తు చేస్తున్నాను. ఏది ఈవాళ సెప్టెంబరు, అక్టోబరు మాసాలను గుర్తుతెచ్చుకోకుండా ఇప్పుడు బాధ్యతాయుతమైన సభ్యుడిగా హుందాతనంగా సభను నడిపించగలరని భావిస్తూ అవకాశం యిచ్చిన మీకు నా హృదయపూర్వక వందనములర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ వి. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈ 8వ శాసన సభకు మీరు ఉపాధ్యక్షులుగా ఎన్నికయిన సందర్భంలో మా హసనుకొండ నియోజకవర్గం ప్రజల తరపున, నా తరపున శుభాకాంక్షలు అందజేస్తున్నాను. అన్నగారి సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని వున్న ప్రజలు ముఖ్యంగా రైతులు, కార్మికులు, మహిళలు మరెంతోమంది హృదయాలలో అన్నగారు చాలా మంచి స్థానం సంపాదించుకున్నారు. ఈ వాళ ఒక యువకుడికి ఉపాధ్యక్షుని పదవియిచ్చి యువకుల గుండెల్లో గుండెగా చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇక పోతే మిత్రపక్షాలు, ఇతర అపోజిషన్ పార్టీలు ఎంతగానో పొగిడారు. ఈ అవకాశం యిచ్చినందుకు అన్నగారిని ఆదర్శవాదిగా భావిస్తూ కృతజ్ఞతలు తెలుపుతూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ టి. సీతారాం: అధ్యక్షా, ఈ రోజు 8వ శాసన సభకు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినందున శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము. ముఖ్యంగా శ్రీరామారావుగారు యువకులుగావుండే మిమ్మలను ఈ స్థానానికి ఎంపిక చేసినందుకు చాలాసంతోషిస్తున్నాము యువతరానికి, వారధిగా, ప్రతీకగా పడిపోయిన సభా సాంప్రదాయాలను, విధులను తిరిగి మీ హుందాతనంతో పునః ప్రతిష్ట చేస్తారని ఆశిస్తున్నాము. అలాగే ఈవాళ 8వ రాష్ట్ర శాసన సభకు మీరు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక అయినారు. గతంలో స్పీకర్ డిప్యూటీ స్పీకర్, వ్యవహరించిన తీరు ప్రతి ఒక్కరు చాలా బాధాకరంగా పరిగణించడం జరిగింది అలాంటివి తిరిగి పునరావృత్తం కాకుండా చూడడానికి మీకు సర్వశక్తులు ప్రసాదించాలని భగవంతుడిని కోరుతుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) : అధ్యక్షా, మీరు ఉపాధ్యక్షులుగా ఎన్నికయినందుకు మా యువతరానికి ఎంతో ఆనందించదగిన విషయం. మా యువతరానికి మార్గదర్శకులుగా వుండి మాకు కూడా సభలో మాట్లాడడానికి ఎక్కువ అవకాశాలు ఇస్తారని ఆశిస్తున్నాము ఇప్పటి వరకు శ్రీ రామారావుగారు అక్కడక్కడవున్న ప్రతిపక్షాలన్నిటిని

కలిపి మిత్రపక్షాలుగా చేసారు. ఇప్పుడు ఆ పక్షం వారిని కూడా సభలో మా పక్షంగా చేర్చుకుంటారనే నమ్మకం వుంది. అందరు కలిసి మిత్ర పక్షంగా వుందామని ఆశిస్తూ ఎన్నికయిన మిమ్ములను అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు : అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా 8వ శాసనసభకు వుపాధ్యక్షులుగా ఎన్నికయినందుకు మా శుభాకాంక్షలు అందజేస్తున్నాము. గడచిన శాసనసభలో మీరు వ్యక్తిగతంగా నాకు సుపరిచితులు, చాలా కామ్‌గా, కూల్‌గా. మీరు ఈ సభలో వ్యవహరించే వారు. అయితే గడచిన రెండు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పక్షంగా ఇందిరా కాంగ్రెస్ కలసికట్టుగా చాలా ప్రతిభావంతమైన, ప్రతిష్టావంతమైన ప్రతి పక్షంగా వ్యవహరించిన విషయం కాదనలేము అయితే మాటిమాటికి గడచిన సెప్టెంబరు అక్టోబరు మాసాలలో ఏదో జరిగిపోయిందనే మాట నా కంటే ముందు మాట్లాడిన అనేక మంది సభ్యులు ఈ సభలో ప్రస్తావించడం జరిగింది, అయితే అది అంతా స్వయంకృతాప రాధము. మీరు తెచ్చుకున్నటువంటి...

శ్రీ జె. ఆర్. పుష్పరాజు : గత అక్టోబరు, సెప్టెంబరు మాసాలలో జరిగిన పరిణామాలలో రాష్ట్ర శాసన సభ్యునికి రక్షణ కల్పించవలసిన సభాపతి, ఉప సభాపతి కల్పించలేకపోయారు అలాగే...

(ప్రతిపక్షం వైపు నుంచి పుష్పరాజుగారిని కూర్చోమని చెప్పండని అరుపులు వినిపించాయి,

డిప్యూటీ స్పీకరు పుష్పరాజుగారిని కూర్చోమని చెప్పడం జరిగింది.

శ్రీ ఎస్. విజయరామరాజు : నీతిసూత్రాలు, మార్గదర్శక సూత్రాలు పుష్పరాజు గారి నుంచి నేర్చుకోవలసిన అవసరం మాకు కలుగలేదు. ఆయనకంటే మేము ఏమిటి లోను తీసిపోలేదు. ఆ దుస్థితికి ఇందిరా కాంగ్రెస్ పార్టీ దిగజారలేదని మనవి చేస్తున్నాను. మీరు శాసన సభ్యులకు సరైన రక్షణ చేకూర్చాలని మరొకసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కె వివేకానంద (గోపాలపురం) :- అధ్యక్షా, మీరు 8వ శాసన సభకు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నా శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.

గతంలో మీకు వున్న మూడు సంవత్సరాల రాజకీయ అనుభవం, శాసనసభ్యునిగా రెండు సంవత్సరాల అనుభవంతో మాతో సహకరించగలరని ఆశిస్తున్నాను. మీకు వున్న ఓర్పు, హుందాతనం, సహనం ఈ సభను హుందాతనంతో నడుపుతుందని భావిస్తున్నాను. గతంలో మీరు చేపట్టిన పదవులు నిర్వహించిన తీరు ఒక ఎత్తు, సభా గౌరవాన్ని కాపా

డడం మరొక ఎత్తు అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గతంలో జరిగిన సంఘటనలను చాలామంది మిత్రులు మీ దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత చిన్నపిల్లలను మొదలుకొని, వృద్ధుల వరకు ఒక చైతన్యం వచ్చింది. గతంలో చాలామంది పెద్దవారికి కూడా ప్రోటెం స్పీకర్ అంటే తెలీదు. ఈనాడు ప్రతి ఒక్కరికి, స్పీకర్, డెప్యూటీ స్పీకర్, ప్రోటెమ్ స్పీకర్ అంటే ఏమిటో తెలుసు. ఆ ఘనత గత శాసనసభది. దాన్ని దృష్టిలో వుంచుకొని మిత్రులు విజయరామరాజుగారు బాధపడి ఆవేదన చెందారు. ఎవరు ఏమి చేశారనే విషయం మేము ప్రత్యేకించి ప్రజలకు చెప్పనవసరంలేదు. వారికి తెలుసు, ప్రజలు తీర్పు చెబుతారు- చెప్పారు కూడా. ఈ సభ యొక్క గౌరవం, హుందాతనం కాపాడతారనే నమ్మకం మాకు వుంది. యువతరానికి ప్రతీకగా నిలచిన మీకు మరొకసారి నా అభినందనలను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. యస్. యల్. నాయకర్ : అధ్యక్షా, ఈ రోజు మీరు 8వ శాసనసభకు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నా తరపున అభినందనలు తెలుపుతున్నాను. తూర్పుగోదావరి జిల్లా, రాజోలు తాలూకా, చింతలపల్లి సర్పంచ్‌గా మీరు పదవిని నిర్వహించిన సంగతి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. శాసనసభా కార్యక్రమములను సక్రమంగా నిర్వర్తించవలసిన గురుతర బాధ్యత సభాపతి మీద ఉపసభాపతి మీద వుందని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో అసెంబ్లీలో మైనారిటీని మెజారిటీగా సృష్టించిన గవర్నర్ శ్రీ రామ్‌లాల్‌గారి సంగతి మీకు తెలుసు. గవర్నర్ రాజ్యాంగ చట్టరీత్యా నడుచుకొనవలసి వుంటుంది. అంతే తప్ప కేంద్ర ప్రభుత్వం యొక్క చెప్పుచేతల్లో నడచుకొనవలసిన బాధ్యత ఎక్కడా ఏ రాజ్యాంగ చట్టంలోనూ లేదని మనవి చేస్తున్నాను. సభాపతులు గాని, ఉప సభాపతులుగాని రాజ్యాంగ రీత్యా సభా కార్యక్రమాన్ని చక్కగా, నిర్వర్తించి ఈ సభా కార్యక్రమానికి హుందాతనం తెప్పించగలరని ఆశిస్తూ నా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జాని : అధ్యక్షా, తాము ఉపసభాపతిగా పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంలో మీకు శుభాకాంక్షలను తెలియజేస్తున్నాను. తమరు సభా మర్యాదలు కాపాడే విషయంలో, అన్ని పక్షాల సభ్యులను సరిగా చూసే విషయంలో- ముఖ్యంగా కొత్తగా ఈ సభకు ఎన్నికయిన మాలాంటి యువకులకు, మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన వారికి- మార్గదర్శకంగా వుంటారని ఆశిస్తున్నాను. ఇక్కడ వున్న సభ్యుల కర్తవ్యం ఉపసభాపతిగా ఎన్నికయిన తమకు శుభాకాంక్షలు తెలియజేయడం మాత్రమేనని నేను అనుకుంటున్నాను. అసలు విషయమును పక్కన పెట్టి గత చరిత్రలు యింకోవిధంగా చెప్పడం సభకు మర్యాద కాదని నేను అనుకుంటున్నాను. ఆ విధంగా సభ్యులు చెప్పేవిధంగా చూడవలసిన బాధ్యత సభాపతి మీద వుందని విజ్ఞప్తి చేస్తూ, మరోసారి అభినందిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడ్డి రంగారావు : అధ్యక్షా, తమరు చిన్న వయస్సులోనే ఉపాధ్యక్ష పదవిని స్వీకరించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను ఈ బాధ్యత చాలా గురుతరమైనది. ఇంతకుముందే యిక్కడ, కారణం ఏమీ లేకుండానే ఒకరికొకరు తలపడు తున్నారు. ఈ సభ హుందాగా ఈ రాష్ట్ర ప్రజానీకానికి బాటగా నడవాలి. మన వెనకాల ఆరు కోట్ల ప్రజానీకం వున్నారన్న విషయం జ్ఞాపకం వుంచుకొని ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తించి చిన్న చిన్న విషయాలకు తలపడి సభను అల్లకల్లోలం చేయకుండా వుండాలని కోరుతున్నాను. ఇప్పటికి 52 శాతం ప్రజానీకం దారిద్ర్యరేఖకు దిగువన వున్నం దుకు మనం సిగ్గుపడాలి. ఈ సమస్యలను మనం ముందుకు తీసుకుపోవాలి, ఈ రాష్ట్రం లోని ప్రజానీకానికి రక్షణ కల్పించాలి, ఒక మహత్తరమైన హుందాతనాన్ని మనం యీ సభలో నేర్చుకోవాలి, ఆంధ్రదేశం, ఆంధ్రులు మహత్తరమైనవారు అనే విషయం, అందుకు తగిన శక్తిసామర్థ్యాలు వున్నాయనే విషయం మరచిపోకుండా మనం ప్రవర్తించాలి. దేశ దేశాల్లో, ఖండఖండాల్లో పేరు ప్రఖ్యాతులు గడించిన మనం ఈ రోజు చిన్న చిన్న విష యాలను గురించి తలపడడం మంచిది కాదని ఉభయులకు (ప్రభుత్వ, ప్రతిపక్షసభ్యులకు) వయస్సులో పెద్దవానిగా మనవి చేస్తున్నాను. పాత విషయాలు, వెనుకటి చిన్న చిన్న విష యాలు మనం మరచిపోవాలి. దేశంలో వున్న పేద ప్రజానీకం వుద్ధరణ, గ్రామాలకు మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, రోడ్డు రవాణా సదుపాయాలు మొదలగు కార్య క్రమాలను ఆచరణసాధ్యం చేయడానికి మనం కార్యక్రమాలను చేపట్టి చిన్న చిన్న విష యాలను మరచి ముందుకువెళ్ళి పనిచేయాలి. మనలను ప్రజలు శాసనసభకు పంపినందుకు ఉత్తమ మార్గాన్ని ఎన్నుకోవాలని అందరికి వినయపూర్వకంగా మనవిచేస్తూ, హృదయ పూర్వకంగా కోరుతున్నాను. విద్యావంతులు, శక్తివంతులు అయిన మీరు సభా బాధ్యత లను గుర్తించి మున్ముందు అభ్యున్నతిని పొందులారని ఆశిస్తూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి. సుందరరామిరెడ్డి(ఆత్మకూరు) :- అధ్యక్ష మహాశయా, మిమ్మల్ని ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు మీకు నా వ్యక్తిగత శుభాకాంక్షలు అందజేస్తు న్నాను. స్పీకర్ ఎన్నిక సందర్భంలో యిప్పుడు గౌరవసభ్యులు చాలామంది మాట్లాడి నారు. ఎక్కువమంది సభ్యులు ఎక్కువ సమయం కావాలని డిమాండ్ చేయడం జరిగింది. కాని యిటీవలి కాలంలో మన శాసనసభా సిట్టింగ్ చాలా కొద్దికాలం జరుగుతుందనే విషయం గుర్తు చేస్తున్నాను. ఇదివరకు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో, 1952 లో కర్నూల్ లో ఆంధ్రరాష్ట్రావతరణ సందర్భంలో, 1956 లో ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యక్రమాలు, యిన్నీ సంవత్సరానికి 100 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరుగుతూ వుండేవి. కాని యిటీవలి కాలంలో 50 రోజులు కూడా జరగడంలేదు శాసనసభా సమావేశాలు. ఇప్పుడు జనాభాతోపాటు సమస్యలు కూడా పెరిగాయి. ఈ సమస్యలను క్షుణ్ణంగా చర్చించి యీ వేదికలో వాటి పరిష్కార మార్గం కనుగొనటానికి తగిన సమయం దొరకడంలేదనే భావం వ్యక్తం చేస్తున్నాను.

కాబట్టి మీ ద్వారా స్పీకర్‌గారికి, ముఖ్యమంత్రిగారికి ఈ శాసనసభా సిటింగ్స్ కాలాన్ని ఎక్కువ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం సంవత్సరానికి 100 రోజులైనా సమావేశాలు జరిగితే కాని ప్రజాసమస్యలను చర్చించడానికి అవకాశం వుండదేమో. పార్లమెంటు సమావేశాలు సంవత్సరానికి 6 నెలలు జరుగుతాయి. ఇతర రాష్ట్రాలలో కూడా శాసనసభా సమావేశాలు ఎక్కువ కాలమే సమావేశమవుతాయి. మన రాష్ట్రంలో కూడా సమావేశ సమయాన్ని ఎక్కువ చేస్తేనే కాని ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అవకాశం వుండదు. ప్రతిపక్షాల వారికి ఉపాధ్యక్ష పదవి యిస్తే బాగుండేదనే విషయం వుంది. మిత్ర పక్షాల వారికి యిచ్చినా సంతోషించేవారము. జరిగిపోయింది కాబట్టి దీనిపైన ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. సమయం దొరకక స్పీకరుగారి ఎన్నిక సందర్భంలో చెప్పలేకపోయాను. కాబట్టి ప్రజాసమస్యలను చర్చించడానికి ఎక్కువకాలము కూర్చునే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కృష్ణారెడ్డి (జడ్చెర్ల) :- ఈ 8వ శాసనసభకు ఉపాధ్యక్షునిగా తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో హర్షించతగిన విషయం. నీతి నిజాయితీకి పాటుపడే వ్యక్తిగా, సత్సంప్రదాయాలను నిలబెట్టడానికి పాటుపడే వ్యక్తిగా తమరు 7వ శాసన సభాసభ్యునిగా నిరూపించుకొన్నారు. 7 వ శాసన సభ చివరి భాగములో జరిగిన విషయాలు చరిత్రలో క్షమించరానివి. విధి నిర్వహణలో భగవంతుడు తమకు ధైర్య, స్థయిర్యాలు కలుగచేయాలని, తమకు ఆయురారోగ్యాలను యివ్వాలని భగవంతుని కోరుతున్నాను.

డా. శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజరి) :- 8వ శాసనసభా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మీకు, సభా నాయకుడిగా వున్న ముఖ్యమంత్రిగారు యిక్కడ ఇప్పుడు లేరు, అయినా చెప్పడం నా ధర్మము, కాబట్టి వారికి, తదితర మంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకులైన బాగారెడ్డిగారికి, మిత్రపక్షాల నాయకులకు, సభలో పాల్గొన్న సోదర, సోదరీమణులకు, అందరకు నా నమస్కారములు. మొదటి సమావేశములో ఈరోజున సభాధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని ఏక గ్రీవంగా ఎన్నుకొనడం జరిగినందుకు నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ సందర్భంలో మాట్లాడే అవకాశం కలిగినందుకు సంతోషిస్తున్నాను. ప్రజాసమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి ఎక్కువ అవకాశమును యివ్వాలని కోరుతున్నాను. ప్రజా సమస్యలను సభద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినపుడు ప్రతిపక్షమువారు, అధికార పక్షంవారు, మిత్ర పక్షాల వారు అని కాకుండా సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తూ, అయా నియోజక వర్గాలనుంచి ఎన్నికయిన ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడేవిధంగా చేస్తూ, అందరి సహకారముతో సభా గౌరవాన్ని నిలబెడతారని ఆశిస్తున్నాను. ప్రతిపక్షములో గాని మిత్రపక్షాలలో గాని మహిళా శాసన సభ్యురాలుగా ఎన్నికైనది నేను ఒక్కదానినే, నవ

గ్రహాలుగా అధికార పక్షములో మహిళలు వున్నా నవగ్రహాలు అంటే చెడ్డగా అర్థమయి స్తుందని నన్ను కలుపుకొని దశావతారములు అనుకొంటే బాగుంటుందేమో! సోదర శాసన సభ్యులు మహిళాశాసన సభ్యులకు తగిన గుర్తింపు యిచ్చి ఎక్కువ అవకాశాన్ని కేటా యించాలని కోరుతున్నాను. పురుషులతో సమానముగా అంత పోరాటతీసుకొని ముందుకు పోలేము. కాబట్టి ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో మాకు తగిన చేయూత యివ్వాలని కోరుతున్నాను. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదిం చాలని కోరుతూ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ప్రసాదమును అందచేయాలనుకొంటున్నాను. "ప్రసాదమును అందచేసిరి.'

శ్రీ బి. దుర్గాప్రసాదరావు (గూడూరు) :- 8వ శాసనసభకు ఉపసభాపతిగా మీరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డం చాలా సంతోషించదగ్గ విషయం. శాసనసభలో హరిజన, గిరిజన, మైనారిటీ వర్గాల ప్రజలపైన జరిగే అత్యాచారాలనుగురించి జరిగిన చర్చలన్నీ అసంపూర్తిగానే నిలిచిపోవడం జరుగుతోంది. దళిత వర్గాలపైన జరిగే అన్యాయాలను చర్చించడానికి తగిన అవకాశాన్ని కలుగచేయాలి. అప్పుడే వారి కష్ట నష్టాలను వినడానికి అవకాశం కలుగుతుంది. అనవసరమైన విషయాలకు సమయం తగ్గించి ముఖ్యమైన విషయాలను చర్చించడానికి సభలో ఎక్కువ కాలాన్ని యివ్వాలని అధ్యక్షుల వారికి, ఉపాధ్యక్షులకు మనవిచేస్తున్నాను. ఉత్సాహవంతులైన మిమ్ములను ఉపాధ్యక్షు డిగా ఎన్నుకోవడం సంతోషకరమైన విషయం. ఈ పదవిలో మీరు మంచి పేరు తెచ్చు కోవాలని కోరుతూ భగవంతుడు మీకు ఆయురారోగ్యములు ప్రసాదించాలని కోరు తున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు (అవనిగడ్డ) :- ఈ రోజున ఏకగ్రీవముగా ఉపా ధ్యక్షునిగా ఎన్నుకోబడినందుకు మిమ్ములను అభినందిస్తూ మా శుభాకాంక్షలు తెలియచేస్తు న్నాను. మీకు యిప్పుడు పార్టీ విచక్షణ లేదు. 6 కోట్ల ఆంధ్రుల సమస్యలు ఆయా ప్రతినిధులద్వారా ఈ శాసనసభ ముందుకు వస్తాయి న్యాయమూర్తి స్థానములో వున్న మీరు ప్రజా సమస్యలను సభలో మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి తగిన అవ కాశమును కల్గించాలని కోరుతున్నాను. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు యివ్వాలని కోరుతున్నాను

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ :- సభానాయకులైన ముఖ్యమంత్రిగారు, ప్రతిపక్ష నాయకులు, మిత్రపక్షాల నాయకులు, ఇతర గౌరవ సభ్యులు అందరికి నన్ను ఏకగ్రీవ ముగా ఈ శాసనసభ ఉపాధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు నాహృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సభా గౌరవాన్ని, సంప్రదాయాలను నిలబెట్టే విషయంలో గౌరవ సభ్యులంతా నాతో సహకరించ వలసినదిగా కోరుతున్నాను.

12-30 Noon

The Members are aware that the Governor's address will be at 4-00 p.m., to-day and after the Governor's address the Assembly wlli meet at 5-00 p.m.,

The House then stands adjourned.

(The House now stards adjourned)

The House re-assembled at 5-00 p m. (Mr. Speaker in the Chair)

## CONDOLENCE MOTIONS

re : Demise of Smt. Indira Gandhi, the then Prime Minister of India.

MR. SPEAKER :

"This House places on record its deep sense of grief at the demise of our beloved Leader Smt. Indira Gandhi, the then Prime Minister of India, who joined the ranks of immortals of History.

And this House expresses its firm resolve to strive for the ideals of world peace and progress and national unity, Solidarity and prosperity to which she dedicated herself throughout her life,"

శ్రీ ఎన్. టి. రామారావు :- అధ్యక్షా, ఇది చాలా దారుణమైనటువంటి సంఘటన. ఈ రోజు నాగరిక ప్రపంచము, మన భారతీయ సంస్కృతి ముఖ్యంగా తలవంచుకోవలసిన సంఘటన అని మీకు సవినయముగా నా భావాన్ని వ్యక్తపరుస్తున్నాను. సిద్ధాంతాలు వేరు కావచ్చు. పార్టీల భేదం కావచ్చు, భావాలు కలియకపోవచ్చు. కాని హింసా విధానం దేనికి పరిష్కారం కాదు. అది అందరము గర్హించవలసిన విషయమని సవినయముగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మన ప్రియతమ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఎన్నో విధాల మన దేశ ప్రతిష్ఠకు రాజకీయ ప్రగతికి ఎంతో దోహదం చేసినటువంటి మహనీయమైన నాయకురాలు. అటువంటి వారిని యీ విధమైనటువంటి దుర్ఘటనతో అంతం చేయడం, యీ విధమైనటువంటి హింసా విధానముతో వారి హత్యకు దారి తీయడం అనేది ఎంతో అనాగరికమైనటువంటిదని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా యీ ప్రపంచములోనే మన భారత దేశానికి ఎంతో వున్నతమైనటువంటి గౌరవనీయమైనటువంటి స్థానాన్ని కలిగించినటువంటి మహత్తరమైనటువంటి వ్యక్తి ఆమె. అలీన సిద్ధాంతానికి ఒక ఆకృతిని యిచ్చినటువంటి రాజకీయవేత్త.ఆ మె

భారతీయ సంస్కృతీ వికాసానికి ఎంతో దోహదం చేశారని చెప్పక తప్పదు. అలీన సిద్ధాంతం అనేది మన సంస్కృతికి, చైతన్యవంతమైన మన వుద్దేశాలకు ప్రతిబింబాలని కూడ మనవి చేస్తున్నాను. అది మన పూజ్య బాపూజీ సిద్ధాంతం కూడ. కేవలం ఏ దేశముతోనో ఏ ప్రభుత్వముతోనో పొత్తు పెట్టుకోకుండా అహింస ద్వారా సత్యాగ్రహ వుద్యమం ద్వారా స్వాతంత్ర్యం సాధించాము. ఏ ఒక్క దేశముతోనో పొత్తు పెట్టుకోకూడదని, ఏ హింసా విధానాన్ని మనము అవలంభించకూడదని వారు ఆనాడు ఎంతో దీక్షతో, మహత్తరమైనటువంటి త్యాగబుద్ధితో మన సంస్కృతి వికాసాలకు ప్రతిబింబాలుగా ఏర్పాటు చేసిన సిద్ధాంతానికి ఒక రూపకల్పన చేసిన వ్యక్తి పండిత నెహ్రూగారు. దానిని శ్రీమతి ఇందిరాగాంధీగారు బలపరుస్తూ ఎంతో ఉదాత్తమైనటువంటి భావముతో అంతర్జాతీయ పరంగా అలీన సిద్ధాంతాన్ని ప్రచారం చేసి సత్ఫలితాలను సాధించిన మహానాయకురాలు. ఏదైనప్పటికీ ఇటువంటి దురదృష్టకర సంఘటన జరగడం, మన వారే యిలాంటి అకృత్యానికి పాల్పడడం అందరికి బాధాకరమైనటువంటి విషయము. ఇది జరిగిన వెంటనే దిగ్భ్రాంతి చెందాను. వెంటనే సోదరుడు రాజీవ్‌గాంధీగారికి, యిది జాతికి తలవంపులు, అ మానకరం అని తెలుపుతూ నా బాధను, సానుభూతిని వ్యక్తం చేయడం జరిగింది ఇది ఎన్నిసార్లు చెప్పినప్పటికీ బాధగానే వుండిపోతుంది. మన గుండెల్లో ఆరని ఆవేదన, తీరని బాధగా ఎప్పటికప్పుడు వుంటుంది. ఏదైనా కాంగ్రెస్ వ్యవస్థకు ప్రతిపక్షముగా వుంటున్న మేము, తెలుగుదేశము పార్టీవారము- ఈ దేశ సంస్కృతికి, వికాసానికి, నాగరికతకు అందరు కూడ వారసులు అని మరచిపోలేము. ఎప్పుడు కూడ యిటువంటి సంఘటనను, యిటువంటి హింసా విధానాన్ని తెలుగుదేశము ఆమోదించదు, ఎప్పుడు కూడ అనుమతించదు, అంగీకరించదు అని ఈ సభాముఖంగా వ్యక్తం చేస్తున్నాను. ఆనాడు జరిగిన దుస్సంఘటన చరిత్రలో మాయని మచ్చగా నిలచిపోతుందని చెబుతూ ఆ దుర్ఘటన పట్ల నా బాధను, సంతాపాన్ని వ్యక్తపరస్తూ, నా యీ మాటను ఈ సభాముఖంగా తెలియపరుస్తూ గౌరవనీయ సభ్యులందరు ఈ తీర్మానాన్ని ఏకోన్ముఖంగా ఏకాభిప్రాయముతో ఆమోదించవలసిందిగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :- అధ్యక్షా, మానవ జాతి చరిత్రలోనే ఈ ప్రపంచం పుట్టిన నుండి కూడ ఇంతటి పేరుప్రతిష్టలు గాంచినటువంటి మహిళ- ఒక రాజకీయ చరిత్ర సృష్టించిన వ్యక్తి పుట్టిందా లేదా అనేది చరిత్రలో ఎన్ని పేజీలు చదివినా కూడ ఎక్కడ కూడ అటువంటి మహిళ పుట్టినట్లు మనకు కన్పించదు. మన భారతదేశములోనే గాకుండా ప్రపంచ చరిత్రలో కూడ 70 కోట్ల ప్రజలపై 18 సంవత్సరాలు ఎన్నికల ద్వారా ప్రజల ప్రేమ ద్వారా ప్రభుత్వం చేసినటువంటి నాయకురాలు కేవలం ఇందిరాగాంధీగారు అనేది స్పష్టంగా కన్పిస్తుంది. మన భారతదేశములోనే గాకుండా 101 అలీన దేశాలకు ఆమె అధ్యక్షురాలుగా ఎన్నికై అయి ప్రతి భారతీయ పౌరుడికి కీర్తిని, ప్రతిష్ఠను, గౌరవాన్ని

సంపాదించి పెట్టినటువంటివారు ఇందిరాగాంధీగారు. మన ఆంధ్రదేశానికి ఇందిరాగాంధీగారికి చాలా దగ్గర సంబంధం వుందని మనవి చేయకతప్పదు. ఎంత పెద్ద నాయకులు అయినా ఎంత పెద్ద పేరుప్రతిష్టలు గాంచినటువంటి లీడర్సు అయినా రాజకీయ రంగములో అప్స్ అండ్ డౌన్స్ వుండక తప్పదు. ఈ రోజు మనం చాలా మంచి పరిస్థితిలో వున్నాము. రేపు ఏమి జరుగుతుందో తెలియదు. నవంబరు 1, 1977 నాడు ఆమె రాయబరేలి నియోజకవర్గంలో డిఫీట్ అయి వస్తూ హైదరాబాదులో దిగినప్పుడు ఆమెకు స్వాగితం చెప్పడానికి చాలా తక్కువమంది వచ్చారు. ఆమె అప్పుడు కూడ కాంగ్రెస్ ప్రెసిడెంటే. ఇక్కడి నుండి గుల్బర్గా వెడుతుంటే మధ్యలో జహీరాబాదులో అర్ధరాత్రి నేను ఒక మీటింగును అరేంజ్ చేశాను. సుమారు 60, 70 వేల మంది ఆమె దర్శనానికి వచ్చారు. దాని తరువాత తమకు తెలిసినటువంటి విషయం. 1980 లో ఆమె మన ఆంధ్ర రాష్ట్రము నుండి పోటీ చేయడం జరిగింది. మొత్తం భారతదేశములో కేవలం ఆంధ్ర రాష్ట్రము ఒక్కటే కాంగ్రెస్ (ఐ) రాష్ట్రంగా మిగిలి వుండెను. ఇక్కడి నుండి పోటీ చేయుమని రిక్వెస్ట్ చేసినప్పుడు ఆమె మెదక్ నియోజకవర్గము నుండి పోటీ చేయడానికి ఒప్పుకున్నారు. అప్పుడున్నటువంటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు, నేను ఆమెకు రెండు మాటలు చెప్పేవుంటిమి. నన్ను ఎలక్షను ఏజంటుగా పని చేయుమని చెప్పినప్పుడు నేను మంత్రిగా వుండి పని చేయను, నేను రిజైన్ చేసి పని చేస్తాను అన్నాను.

రెండవది ముఖ్యమంత్రిగారు, నేను వారిని రిక్వెస్ట్ చేసినది యేమిటంటే "ఈనాడు మీరు ప్రధానమంత్రిగా లేకపోయినా మీ వ్యక్తిత్వం, మీ పర్సనాలిటీ చాలా పెద్దది" అని అన్నాము. మేము చిక్కమంగుళూరు ఎలక్షను చూసినాము. ఆమె ఆమె నియోజకవర్గం అంతా తిరిగినారు. ఆ తీరు కాకుండా "మీరు సంగారెడ్డికి వచ్చి నామినేషను వేసి, తిరిగి వెళ్ళి భారతదేశం అంతా తిరగండి. ఇక్కడ మేము చూసుకుంటాము. అక్కడ ఎలక్షను అయిన తర్వాత యిక్కడ తిరగండి" అని చెప్పడం జరిగింది. ఆ ప్రకారం యిక్కడ నామినేషను వేసి తిరిగి వెళ్ళిపోయినారు. ఈ నియోజకవర్గం ప్రజలు 2 లక్షల 20 వేల మెజారిటీతో ఆమెను గెలిపించినారు. ఆమె రాయబెరేలి నియోజకవర్గం నుంచి కూడా గెలిచినారు. అప్పుడు ఆమెకు రెండు విధాలయిన సమస్యలు వచ్చినాయి. రాయబెరేలీ ఆమె నేటివ్ డిస్ట్రిక్ట్, నేటివ్ స్టేట్ కావడంవల్ల, రాయబెరేలీ నుంచి లేక మెదక్ నుంచి ఎక్కడ నుంచి రిజైన్ చేయాలి, ఎక్కడ నుంచి రిజైన్ చేయాలి అనేది ఉత్పన్నం అయింది. ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన మహానాయకులు అంతా ఆమె పైన రాయబెరేలీ నుంచి రిజైన్ చేయవద్దు అని ఒత్తిడి తెచ్చినా కాని ఆమె మెదక్‌ను రిజైన్ చేసి రాయబెరీ నుంచి రాజీనామా చేసి మెదక్ నియోజక ప్రజలకు ధైర్యాన్ని, సాహసాన్ని కల్గించినారు. ఆమె యిక్కడ యెన్నిక అయిన తర్వాత మన రాష్ట్రాభివృద్ధికి కృషి చేసినారు. ఎవరినీ నిందించడం కాదు; శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉండి కూడా జిల్లా డెవలప్

మెంటల్ కమిటీలకు, జిల్లా పరిషత్తు సమావేశాలకు హాజరయినారు. నేనప్పుడు జిల్లా డెవలప్ బోర్డు మీటింగు ప్రిసైడ్ చేస్తూ ఉండే వాడిని. ఆ సమయంలో ఎన్నో కార్యక్రమాలు మన హైదరాబాదు ఎయిర్‌పోర్టు ఎక్స్‌పాన్షన్ అయితేనేమి, యిక్కడనుంచి సరుకులు పంపే యేర్పాటయితేనేమి, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అయితేనేమి, లైట్ కమర్షియల్ వెహికల్ అయితేనేమి రైల్వే లైను కరీంనగర్ నుంచి మెదక్‌కు సిద్దిపేట్ల నుంచి పటన్ చెరువు దగ్గర కలిపే రైల్వే లైను అయితే నేమి జిల్లాపరిషత్తు రిజల్యూషను చేసుకొని, యివన్నీ కాకుండా మెదక్, శ్రీకాకుళంలో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటల్ స్కీమ్స్, న్యూక్లియర్ ప్లాంట్ అని పెట్టి ఇందిరా గాంధీగారిని రిక్వెస్ట్‌చేసి యివన్నీ శాంక్షన్ చేయించుకున్నాము. ఈనాడు ఆమె లేకపోవడం మన రాష్ట్రానికి తీరని లోటు అని మనవిచేస్తున్నాను. అక్టోబరు 28న నేను ఫోన్ చేసినాను. అప్పుడు 1,2 రోజులు ముందు ఆమె యిక్కడ అల్లర్లు జరిగి నప్పుడు చూడడానికి వచ్చి సిద్దిపేట వచ్చినాను సిద్దిపేట నుంచి మెదక్‌కు వచ్చినప్పుడు, మెదక్‌జిల్లా శాసనసభ్యులు సమితి అధ్యక్షులు, జిల్లాపరిషత్తు చైర్మన్ అందరూకలిసి యీ సారి కూడా యిక్కడనుంచియే పోటీ చేయవలసిందిగా ఆమెను రిక్వెస్ట్ చేయడం జరిగింది. సరే మాట్లాడుతాను 28వ తేదీన ఢిల్లీకి రండి అని ఆమె చెప్పడం జరిగింది. నేను అక్కడకు వెళ్ళి యే నాడు అయితే 11 గంటలకు ఆమెను మీట్ కావడానికి అప్పాయింట్ మెంటు యిచ్చినారో అదే రోజు తొమ్మిదిన్నర గంటలకు హత్య జరిగింది. తమకు తెలుసు ఒక రోజున ఆమె ఉభయ సభలో మాట్లాడుతూ యేమని అన్నారంటే యీ దేశ సంరక్షణకు, యీ దేశ ఐక్యతకు, యీ దేశం సంఘటితంగా ఉండేందుకు నేను నా ప్రాణాన్ని అయినా యిస్తాను, నా రక్తాన్ని యిస్తాను, నా జీవితాన్ని యిస్తాను కాని యీ దేశాన్ని ముక్కలు ముక్కలు మాత్రం కానివ్వను'' అని అన్నారు. ఈ దేశంలో మత పిశాచ శక్తులు కాని, ప్రాంతీయ తత్వాన్ని బలపరిచే శక్తులు కాని పంజాబులో యీ విధమైన అరాచక శక్తులు యెక్కడయితే ఉన్నాయో అక్కడ అణచి వేయడానికి సర్వ విధాల సాహసంతో కృషి చేసినారు. ఆమె యింటిలో ఉన్నటువంటి పోలీసు అధికారులే 39 గుండ్లు కొట్టి ఆమెను హత్య చేసినారంటే వారు దేశానికే ద్రోహం చేసినారని భావిస్తున్నాను. అప్పుడు నేను హాస్పిటల్‌కు వెడితే అక్కడ వేలాదిమంది గుమిగూడి ఉన్నారు. ఆ సంఘటన చూసి అక్కడున్న పెద్దలు పురుషులుకాని స్త్రీలు కాని పిల్లలు కాని అందరూ కండ్లు తిరిగి కన్నీరయి యేడుస్తూ ఉన్నారు. ఆ విధంగా ఏడ్చినారంటే పేద ప్రజానీకం కొరకు యీ దేశాభివృద్ధి కొరకు, యీ దేశ పేరు ప్రతిష్ఠల కొరకు ఆమె చేసిన సేవలే కారణం అని చెప్పాలి. ఆ సేవలు మరువరానివి. ఇటువంటి హత్య మన దేశానికే కాదు ప్రపంచానికే తీరని నష్టాన్ని కలిగించిందని తెలియజేస్తూ మా పార్టీ తరపు నుంచి ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ యీ తీర్మానాన్ని అందరూ ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధీగారు సామ్రాజ్యవాద కుట్రలకు దేశములో మత శక్తుల యొక్క దురహంకారానికి, దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే శక్తుల యొక్క కుట్రలకు బలి కావడం అనేది మనందరికి తెలిసిన విషయమే. ఆమె చనిపోయిన తర్వాత యింత కాలానికి కూడా యీ కిరాతక చర్య యెవరు చేయగలిగినారనే భోగట్టా మన ప్రజల ముందు ఉంచజాలలేక పోతున్నాము. అంతే కాదు యింకా పెద్ద పెద్ద మన దేశ రహస్యాలు బయట పడకుండా ఉన్నాయనేది పత్రికలలో చూస్తూనే ఉన్నాము ఇవన్నీ మన ప్రజలు చూసి మన దేశం యేమి అవుతుందనేది ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాలు పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. అది ప్రజల ముందుకు రావలసిన అవసరం ఉంది. ఈ హత్యకు బాధ్యులు యెవరు? యేమి జరిగిందనేది ప్రజల ముందు పెట్టకుండా కేవలం కావలాదారుల వల్ల జరిగిందనేది యే మాత్రము అంగీకరించవలసిన విషయం కాదు. సామాన్యమైన కథలు చెబుతున్నారు. ఈ హత్య వెనుక ఉన్నటువంటి కుట్ర యేమిటి? దీనికి కారణం యేమిటో ప్రజల ముందు పెట్టి చర్య తీసుకోవలసిందిగా కోరుతూ యీ దారుణమైన హత్యకు తీవ్ర సంతాపాన్ని మా పార్టీ తరపున తెలియజేస్తూ యీ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, ఆ నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారి మరణం యావత్తు భారతదేశానికి శాంతి కాములయిన యావత్తు ప్రపంచ ప్రజలకు తీరని నష్టం కల్గించింది. శ్రీమతి ఇందిరాగాంధీగారి రాజకీయ, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉన్నటువంటి ప్రతిపక్ష పార్టీలతో ఆమెకు అనేక విభేదాలు ఉండ వచ్చును. అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీకి ఇందిరాగాంధీగారి అంతరంగిక విధానాల పట్ల మౌలికమైన భిన్నాభిప్రాయాలు ఉండడం అనేక దశాబ్దాలుగా కాంగ్రెసు పార్టీ అంతరంగిక విధానాలతో పోరాడుతూ రావడం అందరికీ తెలిసిన విషయమే.

ఏది ఏమైనప్పటికీ, భారత దేశము యొక్క స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోవడం, మన దేశము యొక్క సమగ్రతను, సమగ్రతను కాపాడుకోవడం కోసం సమైక్యతను నిలుపుకోవడం, మనదేశము యొక్క స్వాతంత్ర్యాన్ని తిరిగి నాశనము చేసే ప్రపంచ సామ్రాజ్య విధానం ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్య విధానం భారతదేశం వెనుక, వెన్నుపోటు పొడవడానికి, స్వాతంత్ర్యాన్ని హరించడానికి వారు పన్నిన కుట్రలన్నీ అనేక సందర్భాలలో చూస్తూ ఖండిస్తూ వచ్చారు కూడా శ్రీమతి ఇందిరాగాంధీ గారు. తూర్పున బంగళాదేశ్, పశ్చిమాన పాకిస్తాన్, దక్షిణాన శ్రీలంకలలో సైనిక చర్యలచే భారతదేశంవైపు గురిపెట్టి, స్వాతంత్ర్యాన్ని హరింపజేయడానికి ప్రపంచ సామ్రాజ్య విధానము చేసిన కుట్రలన్నీ మనం వ్యతిరేకిస్తు వచ్చాము. అదృష్టవశాత్తు భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీగారు అన్ని సందర్భాలలో ధైర్య సాహసాలతో నిష్పక్షపాతంగా

నిర్ద్వంద్వంగా సామ్రాజ్యవాద విధానాన్ని ఖండిస్తూనే వచ్చారు. స్వాతంత్ర్య పరిరక్షణ కొరకు 70 కోట్ల భారత ప్రజలు వీర కంఠముతో ఈ దేశాన్ని సంరక్షించుకొంటారని ప్రపంచ సామ్రాజ్యవాద విధానాన్ని వ్యతిరేకించి పోరాడుతామని ప్రపంచానికి శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రకటించినందువల్లనే సామ్రాజ్యవాదులకు కన్నెర్రైంది. ఆమెను మన మధ్య నుండి తీసుకొనిపోయి, ఆమె అనుసరించే రాజకీయ విధానాలను ఆమె అనుసరించే స్వాతంత్ర్య శాంతి విధానాలను వెనక్కి నెట్టే ఉద్దేశముతో సామ్రాజ్యవాదుల ఏజెన్సీ అయిన సి.ఐ.ఎ. ప్రపంచ వ్యాప్తంగా పన్నిన కుట్రల ప్రకారంగానే అనేక దశాబ్దాల నుండి సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకులైన వీరులను, స్వాతంత్ర్య నాయకులను హత్యచేసిన ఫక్కీలోనే, పద్ధతిలోనే శ్రీమతి ఇందిరాగాంధీగారి హత్యకు పూనుకొన్నారు. హత్య చేశారు. ఈ హత్య నిజంగా మన దేశ ప్రజలందరికి ఒక సవాలు లాంటిది. ఈనాడు సామ్రాజ్య వాద విధానాన్ని ఎదిరిస్తారా? లేక దానికి తల ఒగ్గుతారా? సామ్రాజ్యవాద విధానానికి వ్యతిరేకంగా, పార్టీ విభేదాలు మాని, సమైక్యంగా వుంటారా? లేక చీలిక పెట్టుకొని స్వాతంత్ర్యాన్ని కోల్పోతారా? రాజకీయ పార్టీలన్నీ దీనినొక సవాలుగా తీసుకొని సమైక్యంగా సామ్రాజ్యవాద విధానానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించి, దేశ సమైక్యతను, సమగ్రతను, స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకొని ముందుకు పోవలసిన గుణపాఠము ఆమె హత్యద్వారా మనము నేర్చుకున్నాము. అనేది నిస్సందేహమైన విషయం. ఇందిరాగాంధిగారు అంతర్జాతీయ రంగముతోబాటు, అలీన విధానము- నెహ్రూగారు వేటినైతే ప్రారంభించారో వేటినైతే సోషలిస్టు దేశాలు బలపరచాయో వాటి కనుగుణంగానే ఇందిరాగాంధీగారు నడుస్తూ వచ్చారు. ఏ విధానాన్ని అయితే అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకిస్తూ, అంతర్జాతీయ ఆర్థిక విధానంలో అంతర్జాతీయ బ్యాంకింగ్ విధానంలో అనేక విధానాలలో ఈ అలీన విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. దానికి వ్యతిరేకంగా అలీన దేశాల మహాసభలు అంతర్జాతీయంగా కొనసాగుతూ వచ్చాయి. మొన్న మందేశంలో కూడ అలీన దేశాల మహాసభలు దిగ్విజయంగా జరిపించారు. శ్రీమతి ఇందిరాగాంధీ గారు అంతర్జాతీయ నాయకురాలిగా రావడం మనమందరంగర్వించతగ్గ విషయం. మన దేశ ప్రజల యొక్క వాంఛకు ప్రతీకగా ఆమె నిలుచున్నందులకు గర్వించాము, సంతోషించాము. అంతరంగిక ఆర్థిక విధానంలో కూడా అటు అంతర్జాతీయంగా అలీన విధానంతోబాటు స్వాతంత్ర్య ఆర్థిక విధానాన్ని, స్వావలంబన విధానాన్ని నిర్మించుకోవలెనని ఆమె మనస్ఫూర్తిగా ప్రయత్నం చేయడం, స్వావలంబన విధానం - సామ్రాజ్య వాదులపైన, పరాయి దేశాలపైన ఆధారపడకుండా, స్వాతంత్ర్య ఆర్థిక విధానాన్ని నిలబెట్టుకోవలెనని ప్రయత్నించడం నిజంగా మన ఆర్థిక విధానానికి మన జాతి పురోగతికి చాలా ముఖ్యమైన విధానం. ఈ ప్రపంచ శాంతి, అలీన విధానము, స్వావలంబన విధానము ఈ మూడు మౌలిక విధానాలపైన ఆమె ఖచ్చితంగా నిలబడి,

ఆమె భారత ప్రజల యొక్క అంతరాత్మలలో వున్న కోరికలకు ప్రతీకగా నిలబడినందు వల్ల ఆమె హత్యకు గురైంది. ఆమె హత్యకు గురైన సందర్భములో, పంజాబులోని వేర్పాటు వాదులను సామ్రాజ్య వాదులు ఉపయోగించుకొన్నారు. అంతర్జాతీయ ద్రోహులు ఉపయోగించుకొన్నారు. ఇటువంటి మహత్తరమైన, బృహత్తరమైన ఉన్నతమైన, ఉద్దేశ్యము కాదు. ఆత్మార్పణ చేసిన ప్రధానిగా, ఒక మహిళగా, భారత జాతి సాంప్రదాయాలను నిలబెట్టుకోడానికి ఆత్మార్పణ చేసిన వీరనారిగా, భారతదేశ చరిత్రలో ఆమె పేరు సువర్ణక్షరాలతో లిఖించబడుతుందని సగర్వంగా మనవి చేస్తున్నాను. అటువంటి వీరవనితపై, ఈనాడు శాసనసభ ముందు తమరు ఈ సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం, అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. మా పార్టీ తరపున సంపూర్ణమైన ఆమోదాన్ని ప్రకటిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధీ గారి కుటుంబానికి మా సానుభూతిని తెలియజేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, ఇందిరాగాంధీ గారితో జనతాపార్టీకి సిద్ధాంతపరంగా వైరుధ్యం వున్నప్పటికీ, ఆమెను ప్రశంసించకుండా వుండలేము. శ్రీమతి ఇందిరాగాంధీ గారు భారతదేశములోనే కాదు యావత్ ప్రపంచములోనే పెద్ద నాయకురాలు. ఆమె ప్రోద్బలంతో రక్షింపబడ్డ ప్రణాళికా విధానాలవల్ల కోట్లాది ప్రజల ముఖ్యంగా పేద ప్రజల హృదయాలలో ఆమె శాశ్వతంగా చోటు చేసుకొన్నారు. అదే విధంగా ప్రపంచ అలీన దేశాల సమైక్య సంధాతగా నిలచి భారతదేశానికి, కీర్తి ప్రతిష్టలను తెచ్చారు. ఇటాంటి సమయంలో ఇలాంటి పరిస్థితులలో ఆమె దారుణంగా హత్యకు గురయినందుకు ఆమె కుటుంబానికి మా ప్రగాడ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో నాకు ముఖ్యంగా బాధ కలిగించేది ఏమిటంటే, ఇటువంటి నాయకుల మరణం పట్ల సంతాప తీర్మానములో సభ్యులు పాల్గొంటున్న సందర్భంలో ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవడం

మిస్టర్ స్పీకర్ :- కౌన్సిల్ జరుగుచున్నది. అక్కడకు వెళ్ళారు.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- క్షమించాలి... కౌన్సిల్ వుండవచ్చు సమయం యిచ్చి, మొత్తం ఈ విచారాన్ని ఇతర సభ్యులతోపాటు పాలుపంచుకొని బయటకు వెళ్ళి వుండే బాగుండేది. ఇక ముందు అటువంటివి జరగకుండా చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

* SRI MOHD, MUKARRAMUDDIN :- Sir. Smt. Indira Gandhi was a great leader and a lover of democracy. Her loss is a national loss. I must, at this juneture point out that when

she last visited Andhra Pradesh, she visited the area after the 9th September, 1984. Incident to condone the bereavement of many of the families who lost their lives and also their properties. She was generous enough to console them and immediately announced a grant of Rs. 10 lakhs from the Prime Minister's Relief Fund. Incidentally that amount has not so far been disbursed. It could be a befitting tribute to her if the amount is immediately disbursed. Thank you.

శ్రీ ఎం. ఓంకార్ :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరా గాంధీ గారి మరణం అతి పాశవికమైంది. ఆమెపై జరిగిన ఈ దారుణాన్ని ఎం.సి.పి ఐ. తరఫున చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ సందర్భంలో ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. అదే సమయంలో ఆమె గారిని హత్యచేసిన శక్తులు కేవలం తుపాకులు పట్టుకొన్న ఆ 2-3 వ్యక్తులు మాత్రమే కాదు. దీని వెనక అమెరికా సామ్రాజ్యవాదం అంటే సి ఐ ఏ. వుందని అన్న విషయం నిర్వివాదాంశం.

ఇపుడు దురదృష్టము ఏమిటంటే శ్రీమతి ఇందిరాగాంధి పరిపాలన ఆమె తండ్రి గారి పరిపాలన దశాబ్దాలుగా జరిగింది కాబట్టి వారు ఆశించిన ఆర్థిక, రాజకీయ విధానాల వల్ల అమెరికా సామ్రాజ్యవాదులు మన దేశంలో ఒక బలమైన స్థానం సంపాదించుకోడానికి వీలు కలిగింది. చివరకు అది ఎంతవరకూ పోయిందంటె ఆ సామ్రాజ్యవాదులతో కలిసి మన దేశంలోని వారే శ్రీమతి ఇందిరాగాంధిని హత్య చేయడం జరిగింది. కాబట్టి యిపుడు మన దేశం చేయవలసిన పని ఏమిటంటే యీ అమెరికా దేశాన్ని మన దేశానికి శత్రు దేశంగా పరిగణించి వారికి మన దేశంలో వున్న ఆస్థులను జప్తు చేసుకోవాలి. అట్లా చేస్తేనే ఈ అమెరికన్ సామ్రాజ్యవాద శక్తులను మన దేశంలో అరికట్టగలుగుతాము. లేకపోతే మన దేశంయొక్క సార్వభౌమత్వాన్ని మనం నిలబెట్టుకోలేము. కాని యిపుడు యీ కాంగ్రెసు ప్రభుత్వంవారు అందుకు విరుద్ధమైన విధానాలు అనుసరిస్తున్నారు. అదే నాకు చాలా బాధగా ఉంది. ఈ విధంగా మన దేశాన్ని అంతమొందించే ఆలోచన గల సామ్రాజ్య వాదులను వారి పనులు చేసుకునే అవకాశము కల్పిస్తున్నారు. మన భారతదేశం బహు జాతులతో కూడిన దేశం. కొన్ని దశాబ్దాలుగా మన దేశంలో పేదరికం అనుభవించిన తరువాత 35 సంవత్సరాల క్రితం మనం స్వాతంత్ర్యము సంపాదించుకున్నా దురదృష్టమైన విషయము ఏమిటంటే బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా రాజకీయ చైతన్యముతో పోరాటము చేసిన తరువాత కూడా యిపుడు యింకా ప్రజలకు స్వేచ్ఛలేదు. స్వాతంత్ర్యము లేదు. ఇపుడు ఇంగ్లీషు వచ్చినవారు మాత్రమే మన దేశంలో యింకా ప్రథమ శ్రేణి యువకులుగా చలామణి అవుతున్నారు కాని మాతృభాష నేర్చుకున్నవారికి ఎటువంటి ప్రాముఖ్యత లేదు. ఇక ఆర్థిక వనరులు మునిసిపాలిటీలకు సమకూర్చడం విషయంలోనేమి, ఇతర రంగాలలో 5-30 p.m.

ఆర్థికంగా స్వయంసమృద్ధి సాధించుకోవడం విషయంలోనేమి మనము చాలా వెనుకబడి ఉన్నామని అందరికీ తెలుసు. మన దేశంలో ఒక జాతికి, మరొక జాతికి, ఒక మతానికి మరొక మతానికి విభేదాలు కల్పించడం వల్ల మన విధానాలు ఏ విధంగా ఉన్నాయో మనము ఆత్మపరిశీలన చేసుకుంటే మనకే తెలుస్తుంది. కేవలం తినడానికి తిండి, ఉండ డానికి ఇళ్ళు, కట్టుకోవడానికి బట్ట మనము పేద ప్రజలకు అందించలేని స్థితిలో ఉన్నాము. కేవలం గుడ్డితనంగా వాదించి సమస్యలు పరిష్కారానికి మార్గాలు కనుక్కోకపోతే సమ స్యలు యింకా జటిలం అవుతాయి. అందువల్ల ప్రభుత్వం తీసుకునే ఆర్థిక విధానాలలో, ఆంతరంగిక విధానాలలోనే దేశం భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇపుడు యీ ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలవల్ల డబ్బు ఉన్నవారు యింకా కోటీశ్వరులు అయిపోతున్నారు. పేదలు నిరుపేదలు అయిపోతున్నారు ఇటువంటి పరిస్థితులను తొలగించకుండా దేశానికి స్వాతం త్ర్యం సంపాదించుకున్నామని చెప్పుకోవడం వల్ల విలువ ఏమీ ఉండదు. ఒక విధంగా చెప్పాలంటే వివిధ భాషా, జాతులను అణచిపెట్టే విధానం అనుసరిస్తే అది విదేశసామ్రాజ్య వాదులకు ఉపయోగపడుతుంది. విదేశ సామ్రాజ్యవాదులను మనదేశంలో తల ఎత్తుకో కుండా చేయాలంటే ఆర్థికంగా, రాజకీయంగా మనము స్వయంపోషకులము కావాలి. ఇపుడు ఇందిరాగాంధి హత్యవల్ల మనదేశంలో ఎన్ని బేధాభిప్రాయాలు గలవారు ఉన్నా వారు అందరూ కలిసి కంటతడిపెట్టినారు. కాని యిక్కడ ఆలోచించవలసిన విషయం ఏమిటంటే ఒక ఢిల్లీ పరిసరాలలోనే ఒక ప్రత్యేక జాతిని 5,000 మందిని ఊచకోత పెట్టి చాలా బాధించడం జరిగింది. అది మంచి పని కాదు. ఇది చాలా ప్రమాదకరమైన విష యాలకు దారితీస్తుంది. అటువంటి విషయాలు యికముందు జరగకుండా చూడకపోతే యీ భారతదేశంలో స్వేచ్ఛా పౌరులుగా జీవించే అవకాశం ఉందని అనుకొన్నవారందరికీ చాలా బాధ కలుగుతుంది. మేము యీ భారత యూనియన్‌లో స్వేచ్ఛా పౌరులుగా ఉన్నామని, సుఖంగా జీవిస్తున్నామని చెప్పుకునే విధంగా మన విధానాలు ఉండాలి. స్వతంత్ర జీవ నానికి, ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా మన విధానాలు ఉండాలి. మరొకసారి యిటువంటి దారుణ హత్యలు జరగకుండా చూడాలని, అందుకొరకు మన దేశంలో ఉన్న ఈ అమెరికన్ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :- అధ్యక్షా, ఈనాడు ఎనిమిదవ ఆంధ్రప్రదేశ్ అసంబ్లీ సమావేశము జరుపుకుంటున్న సమయంలో శ్రీమతి ఇందిరాగాంధి దారుణ హత్య చర్చించవలసివచ్చింది. అందుకు యిక్కడ అందరూ విచారించక తప్పదు. శ్రీమతి ఇందిరా గాంధి మరణవార్త ఆనాడు అక్టోబరు 31 నాడు నిజంగా భారతదేశంలో ఉన్న ప్రజలకు హృదయాలలో పట్టపగలే చిమ్మచీకటి ఏర్పడింది. ఆమె మరణవార్త వినగానే భారత దేశంలో కుల, మత, జాతి ప్రసక్తి లేకుండా అందరూ కంటతడి పెట్టుకున్నారు. ఆనాటి దారుణ హత్యవల్ల నిజంగా ఇందిరాగాంధి భారతదేశ ప్రజలలో ముఖ్యంగా స్త్రీలలో మన

దేశంలోనే కాక ప్రపంచానికి అంతటికీ కూడా ఆమె ఎంత గౌరవింపబడిందో తెలిసింది. శ్రీమతి ఇందిరాగాంధి భారతదేశంలోనే కాక ప్రపంచం మొత్తంలో ఈ దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన మహిళ. ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధి చనిపోవడం ఈనాడు గుర్తు చేసుకుంటే ఎంతో బాధతో కుమిలిపోవలసి వస్తుంది. ఆనాటి ఆమె హత్య భారతదేశ చరిత్రలో నల్లని మచ్చగా ఉంటుందని చెప్పక తప్పదు. శ్రీమతి ఇందిరాగాంధి భారతదేశాన్ని ఆమె తండ్రి పోయిన తరువాత 18 సంవత్సరాలు, ఏవో మధ్యన కొన్ని మాసాలు తప్ప, చాలా చాకచక్యంతో పరిపాలించి ప్రపంచంలో ఈ భారతదేశానికి మంచి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. ఈ దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ఆమె అనేక ప్రణాళికలు వేశారు. మత సామరస్యాన్ని, మత సహనాన్ని పెంపొందింపజేసిన శ్రీమతి గాంధితో భారతదేశంలో ఒక శకం అంతం అయిపోయిందనుకోవచ్చును. ఇపుడు ఇందిరాగాంధి చనిపోయిన తరువాత ఆమె కుమారుడు ఆమె లేని లోటును తీర్చి ప్రధానమంత్రి పదవిని చాకచక్యంతో నిర్వహించారు. ఆమె హత్యరోజున చెలరేగిన దారుణ హింసాకాండను ఆపగలిగేరు, శ్రీ రాజీవ్‌గాంధి గారు ఈ దేశానికి తగిన ప్రధానమంత్రి అని నిరూపించుకున్నారు. ఆయన 24 గంటలలో అలజడులను అణిచివేసి ఈ దేశం విచ్ఛిన్నం కాకుండా చేయగలిగారు. అందువల్ల ఇందిరా గాంధియే గాక మొత్తం ఇందిరాగాంధి కుటుంబం యావత్తూ మన దేశానికి చేస్తున్న సేవలను శ్లాఘిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె ప్రభాకరరావు :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధీ హత్య భారత ప్రజానీకానికే కాకుండా, యావత్ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే కోట్లాది ప్రజానీకంలో చెరగని ముద్ర వేసినది. ఆవిడ తీసుకున్న ఎన్నో నిర్ణయాల, పాలసీల ఫలితాలే భారతదేశంలోని కోట్లాది ప్రజలకు, దారిద్ర్యరేఖకు దిగువన గల ఎంతో మందిని పైకి తీసుకుని రావడానికి ఉపయోగపడడంలో ప్రయత్నంచేయడం. కొంతవరకూ అవి విజయవంతం కావడం. బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల పథకము మొదలైన నిర్ణయాల వల్లనే పేద ప్రజల హృదయాలలో ఎంతో ప్రేమను చూరగొన్నది. అదేరకంగా ప్రపంచంలో ఉండే నాన్ అలైన్డ్ నేషన్స్ అన్నిటినీ ఒక వేదిక మీదకు తెచ్చి ప్రపంచ చరిత్రలోనే ఎప్పుడూ జరగని ఒకవిశేష సంఘటనను ఆమె చేసి చూపి, ఈ నాడు ప్రపంచంలో అర్థికంగా బాగా పైకి వచ్చిన దేశాలకు కన్నెర్ర కలిగించే ప్రయత్నం చేసింది. ఆవిడ ఎన్నో మంచి కార్యక్రమాలు తలపెట్టడమే కాకుండా సమాజంలో దురదృష్టకరమైన కుష్టురోగుల గురించి కానీ రెండు కళ్లూ లేని వారి గురించి కానీ వారి విషయంలో శ్రద్ధ వహించాలనే విషయంలో ప్రధానంగా అభిమతం ఉందని నిరూపించడానికి మెదక్ జిల్లాపరిషత్ సమావేశమునకు వచ్చిన సందర్భంగా ఆవిడ ఒక మాట అన్నారు." ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగింది కాని కుష్టు రోగుల గురించి కాని చూపు లేని వారి

గురించి కాని ఏమైనా కృషి చేశారా" అని అడిగినప్పుడు మా మిత్రులు బాగారెడ్డిగారు ఆమె ఇచ్చిన సలహాను పురస్కరించుకుని ఆ జిల్లాలో కుష్టురోగుల, అంధుల క్యాంపైన్ చేపట్టారు, ఆ రకంగా ఆవిడ మానవాళికి ఎంతో మేలు చేశారు. అటువంటి వ్యక్తి ఈ నాడు మన మధ్య లేకపోవడం ఈ తరం ప్రజలకు తీరని లోటు అని తెలియచేస్తూ, వారి కుటుంబానికి నా సంతాపాన్ని తెలుపుతున్నాను.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధీ గారి హత్య "రక్షకులే భక్షకులు" అనే తీరుగా అయి, ఈ సంఘటన చాలా తీవ్ర నష్టం కలిగించింది. ఎవరి మీదా ఎవరికీ నమ్మకం లేని పరిస్థితి ప్రభుత్వ యంత్రాంగంలో వచ్చింది. అటువంటి పరిస్థితిని ఆ రక్షక దళం వారే కల్పించారు. ఈ హత్య జరగడానికి గల కారణాలను, దాని వెనుక ఉన్న చరిత్రను ఒక్కసారి ఆలోచించవలసి ఉంటుంది. ఎవరో మదాంధులు, మతోన్మాదులు ఈ హత్య చేస్తే ఆ మతానికి సంబంధించిన వారినెంతో మందిని మూకుమ్మడిగా హత్య చేయడం ఢిల్లీలో జరిగింది. అది చాలా విచారకరమైన అంశము. ఎప్పుడైనా, ఎక్కడైనా మనమంతా హత్యా రాజకీయాలను ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీటిని ఏ పరిస్థితులలోనూ సమర్థించలేము. ప్రజాస్వామికులు, ప్రజాక్షేమం కోరేవారు ఎవరైనా కానీ, ఇటువంటి హత్యారాజకీయాలను, ఈ రకంగా దేశప్రధాని శ్రీమతి గాంధీని హత్య చేయడమూ, అది కూడా రక్షక భటులే చేయడము అనే దానిని తప్పనిసరిగా నిరసించాలి. అంతేకాక, దాంతో పాటు ఈ వేర్పాటు ధోరణులను సృష్టించేవారిని హెచ్చరిక చేయక తప్పదు. ఈ రకంగా కులాల పైన, ప్రాంతాల పైన, మతాల పైనా వేర్పాటు వాదాన్ని ప్రారంభించి, దేశాన్ని నష్టపరిచే కొన్ని శక్తులున్నాయి. ఒక మతానికి సంబంధించిన ప్రజలను సజీవంగా దహనం చేసి, ఇండ్లను కూల్చివేసి ఎంతో నష్టం కలిగించారు. మా పార్టీ తరపున దానిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. శ్రీమతి ఇందిరా గాంధీగారి మరణానికి నా సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరా గాంధీ మరణం పట్ల ఆ నాడు దేశ ప్రజలలోనూ, ప్రపంచ ప్రజలలోనూ, అన్ని వర్గాల వారు, అన్ని మతాల వారు ఎంతో సానుభూతిని వ్యక్తం చేశారు. ఇదెంతో శోచనీయమైన సంఘటన. ఒక దేశ ప్రధానికి అటువంటి దుస్థితి సంభవించడం ఎంతో అన్యాయం. దీనికి ఎవరు బాధ్యులు, దీని వెనుక ఎవరి హస్తం ఉందనేది కూడా ఆలోచించవలసిన సంగతి. ఆ నాడు ప్రధానమంత్రి రక్షణ బాధ్యతను స్వీకరించవలసిన మనుషులు ఎంతో అజాగ్రత్తగా ఉన్నారు. ముఖ్యులైన వారు లేరు. వారు వేరే పని మీద వెడితే, ప్రధాని రక్షణకు అవసరమైన ఏర్పాట్లు చెయ్యక పోవడం శోచనీయం. ఆ రోజు అక్కడ డ్యూటీలో వున్న వ్యక్తి

తనకు డ్యూటీ లేకున్నా, డ్యూటీ వేయించుకోవడం, అందుకెవరు బాధ్యులనేది తెలియదు. అంగరక్షకులు ఈ దారుణానికి తలపడడం విచారించవలసిన విషయం. ప్రతి రోజూ ఆమెను చిరునవ్వుతో పలుకరించేవారు, ఆ నాడు తుపాకీ గుండ్లకు బలి చేశారు. ప్రతి రోజూ లాగానే అప్పుడు కూడా చిరునవ్వుతో పలుకరిస్తున్నారనుకున్న ఆమెపై తుపాకీ గుండ్లను వర్షింపచేశారు. దీనికి బాధ్యులెవరన్నది ఆలోచించాలి. ఇంత వరకూ బయటకురాలేదు. ఇద్దరు మాత్రమే ప్రధాన నిందితులుగా ఉన్నారు. వారిలో ఒకరు అప్పుడే మరణించారు. ఆమె మరణం తరువాత జరిగిన సంఘటనలు ఎంతో శోచనీయమైనవి. కొన్ని వేల మంది ప్రాణాలు తీయబడినారు. మతతత్వం తమకు లేదని ఆ నాడు చెప్పిన వారే దీనికి బాధ్యులని కొందరు అన్నారు. ఈ విషయం విచారణలో తేలవలసి ఉంది. అది కూడా సమగ్రంగా జరిగితేనే బయట పడుతుంది. ఇంత వరకూ భారతదేశ చరిత్ర చూస్తే గాంధీ పేరు గల వారెవరూ కూడా సుఖంగా చనిపోలేదని అనిపిస్తోంది. మహాత్మా గాంధీ హత్య చేయబడినారు. ఫిరోజ్ గాంధీ మరణం అనుమానాస్పదం. సంజయ్ గాంధీ కూడా ప్రమాదంలో మరణించారు. తరువాత ఇందిరాగాంధీ గారు ఈరకంగా దారుణంగా చంప బడినారు. భగవంతుని దయ వలన ఇప్పుడున్న ఈ గాంధీ అయినా సుఖంగా ఉండాలని కోరుకుంటున్నాను. ఏమైనా ఆమె గొప్ప వ్యక్తి. మంచి మనిషి. అటువంటి వ్యక్తికి ఇటువంటి మరణం సంభవించడం విచారకరం. వారి కుటుంబానికి నా సానుభూతినివ్యక్తం చేస్తున్నాను.

శ్రీ కె బాపిరాజు (కైకలూరు) :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధి గారిని నేను రాజకీయాల్లో ప్రవేశించినప్పుడే చూశాను. ఆమెను చూసి, సంజయ్‌గాంధీగారిని చూసి నేను రాజకీయాలకు వచ్చాను. అంతకు ముందు నాకు తెలియదు. ఆ తరువాత ఎంతో సన్నిహితంగా ఆ కుటుంబంలో మెలుగుతూ వచ్చాను. ఇందిరాగాంధీగారు వేలమందిలో ఉన్నా నా మీసాలు చూసి నన్ను గుర్తుపట్టేవారు. ఆమె రెండవసారి ప్రధాని అయిన తరువాత ఇక్కడకు వచ్చినప్పుడు, ఎయిర్‌పోర్టులో మాజీ మంత్రి సరోజినీ పుల్లారెడ్డిగారు నన్ను చూపించి, ఇత నెవరో గుర్తుపట్టారా అంటే ఆమె ఒక్క నిమిషం తల గోక్కొని, మిస్టర్ రాజు అని అన్నారు. ఆ వార్తను పత్రికలలో బాక్సు కట్టి వేశారు. ఢిల్లీ పత్రికలు కూడా ఈ వార్తను ప్రచురించాయి. అంటే సామాన్య కార్యకర్తలను కూడా ఆమె ఎంతో గుర్తుపట్టేవారు. స్పీకర్‌గారూ, నేను తిరుపతి వెళ్ళి జుట్టు తీయించుకుని వస్తాను. అప్పుడు మీరే నన్ను గుర్తుపడతారో పట్టరో. కానీ ప్రధాన మంత్రిగా ఆమె సామాన్య కార్యకర్తలను కూడా గుర్తుపట్టేవారు. గుర్తుపట్టడంలో ఆమె దిట్ట అని పేరుంది. సామాన్యుడికి కూడా ఆమె అందుబాటులో ఉండేవారని చెప్పటానికి ఇదొక ఉదాహరణగా జరిగిన సంఘటన.

బాగారెడ్డిగారు చెప్పినట్లుగా ఎంతోమంది నాయకులు ఉన్నప్పటికీ ఆమె ఇక్కడ

దివి తాలూకా వచ్చినప్పుడు ఎవరూ కనీసం కానిస్టేబుల్ కూడా లేనప్పుడు నేను నా కారులో స్వయంగా ఆ కారును నేనే నడుపుకుంటూ ఆమెను తీసుకువెళుతుంటే - అప్పుడు మాజీ రెవిన్యూ మినిస్టరుగారు కూడా ఉన్నారు. నా డ్రైవింగు చూసి నాకు ఆమె రాజ ప్రముఖ్ అని పేరు పెట్టారు. వేలాది జనం మధ్యన సెక్యూరిటీ లేకుండా కారు నడప వలసి వచ్చింది. అన్ని రకాలుగా ఆమెకు అంగరక్షకుడిగా ఉన్న నా మీద ఆమె అభి మానం ఎల్లప్పుడూ చూపేది. తరువాత కూడా నాకు సీటు ఇవ్వనప్పటికీ ఇండిపెండెం టుగా ఉండి అమ్మ బిడ్డను కాబట్టి ఆమె మీద విశ్వాసంతో ఉండి నేను ఇండిపెండెంటుగా గెలిచాను. ఆ తరువాత రాష్ట్ర కాంగ్రెసువారు నన్ను ఆమోదించి పార్టీలో జాయిన్ చేసుకో నప్పటికీ పార్లమెంటరీ బోర్డులో ఆమె మాట మీద ఏకగ్రీవంగా నన్ను ఆమోదించడం జరిగింది. ఎక్కడయినా పి. సి. సి. లోనే పార్టీ శాసన సభ్యులుగా జాయిన్ అవుతారు తప్ప పార్లమెంటరీ బోర్డులో జాయిన్ చేసుకోవడం అనేది ప్రప్రథమంగా జరిగిందని దేవరాజ్ అర్స్ గారు కూడా చెప్పడం జరిగింది. చిక్‌మగుళూరులో కూడా 15 రోజుల పాటు ఆమెతో సన్నిహితంగా తిరగడం జరిగింది. ఇంకా ఎన్నో కార్యక్రమాలలో చూస్తూ వచ్చాను. సామాన్యమయిన ప్యూన్ దగ్గరనుంచీ ఆవిడ సన్నిహిత్వం చూపారు. ఆవిడకు జరిగిన అన్యాయం కూడా అక్కడే జరిగింది. చిన్న పెద్ద అనకుండా ప్రతి వారినీ చిరునవ్వుతో పలకరించే అలవాటు ఆమెకు ఉన్నది. ఆమె మంచితనాన్ని దుర్వి నియోగం చేసారనే బాధ ఎంతయినా ఉంది. చిన్న ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. ఎంత చిన్న చిన్న విషయాల్లో కూడా ఆమె ఎంత చనువుగా ఉంటుందో దీనికి ఉదాహరణ. నాగార్జునసాగర్‌లో చెన్నారెడ్డిగారు, ఆమె నేను కలిసి భోజనం చేస్తున్నాం. నేను పెరుగు అన్నం భోజనం చేస్తుండగా, ఆమె భోజనం చేయడం ఆపి నేను పెరుగు అన్నం మీసాలకు అంటకుండా ఎలా తింటున్నానాఅని అబ్జర్వ్ చేస్తూ ఉండిపోయింది. మిస్టర్ రాజూ హౌ ఆర్ యూ మేనేజింగ్ టు ఈట్ అని ఆవిడ ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తుంటే, అంతకు ముందు శుభ్రంగా భోజనం తినే నేను ఆమె అడిగిన తరువాత అన్నం అంతా మీసాలకు పూనుకున్నాను. అంత పెద్దమనిషికూడా ఇంత చిన్న విషయాలు పట్టించుకునేది. భారతదేశంలో ప్రధాన మంత్రి అంటే క్రింది వాళ్ళు ఆమె పేరు చెప్పుకుని హడలి బెదరి చచ్చారేమో కానీ, ఆమె ఎవరినీ ఎప్పుడూ నోరు తెరచి ఒక్కమాట అనేది కాదు. ఆమెతో ఎన్నో సంవత్సరాలు అంత సన్నిహి తంగా తిరిగిన నేను గ్రహించిన విషయం అది. ముఖ్యమంత్రిగారు ఆమె గురించి మాట్లాడుతూ ఉంటే నేను అనుకున్నాను. కనీసం ఆమె చనిపోయిన తరువాతయినా ఆమెను ఎంతగానో అర్థం చేసుకున్నారని, చాలా సంతోషించాను. పార్టీ పరంగా ఆమెను వ్యతిరేకించారేమో కానీ, వ్యక్తిగా ఆమెకున్న గొప్పతనం ఆయన చెబుతుంటే నాకు చాలా

సంతోషం అయింది. బ్రతికి ఉండి చనిపోయిన వారిలాగా చాలామంది ఉంటారు. కానీ చనిపోయి కూడా బ్రతికి ఉన్నట్లుగా ఉన్న మహా వ్యక్తులలో ఆమె ఒకరని ఎంతో నమ్ముతున్నాను. అసలు తెలుగుదేశం పార్టీని ఇప్పుడు మనం స్థాపించుకున్నాము. జై ఆంధ్ర మూమెంటులో ఇది చెక్కలు ముక్కలు అయిపోయేది. నేను ఎవరితోనూ తగాదా తెచ్చుకునేవాడిని కాదు. అందరితోనూ మంచిగా ఉండేవాడిని. ఆనాడు ఖలిస్తాన్ సపరేట్ కావాలని పోరాడింది. జై ఆంధ్ర మూవ్‌మెంటులో విడిపోయి ఉంటే మనం ఇక్కడ ఈ విధంగా కలుసుకునే వాళ్ళం కాదు. అలా కాకుండా కాపాడిన మహాతల్లి ఆమె. ఎన్నో బూతులు, ఎన్నో చెడ్డలు ప్రజలచేత తిని ఆంధ్రను, తెలంగాణాను విడిపోకుండా కాపాడి భద్రంగా పూవులతో మెట్లు కట్టిన మహాతల్లి అని చెబుతున్నాను. ఎప్పుడు ఏ రకంగా ఉన్నా ఆత్మగౌరవాన్ని కాపాడుతూనే ఉంది. ఇవ్వాళ ఈ తెలుగు దేశం కానీ ఏ దేశం కానీ ఈ భారతదేశంలో సుభిక్షంగా, ఉల్సాహంగా ఉంటే ఆ తల్లి ఆత్మకు శాంతి కలుగుతుంది. ఏ పార్టీ అయినప్పటికీ ఆమెను సహృదయంతోటి గౌరవించగలరని నేను మనవి చేసుకుంటూ అధ్యక్షా, మీరు నాకు ఈ అవకాశాన్నిచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు : అధ్యక్షా, ఇందిరాగాంధీ గారి దారుణ హత్యామరణంపట్ల భారతదేశానికే కాదు ప్రపంచానికంతటికీ బాధ కలిగించిన విషయం. అందరూ ఆనాడు విచారించారు. ఈనాడు ఈ సంతాప తీర్మానం పెట్టడానికి అందరూ ప్రశంసించారు. ఆమె 1966 లో ప్రధానమంత్రిగా ఛార్జ్ తీసుకున్నప్పటినుంచీ పేద, బడుగు వర్గాల వారికి ఆర్థికంగా వెనుకబడిన వారికి, అట్టడుగున మునిగి ఉన్నవారికి ఆర్థిక సహాయం విషయంలో ఒక లైను పెట్టినప్పటికీ, ఆ లైను క్రాస్‌చేసి వారికి కూడా సమానత్వం కలుగచేయడానికి ఎన్నో ఆర్థిక సూత్రాలను అవలంభించిందనేది మీకు తెలుసు. ఇక్కడ ఎన్ని పార్టీలు ఆవిర్భవించినప్పటికీ, ఎన్ని కొత్త పార్టీలు పుట్టుకు వచ్చినప్పటికీ, ఎన్ని కొత్త సూత్రాలను పెట్టినప్పటికీ ఆమె పెట్టిన 20సూత్రాల పథకానికి మించింది ఇంకొకటి లేదు అంటే అతిశయోక్తి కాదు. 20 సూత్రాల పథకాలలో మారుమూల గ్రామాల నుంచీ అట్టడుగున ఉన్నవారికి, ఆర్థికంగా, సాంఘికంగా వెనుకబడిన బడుగు వర్గాల వారిని పైకి తెస్తున్నదో సమానత్వాన్ని, కాపాడుతూ సమగ్రతను కాపాడుతూ భారతదేశాన్ని కాపాడుతున్నదో అదంతా 20 సూత్రాల పథకంలో ఉన్నాయి. మీరు క్రొత్తగా పెట్టిన వన్నీ కూడా వాటిని విశదీకరించి,ఎక్స్‌పాన్షన్ చేసిన సూత్రాలే, అని మీముందు చెప్పడానికి వెనుకంజ వేయడంలేదు. మీకు తెలుసు 31 అక్టోబరున జరిగిన సంఘటన చిన్న, పెద్ద, స్త్రీ పురుషులు, ఎన్ని పార్టీలు ఉన్నా, • ఎన్ని విభేధాలున్నా ఆమె లేకుంటే దేశ సమగ్రత లేదనే దానిమీద ఏక ఒప్పందానికి వచ్చారు. అటువంటి మహా వ్యక్తి లేని లోటు మనకు కనపడుతోంది. ఆ విషయం అందరూ అన్న విషయమే, ఏసూత్రం పెట్టినా ఆమె తయారుచేసిన 20 సూత్రాలలో నుంచి వచ్చినవే. ఆఖరికి మారుమూల

గ్రామాలకు బియ్యం పంపిణీ కూడా ఆమె 20 సూత్రాలలోనిదే. ప్రగాఢ సంతాపాన్ని తెలిపే తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఎప్పుడయితే ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ విద్యాసాగర్ గారు అటువంటి మహా వ్యక్తి దారుణ హత్యపై ప్రసంగాలు జరుగుతున్నప్పుడు, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మిగతా వారు ఏమి మాట్లాడుతున్నారు అని చూడకుండా వారు కౌన్సిల్‌లో పని ఉందని వెళ్ళిపోయారు. ఇది విచారకరం. నా సంతాపాన్ని వారి కుటుంబానికి తెలుపుతూ ముగిస్తున్నాను.

* శ్రీ సి. ఆనందరావు (కరీంనగర్) :- అధ్యక్షా, ఇందిరాగాంధీగారు గొప్ప నాయకు
6-00 p.m. రాలు. సామాన్యంగా మరణించే పద్ధతిలో వారు మరణించినా అందరము సంతాపదినాలను పాటిస్తాము. కానీ వారి అంగరక్షకులే వారి మరణానికి కారకులైనందున దేశం అంతటా ఒక విధమైన ఆందోళన కల్గించింది. వారి మరణానికి సంతాపం వారి కుటుంబ సభ్యులకే పరిమితమై లేదు. దేశం మొత్తం సంతాపదినాలలో పాల్గొంది. ఏ గౌరవమయితే భారత దేశానికి ప్రపంచ దేశాలలో ఇప్పుడు వచ్చిందో ఆ గౌరవము బహుశః వారు లేకపోతే వచ్చేది కాదేమో వారు మరణించిన తరువాత మన బాధ్యత ఎంతో పెరిగింది. ఏ శక్తులతో పోరాడాలో ఆ శక్తులతో పోరాడే బాధ్యత మన అందరి మీద వుందని చెబుతూ ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధీగారిని చూడనివారు ఈ తరుణంలో లేనే లేరు. వారి నినాదము వినని వారు కూడా లేరు. అలాంటి మహత్తరమైన శక్తి కలిగిన ప్రపంచ నాయకురాలు మనం చూస్తూ వుండగానే కొందరు మతోన్మాదుల ప్రభావంచేత 'కంచె చేను మేసినట్లు' శ్రీమతి ఇందిరాగాంధీని రక్షించవలసిన వారే వారి హత్యకు కారణభూతులైనారు. శ్రీమతి ఇందిరాగాంధీ హత్య తరువాత దేశం విచ్ఛిన్నం అయిపోతుందనుకున్నారు. ఆ విధంగా కాకుండా ప్రతి జాతి, అన్ని రకాలైన రాజకీయ పార్టీలవారు దేశ సమైక్యత కోసం ఒక్కటిగా నిలబడ్డాయి. వారు ఆశించిన ఫలితం దక్కలేదు. శ్రీమతి ఇందిరాగాంధీగారు కేవలం దేశ నాయకురాలే కాదు. ప్రధానమంత్రి అని కాదు. ఎక్కడైనా రాజకీయ సమస్య వస్తే శ్రీమతి ఇందిరాగాంధీ చొరవ తీసుకునేవారు. నాన్ అలైన్‌మెంట్ ఛైర్మన్‌గా ఈ దేశ ప్రతిష్టను మరింత పెంచి ప్రపంచ దేశాలలో, ప్రపంచ నాయకులలో ఒక అధినేతగా వున్న శ్రీమతి ఇందిరాగాంధీని హత్య గావించడం చాలా విచారకరము. ముఖ్యమంత్రిగారు నిజంగా ఆవేదన పడ్డారు ఈ సందర్భంగా వారు ఈ సభలో వుంటే బాగుండేది. మా పార్టీ తరపున మా నాయకులు మాట్లాడారు. ఇలాంటి సందర్భంలో ఇంతకుముందు కొంతమంది సభ్యులు మాట్లాడారు. ఈ సంతాప సందర్భంగా అలాంటి మాటలు మాట్లాడవలసినది కాదు. దేశంలో ముఖ్యమైన వారు లేనప్పుడు ఈ హత్య గావించడం జరిగింది. అందుకే ఈ మతోన్మాదుల గురించి

ఆలోచించి శిక్షించవలసిన అవసరం వుంటుంది. వారి కుటుంబానికి ఇంతకుముందే సంతాపం వ్యక్తం చేయడం జరిగింది. ఇప్పుడు సభా మూలకంగా సంతాపం ప్రకటిస్తున్నాము

డాక్టర్ జి. కుతూహలమ్మ (వేపంజరి) :- అధ్యక్షా, ఈ రోజు సమావేశంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారికి ప్రగాఢ సంతాపము తెలియజేసే సందర్భంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. ముఖ్యంగా దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ, లేదా ఒక కుటుంబంలో గానీ ఆ కుటుంబానికి పెద్ద అయిన వ్యక్తులు ఆ రాష్ట్రం వరకు గానీ, దేశం వరకు గానీ పరిమితం. కానీ మన స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ మాత్రం మన భారతదేశానికి ప్రధాని అయినా కూడా ప్రపంచ దేశాలకు ఆమె తెలిసిన వ్యక్తి. అమ్మ అంటే ప్రతి చిన్న బిడ్డకు తెలుసు. మూడు సంవత్సరాలు, రెండు సంవత్సరాల బిడ్డలు కూడా ఇందిరాగాంధీ బొమ్మను గుర్తుపడతారు. అంటే ప్రతి సామాన్య మానవుని హృదయంలో ముద్రపడే విధంగా ఆమె పరిపాలన సాగించారు. మాలాంటి వారు ఇక్కడ నిలబడి మాట్లాడే శక్తి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వమే కలుగజేసింది. అలాంటి పార్టీని చాలామంది తెలియకుండా ఏమి చేసిందని అడుగుతూ వుంటారు. వెనుకబడిన జాతి వారందరికి సామాన్య ప్రతిపత్తి కలిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొని మా హక్కును కూడా వారికి వినియోగించే విధంగా చేసిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాలకే దక్కింది. ఇక మునుముందు వచ్చిన ప్రభుత్వాలు కూడా ఆ సూత్రాలను ఆధారంగా తీసుకుని పరిపాలన సాగించాలని మేము కోరుతున్నాము. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ సభా మూలకంగా మీరు చేసిన తీర్మానానికి మా ఆమోదం తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ హెచ్. బి సర్వేగౌడ్ :- అధ్యక్షా, ఇప్పుడు చర్చనీయాంశమైన విషయం చిన్నదైనా అతి ముఖ్యమైనదిగా భావిస్తున్నాను. ఎందుకంటే శ్రీమతి ఇందిరాగాంధీగారు ఒక పార్టీ అధినేత కావచ్చు. అయితే కొన్ని దుర్బల వర్గాల అభివృద్ధి కొరకు హరిజన, గిరిజన వర్గాల అభ్యున్నతి కొరకు ఆమె కొన్ని పథకాలు వేసి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఎప్పుడో జరిగిన 'గరీబీ హటావో' అనే నినాదాన్ని తీసుకవచ్చి భారతదేశంలో 80 శాతం దరిద్రులను దారిద్ర్యరేఖకు పైకి తీసుకురావడానికి ప్రప్రథమంగా మన భారతదేశంలో ఇది ప్రవేశపెట్టాము. దాని ద్వారా పేదవర్గాల వారికి ఎంతో అభ్యుదయం జరిగింది. ఇంకా ఎన్నో ఘనమైన కార్యక్రమాలు చేపట్టే సమయంలో శ్రీమతి ఇందిరాగాంధీగారిని ఒక సెక్యూరిటీ గార్డ్ హత్య చేయడం దురదృష్టకరము. అలాంటి మహత్తరమైన వ్యక్తిని ఇలా చంపడం విచారకరము.

శ్రీమతి ఇందిరాగాంధీగారి నాయకత్వంలో భారత చరిత్రలో ఇండియా ఘనమైన స్థానం సంపాదించింది. ఆమె యింకా కొన్ని సంవత్సరాలు జీవించి వుంటే బాగుండునవి

పిస్తుంది. మరణం తప్పించడం ఎవరికీ శక్యం కాదు. నేను ఈ సంతాప తీర్మానాన్ని బల పరుస్తూ శ్రీమతి ఇందిరాగాంధీగారి కుటుంబ సభ్యులకు నా సానుభూతి తెలియజేస్తూ విర మిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఇప్పటికే చాలామంది సభ్యులు మాట్లాడినారు. సభ్యులు తక్కువ సమయం తీసుకొని మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. జయరాంబాబు (గుంటూరు-2) :- అధ్యక్షా, భారత మాజీ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారి మరణానికి విచారాన్ని తెలియజేసే తీర్మానం ప్రవేశ పెట్టారు. ఆమె బ్యాంకుల జాతీయీకరణం, రాజభరణాల రద్దు చేసి సామాన్య ప్రజానీకా నికి, మధ్యతరగతి కుటుంబాలకు చాలా మార్గదర్శి అయ్యారు. ఆమె ఈ దేశానికి సేవ చేయడానికి కంకణం కట్టుకున్నారు. 1966 లో భారతదేశ ప్రధానమంత్రి అయిన తరు వాత నుంచి, ఆ తరువాత 1977 లో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ప్రధానమంత్రి కాకపోయినప్పటికీ ప్రతిపక్ష నాయకురాలిగా ఎంతో హుందాగా ప్రవర్తించి భారతదేశంలో ప్రముఖ రాజకీయస్థానాన్ని ఆమె పొందారు. అలాగే తృతీయ ప్రపంచాధినేతగా ఆమె సామ్రాజ్యవాదుల చేతులలోకి క్రొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు వెళ్ళకుండా అండదండలనిస్తూ ఎంతో సేవ చేశారు, పాలస్తీనా విమోచనోద్యమం, వియత్నాం వుద్యమాలకు చాలా సేవ చేశారు. అంతటి సేవలను అందించిన ఆమెను అమె రికన్ సామ్రాజ్యవాదులు నియంతగా అభివర్ణించారు. చివరకు ఆమెను హత్య చేయడం జరి గింది. ఈ దేశంలో హిమాలయ పర్వతాలనుండి కన్యాకుమారి దాకా భిన్నత్వంలో ఏకత్వం వుంది. భారతదేశంలో సమగ్రత ఇతరదేశాలతో పోల్చితే ఎక్కువగా వుంది. శ్రీమతి గాంధీగారు మరణించకపూర్వం చెప్పిన "నా చివరి రక్తపు బొట్టు దాకా పోరాడి జాతి సమైక్యతను కాపాడతాను" అనే నినాదాన్ని మనం ఆదర్శంగా తీసుకోవాలి. ఈ సంతాప తీర్మానానికి నా సావధానం తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధి హత్యను నేను వ్యక్తి గతంగా అంతర్జాతీయ కుట్రగా భావిస్తున్నాను. భారతదేశంలో భిన్న కులాలవారు, మతాల వారు, సంస్కృతులవారు నివసిస్తున్నారు. వీరంతా అఖండ భారత జాతిగా ప్రతిష్టాకరంగా ప్రపంచంలోని ఏ జాతికీ తక్కువ కాకుండా భారత జాతి గౌరవప్రతిష్ఠలను నలుమూలలా వ్యాపింపజేసే విధంగా మనగలగడానికి ఆమె ఎంతో కృషి సల్పినారు. అంతేకాకుండా ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాల ప్రజలందరి అభివృద్ధిని కోరి వారిని ఆర్థికంగా, సాంఘికంగా ముందుకు తీసుకువెళ్ళాలనే వుద్దేశ్యంతో అలీనోద్యమం మొదలయింది. శ్రీమతి గాంధి నాయకత్వంలో అభివృద్ధి సాధించింది. అది సామ్రాజ్య వాదులకు కన్నెర్ర అయింది. ఒక సవాలుగా తయారయి ది. భారతజాతి ఈ విధంగా

గొప్పగా, అఖండంగా వుంటే సామ్రాజ్యవాదుల ఆటలు సాగవు అని తెలిసిన అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన కుట్ర అని నేను ఖచ్చితంగా, మనస్పూర్తిగా నమ్ముతున్నాను. కుట్రకు బాధ్యులైన వారిని యిప్పటికైనా సరే భారత ప్రభుత్వం బయటకు తీసుకురావల సిందిగా ఈ చర్యలను ఖండించవలసిందిగా నేను మనస్పూర్తిగా కోరుతున్నాను. భారత దేశంలో అత్యధిక సంఖ్యాకులు, 80 శాతం పైగా ప్రజలు ఆర్థికంగా వెనకబడి వున్నారు. వారిని సాంఘికంగా, ఆర్థికంగా ముందుకు తీసుకువెళ్ళాలనే వుద్దేశ్యంతో చాలామంది మిత్రులు, పార్టీ పెద్దలు వున్నారు. ఈ దేశాన్ని ఈ దేశ ఆర్థిక వ్యవస్థను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్న పెత్తందారీ గుత్తత్వం నుంచి బ్యాంకింగ్ వ్యవస్థను తప్పించి జాతీయం చేసి సామాన్యప్రజలకు అందుబాటులో వుంచి సమసమాజానికి బాటలు వేసిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధిగారిదే అని నేను మనవి చేస్తున్నాను. ఈ జాతి గౌరవాన్ని నిల బెట్టి, భారతదేశ ప్రజలకు ఎన్నో గౌరవ ప్రతిష్టలు తెచ్చిపెట్టిన శ్రీమతి గాంధి, మనకు లేక పోవడం దురదృష్టం. ఆమె మరో దశాబ్దం జీవించి వుంటే ప్రపంచంలోని ఏ జాతి ఏ శక్తి భారత జాతికి దీటురాని విధంగా వుండేదని నమ్ముతూ, సంతాప తీర్మానాన్ని మనస్పూర్తిగా బలపరుస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్ష మహాశయా! ప్రియతమ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారి పైశాచిక హత్యపట్ల కేవలం భారత ప్రజానీకం మాత్రమే కాకుండా యావత్ మానవాళి దిగ్భ్రాంతి చెందింది. వారు బ్రతికి వుండగా "దేశం నలు మూలలా విచ్ఛిన్నకర శక్తులు ప్రబ్బరిల్లుతూ వున్నాయి" అని చెబుతూ వుండేవారు. దేశాన్ని ముక్కచెక్కలు చేయాలనీ, అస్తవ్యస్తాలు చేయాలనీ, బలహీనపరచాలనీ ప్రయ త్నాలు జరుగుతున్నాయి.

అందుకు అనుగుణంగా అనేక విధాలుగా ఇరుగుపొరుగు దేశాలు, అలాగే సామ్రాజ్య వాద దేశాలు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని యిస్తున్నాయని అనేక సందర్భాలలో ఆమె చెబుతూ వచ్చారు. కానీ మన దేశంలోని కొందరు పెద్దలు ఆ విషయాలను అవహేళన చేసిన సందర్భాలు వున్నాయి శ్రీమతి గాంధీ హత్య జరిగిన సందర్భం పరిశీలిస్తే ఆమె మాటల్లో సత్యం వుంది అనే విషయం విదితమవుతుంది. 17-18 సంవత్సరాలు ఈ దేశాన్ని అవి చ్ఛిన్నంగా పరిపాలించి దేశ ప్రఖ్యాతికి కోటాను కోట్ల భారత పేద ప్రజల అభ్యున్నతికి వారు చూపిన బాట మరువరానిది. దేశం అనేక క్లిష్ట పరిస్థితుల్లో వుండగా, కోట్లాది భారత ప్రజలు పేదరికంతో బాధపడుతున్న సమయంలో 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక ద్వారా వారి ప్రగతికి దోహదం చేశారు శ్రీమతి గాంధీగారు. అంతేకాదు దేశాన్ని అనేక విధా లుగా, శాస్త్రీయంగా, సాంకేతికంగా- పునర్నిర్మాణం చేయడానికి దోహదం చేశారు. దేశ సమగ్రతకు, సమైక్యతకు ప్రాణాలు అర్పించిన శ్రీమతి గాంధి మనదేశంలోనే కాకుండా

ప్రపంచంలో కూడా శాంతిని నెలకొల్పడానికి అనేక సందర్భాలలో కృషి చేశారు. కొరియా సమస్య, వియత్నాం సమస్య, ఆఫ్ఘనిస్థాన్ సమస్య మున్నగు సమస్యలు వచ్చినప్పుడు నిర్భయంగా తమ భావాలను ప్రకటించి, ప్రపంచానికి ప్రపంచ శాంతికి దోహదపడే విధంగా వారు తీసుకున్న నిర్ణయాలు మరపురాని విషయాలు. దేశంలోని ఆబాలగోపాలం మీద ఆమె చెరగని ముద్ర వేశారు. రాబోయే కొన్ని తరాలవారు వారు చూపిన ఈ ఆశయాంతు అనుగుణంగా నడుచుకొనవలసిన అవసరం ఎంతైనా వుంది. నేనే కాకుండా భారతదేశ ప్రజలంతా కూడా ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నారు. ఏ భారత దేశ సమగ్రత, సమైక్యతలకైతే ఆమె ప్రాణాలు అర్పించారో, ఆ సమైక్యతా సమగ్రతలను కాపాడడానికి మనం అంతా దోహదకారులం కావలసిన అవసరం ఎంతయినా వుంది.

ఈ సభలో నేను మనవి చేసేది ఏమిటంటే ఈ దేశంలో, ముఖ్యంగా నాగరిక ప్రాంతాలలో అనేక విధాలైన విచ్ఛిన్నకర శక్తులు ఉద్భవిస్తున్నాయి, మతశక్తులు వున్నాయి. కులతత్వ శక్తులు పెచ్చు పెరుగుతున్నాయి. ప్రాంతీయ తత్వం కూడా ఇంచు మించు అలాగే పెరుగుతున్నది. మనం, మన జాతి ఏవైపు పయనిస్తుందని చూస్తుంటే భయం కలుగుతున్నది. యీ నాడు దేశంలో వున్న విచ్ఛిన్నకర శక్తుల ఆట కట్టించి, మత పరశక్తుల, కులతత్వ శక్తుల ఆట కట్టించాలి. ఇందిరాగాంధిగారి ఆత్మ శాంతికి ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రవర్తించాలి. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు దుష్ట శక్తుల నిర్మూలనకు ముందుకు వచ్చి ఈ విధానం మంచిది కాదని ప్రజలకు నచ్చచెప్పి మంచిమార్గ వైపు దేశాన్ని నడిపించటానికి ప్రయత్నిస్తేనే ఆమె ఆత్మకు శాంతి కలుగుతుందని మనవిచేస్తూ ఆమె మరణం పట్ల నా సంతాపాన్ని తెలియ చేస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియచేస్తున్నాను.

హోం శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరా గాంధి గారిని హత్య చేసిన తీరు పట్ల నా తీవ్రమైన సంతాపాన్ని తెలియచేస్తూ భారతీయ రాజకీయరంగంలో హత్యలు ప్రవేశించకూడదని తెలుగుదేశంపార్టి భావిస్తున్నది. అటువంటి వాదాన్ని ప్రోత్సయించకూడదని, దానిని ఖండిస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు నా సంతాపాన్ని తెలియచేస్తున్నాను. వారి మరణం పట్ల విచారం తెలిపే ఈ తీర్మానంపై జరిగే చర్చలో ఈ సభలో ముఖ్యమంత్రి లేకపోవడం గురించి కొందరు సభ్యులు ఇప్పుడు ఇక్కడ ప్రస్తావించడం జరిగింది. ఇందిరాగాంధి మరణం పట్ల సంతాపం ప్రకటించే తీర్మానాన్ని ఎగువ సభలో ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టవలసివుంది కనుక వారు అక్కడకు వెళ్ళటం జరిగింది కాని వారు వేరే కార్యక్రమాలలో నిమగ్నులు కాలేదు. ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో వుండటం వల్ల ఇక్కడలేరు. కనుక సభ్యులు అపోహ పడనవసరం లేదని మనవిచేసుకొంటూ ఈ సంతాప తీర్మానాన్ని

బలపరుస్తూ శ్రీమతి ఇందిరాగాంధిగారి మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :- అధ్యక్షా, మన ప్రియతమ నాయకురాలు, మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారిని కాపలా దారులే కాలనాగులై కాటు వేసిన వైనం మనమందరకూ సిగ్గు చేటైన విషయం. ఆమె మరణం భారతదేశ ప్రజలనే గాక మొత్తం ప్రపంచంలోని ప్రజలందరనూ దుఃఖ సాగరంలో ముంచింది. ఆమె వ్యక్తిగత జీవితంలో కూడా సుఖ పడిన సంఘటనలు ఎక్కువగా మనకు కన్పించవు. చిన్నతనంలోనే తల్లిని కోల్పోవడం, యౌవ్వన దశలోనే భర్తను కోల్పోవడం, ఎమర్జన్సీ సమయంలో గాని, పదవి నుండి దిగిపోయినప్పుడు గాని ఆమెకు అండగా నిలబడిన ఆమె రెండవ పుత్రుడు సంజీవగాంధి కూడా ఆమె కళ్ళ ముందే చనిపోవడం ఆమె జీవితమును దుఃఖంలో ముంచాయి. అయినా దృఢ సంకల్పంతో, ప్రజాసంకల్పంతో భారతదేశాభివృద్ధికి ఆమె చేసిన సేవ అపారమైనది, ఎవరూ మరువలేనిది. హరిజన, గిరిజన, బడుగు వర్గాలకు ఆమె చేసినసేవ, నైతికంగా, సాంఘికంగా, ఆర్థికంగా వారిని పైకి తీసుకు రావటానికే ఆమె అవలంబించిన విధానాలు, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె తీసుకున్న చర్యలు ఆమెకు ప్రపంచంలో కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టాయి. ఆమె మరణానికి బి. జె. పి. తరపున నా సంతాపం తెలియచేస్తూ వున్నాను.

శ్రీ రవీంద్రనాధ్ రెడ్డి (అలంపూర్) :- అధ్యక్షా, భారత రాజకీయ చరిత్రలో శ్రీమతి ఇందిరాగాంధి ఒక ధృవతారగా వెలిగి రాలిపోయింది. భారత దేశ చరిత్రలో మహోన్నత కీర్తిని సాధించిన మహోన్నత వ్యక్తి ఆమె. 18 సంవత్సరాలు ప్రధాన మంత్రిగా ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా సుస్థిర ప్రభుత్వాన్ని కొనసాగించిన మహామనీషి. బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి పాటు పడిన మహావ్యక్తి ఆమె. అలీన దేశాలకు అధిపతిరాలై అంతర్జాతీయంగా అపార కీర్తి ప్రతిష్ఠలు ఆర్జించిన ఆమె అంతర్జాతీయ కుట్రకు బలి అయి మరణించడం మిక్కిలి విచారకరమైన విషయం. ఆమె మరణానికి ఎవరు బాధ్యులో ఆరా తీయవలసివుంది. అది దేశానికి వెల్లడి చేయవలసివుంది. ఆమె మరణం పట్ల నా సంతాపాన్ని తెలుపుతూ ఆమె కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలియచేసుకుంటున్నాను.

* శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధిగారి మరణం పట్ల మా విచారాన్ని తెలియచేస్తున్నాము. ఆవిడ లేని లోటు తీర్చలేనిది. ఆవిడ భారత దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలు తెచ్చి పెట్టారు. ఆవిడ మహిళాలోకానికే గర్వంగా నిలిచారు. ఆమె చనిపోవటానికి ఒక సంవత్సరం ముందు తీసిన టైము వార పత్రిక

పోల్‌లో ఆమె గురించి షి హాపెన్స్ టు బి ది వరల్డ్స్ మోస్ట్ పాప్యులర్ ఉమన్ అని ఋజువు అయింది. ఆమె మరణానికి నా సంతాపం తెలియచేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు నా సానుభూతిని తెలుపుతున్నాను. మకుటం లేని మహారాణిగా ఆమె జీవించారు. ఈనాడు ఆమె లేకపోవడం భారతదేశానికే గాక మొత్తం ప్రపంచానికే తీరని లోటు అని తెలియ చేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

6-30 p.m. శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- అధ్యక్షా, శ్రీమతి ఇందిరాగాంధీగారి మృతిపట్ల తెలుగుదేశం పార్టీ నాయకులైన ముఖ్యమంత్రిగారు సంతాప తీర్మానమును ప్రవేశపెట్టారు. నేను కూడ ఆమె మృతిపట్ల నా సంతాపాన్ని వ్యక్తము చేస్తున్నాను. మన భారతదేశముతో పాటు ప్రపంచములో అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందాయి. కాని మన భారతదేశము లోనే ప్రజాస్వామ్య మనుగడ సాగుతూ వస్తోంది. మన పొరుగు దేశమైన పాకిస్తాన్‌లో మిలిటరీ పాలన అయినా మన భారతదేశములో ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగడం ఎంతో హర్షనీయమైన విషయం. మన చుట్టుప్రక్కల దేశాలలో హింసా రాజకీయాలు నడుస్తున్నప్పటికీ మన భారతదేశములో ఇంతవరకు అటువంటిది ఏమీ జరుగలేదు. కాని ఇప్పుడు జరిగిన దుర్ఘటనపట్ల అందరూ ఎంతో బాధపడినారు. ఈ దేశము ఎక్కడకు పోతోంది? ఇతర దేశాలతోపాటు భారతదేశము కూడ ప్రయాణం సాగిస్తున్నదా అనే అనుమానం ఆనాడు ప్రజలలో కల్గింది. అయినప్పటికి ప్రతిపక్షాలు, అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీవారు అంతా ఐక్యంగా పని చేయుటవల్ల ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా ప్రజా స్వామ్య ప్రభుత్వమే ఆనాడు మరల కేంద్రములో ఏర్పాటు అయింది. వ్యక్తిగత హింసా రాజకీయాలకు భారతదేశములో తావు లేదనేది రుజువైనది, అటువంటి దుస్సంఘటనను అందరూ ఖండించవలసిన అవసరం వుంది. వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియ చేస్తున్నాను,

Shri Basheeruddin Babu Khan :- Sir. the demise of Smt. Indira Gandi has indeed been a great loss to this nation. Smt. Indira Gandhi has placed her country on a high prestige amongst the nations of the world, thereby winning the glory to the name of India. She was a beacon of light in the darkness of poverty and ignorance to the people of India - the masses of India. She was successful as a leader of this great nation and won the aptitude because of her ability to work hard. We, of the younger generation have much to learn and imbibe from her life and we shall strive to imbibe her finest qualities. I heartily endorse the sentiments expressed in the House in the Motion of Condolence.

May her soul rest in peace.

MR. SPEAKER :- Smt. Indira Gandhi was one of the mightiest Prime Ministers of the present time. Smt. Gandhi was brutally assassinated by her own guards at her residence on 31st October, 1984. This incident plunged the entire Nation into deep anguish and profound sorrow. She was a champion of world peace and staunch supporter and advocate of non-aligned movement. This made her to be the Chair. Person of the Non-Aligned NationsMovement. Thus, not only India but also the entire world had lost a great statesman and crusader of oppressed people in her death.

Smt. Indira Gandhi was born at Allahabad on the 19th November 1917. She was influenced by Rabindranath Tagore Mahatma Gandhi, her grand-father Motilal Nehru and her father. Jawaharlal Nehru.The young Indira plunged into freedom struggle movement and courted imprisonment. Smt. Indira Gandhi entered active political field when she was chosen as the President of Indian National Congress. She became a Minister in the Cabinet of Lal Bahadur Sastri and became Prime Minister in 1966 when Lal Bahadur Sastri died.

Smt. Indira Gandhi was a dynamic leader. She took several steps to revamp the economic structure and condition of masses. She believed that thrre is no relevance for .political freedom without economic emancipation. The economic policies that she evolved and adopted, placed the Nation on a firm foundation. Under her able leadership and dynamic guidance the country has achieved self-sufficiency in many a field.

She was stubborn, courageous and a fatalist. The night beforeher death, she told at a meeting in Bhubaneshwar, "I do not mind if my life goes in the service of the Nation. If I die today, every drop of my blood, will invigorate the Nation. Every drop of my blood, I am sure, will contribute to the growth of the Nation and will invigorate the country."

The National integration and its integrity and stability was her concern. She laid her life at the altar of the Nation when she faced bullets at her residence from her own men who were incharge of her security.

It is true that in her death the nation, as a whole and Andhra Pradesh in particular has lost a courageous and dynamic leader who strived for the nation's integrity and stability till her last breath. Smt. Indira Gandhi symbolised India's resurgence and with her towering personality she led the nation through some of its most turbulent times of its history.

We pay our humble homage as a mark of respect to the departed soul of our beloved Leader, Smt. Gandhi.

Let us observe two minutes silence.

The Question is :

"That this House places on record its deep sense of grief at the demise of our beloved leader Smt. Indira Gandhi, the then Prime Minister of India, who joined the ranks of immortals of History.

And this House expresses its firm resolve to strive for the ideals of world peace and progress, and national unity, solidarity and prosperity to which she dedicated herself throughout her-life."

The Motion was adopted Nem Con.

Re - Demise of Mr. Konstantin Chernenko,
President of U. S. S. R.

MR. SPEAKER :-

"This House places on record its deep sense of sorrow at the demise of Mr. Konstantin Chernenko, President of U.S.S.R. and conveys its deep sense of sympathy to the Government and the people of U.S.S.R."

The sudden demise of the President of U.S.S.R. Mr. Konstantin Chernenko has caused profound grief and sorrow. He died when his heart stopped beating against the back-ground of worsening hepatic pulmonary and cardiac insufficiency. He was 73.

Mr. Chernenko had assumed office of the President of U.S.S.R. 13 months ago immediately after the death of the then President Andropov. Mr. Chernenko was an outstanding leader

of the Communist Party. He was a staunch fighter for the ideals of Communism and Peace.

May his soul rest in peace,

We pay our homage and observe two minutes silence as a mark of respect to the departed soul of the great leader of our friendly nation. U. S. S. R.

The Question is :

"This House places on record its deep sense of sorrw at the demise of Mr. Konstantin Chernenko President of U.S.S.R· and conveys its deep sense of sympathy to the Government and the people of U.S.S.R."

The Motion was adopted Nem Con.

MR. SPEAKER :- Now the House stands adjourned to meet again at 8-30 a.m., to-morrow. 6-40 p.m.

(The House then adjourned to meet again at 8-30 a.m., on Wednesday the 13th March, 1985.)